UNIVERSAL
LIBRARY
OU_206252
UNIVERSAL
LIBRARY

Life of Benjamin Franklin

By

P. SRINIVASA RAO, B.A.,

Prescribed Non-detailed Text Book
for S. S. L. C. Public Examination 1918.

Published by

VIJNANA CHANDRIKA MANDALI

Mount Raod, MADRAS

విజ్ఞానచంద్రికా బుక్కు-డిపో లోదొఱకు కొన్ని యమూల్య జీవితచరిత్రములు.

ఆబ్రహాములింకను. గా. హరిసర్వోత్తమరావుగారు	0	12
మహాపురుషుల జీవితములు మొదటిభాగము చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు గ్రంథకర్త	0	12
,, 2-వ భాగము ,,	0	10
,, 3-వ భాగము ,,	0	12
నందచరిత్రము ,,	0	2
బెంజమినుఫ్రాంక్లిను చి. ల. నృసింహముగారిచే	0	2
విక్టోరియారాజ్ఞి చరిత్రము. కం. వీరేశలింగము పంతులు గారు	0	6
జీససుచరిత్రము ,,	0	10
శంకరాచార్యులు ,,	0	4
జార్జి గిల్బర్ట్ ,,	0	6
భీష్మునిచరిత్రము. మా. పురుషోత్తమశర్మ	0	12
స్వామిదయానందసరస్వతి	0	12
అహల్యాబాయి. కొటికలపూడి - సీతమ్మగారు	0	4
లేడిజేన్‌గ్రే ,, ,,	0	2
అశోకునిచరిత్ర	1	4
జీవితచరితావళి. (గావిచెట్టు. రంగరావు, ఉమేశచంద్ర బానర్జీ రమేశ చంద్రదత్తుగార్ల చరిత్రములు.)	0	6
గోక్లేపరమహంస. కారుపల్లి. శివరామయ్యగారు	0	6

విజ్ఞానచంద్రికా గ్రంథమాల

బెంజమిను ఫ్రాంక్లిను జీవితచరిత్రము

ఇది

పసుమర్తి-శ్రీనివాసరావు, బి. ఏ. గారిచే

రచింపఁబడినది

రెండవ కూర్పు ౨౦౦౦.

చెన్నపట్టణము

విజ్ఞానచంద్రికామండలివారిచేఁ

ప్రకటితము

౧-౦-౦] [కాపీరైటు రిజిష్టర్డు

గ్రంథమాలికాభిజ్ఞానము:—

నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥
యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంఽశసంభవమ్ ॥

భగవద్గీత X 40 41.

శ్రీ వేంకటేశ్వర పరబ్రహ్మణేనమః

శ్లో॥ నాస్తి మాతృ సమం దైవం నాస్తి పితృ సమో గురుః ।
తయోః ప్రత్యుపకారోఽపి న కించన విద్యతే ॥

కీర్తిశేషులైన

నా తండ్రి

పసుమర్తి-మూర్తిరాజుపంతులుగారికిని

సజీవులైన

నా తల్లి

శ్రీ సూరమాంబకును

వినయవిధేయపూర్వకముగ

ఈ గ్రంథమాలికను

సమర్పణం జేయుచున్నాను.

Vedam & Co , Printers, 13, Oil Monger Street, Madras

పీఠిక

శ్లో॥ క్వసూర్యప్రభవో వంశః క్వచాల్పవిషయామతిః ।
తితీర్షుర్దుస్తరం మోహాదుడుపేనాస్మిసాగరమ్॥
మందః కవియశః ప్రార్థీగమిష్యామ్యుపహాస్యతాం ।
ప్రాంశు లభ్యే ఫలే లోభా దుద్బాహురివవామనః ॥

కాళిదాస, రఘు   1 3-4.

లోకము కర్మసూత్రగ్రథితము. కర్మము ద్వివిధము : శ్లోక మని, అశ్లోక మని. మనుజుఁడు కర్మిష్ఠి. కర్మ లేని భోగం బపోహంబు. ఆ సందర్భంబు లసంభవములు. వర్తమాన దుఃఖంబులు భూతకాల స్వకర్మోపార్జితంబులు, స్వాశ్లోకకర్మోద్భవంబులు-ఇవి యనాథువులు, గ్రస్తములు, దేశాభివృద్ధి నిరోధకములు. ఆ హేతువుఁ జేసి త్యాజ్యంబులు. శ్లోకకర్మిష్ఠులు కనిష్ఠులు.

వర్తమానమెట్లు భూతకాలభవమో, అట్టులనే, భవిష్యత్కాలము వర్తమానోద్భవము. భవిష్యత్కాలభోగంబులకు వర్తమానకర్మ లుపాదానంబులు. ఆ కారణముం జేసి, అశ్లోకకర్మ లనుష్ఠేయంబులు. అశ్లోకకర్మిష్ఠులు. గరిష్ఠులు. స్వాశ్లోకకర్మ లతిరేకములు. అతిపథమునకు గరిష్ఠు లధ్వగులు.

వారి నిదర్శనము లనన్యాదృశంబులు; వారి యనుభవములు మనుజుల కనుబోధము; వారిరాకలు మేలురాకలు, వారి సంభాషణలు మోహాంధకారవిదళనచంద్రికలు. వారి సఖ్యము శ్రేయోదాయకము, వారి యుపదేశము శ్రోతవ్యము. వారి సంపర్కము షడ్గుణైశ్వర్య సంధానకరణి. వారు నిర్మలులు, నిష్కళంకులు, నిరాశ్రయులు, నిత్యతృప్తులు, నిరాభాసులు. వారు లక్ష్యైకాగ్రచిత్తులు, సిద్ధసంకల్పులు, మృతజీవులు. వారి యాచరణవిధానముల నుపలక్షించి, తద్విధమున దేశకాలానుగుణ్యముగ గమనించుట మనుజులకు కర్తవ్యంబు.

ఆంధ్రభాషయందు పుణ్యాత్మమహాపురుష జీవితచరిత్రంబులు లోపంబులు. తల్లోపపూరితార్థం బీ మదీయపథప్రమోద్యమంబు. ఈ గ్రంథము స్వకల్పనాశక్తిశూన్యంబు, సరసవచస విరహితంబు. ఈ చరిత్రములు "బుధులకు నవనిధుల దాపురంబును విపులజయలక్ష్మికిఁ గాఁపురంబును" గనుక, మదీయ లోపంబులు సహ్యంబులగుగాక.

ఇంతియకాదు ఆంధ్రదేశమునందు "సకలకళావిభూషితులు శబ్దవిదు ల్నయతత్త్వబోధకుల్పకటకి పీంద్రుదు" లందఱు తమ తమ శక్త్యానుసార మాంధ్ర మాతను "ప్రీతిపూర్వకంబుగాఁ జతుర్విధ శుశ్రూషలు గావించుచు సేవించుచుఁ బూజించుచు భావించుచు నమస్కరించుచు నారాధించు"చున్న

సమయంబున, షోడశోపచారపూజావిధానంబు గుర్తెఱుంగని నే నామెనారాధించుటకు సమకట్టి, 'పత్రపుష్పం ఫలం తోయం యోమె భక్త్యా ప్రయచ్ఛతి' అనునటుల నామె ప్రసన్నవదనయై సంభావించు నని నాభావము. క్లిష్టపండితజనంబుల కామె సంస్తవనం బసంగతంబు. కాళిదాసవిరచితంబగు నీ స్తవము నిందు. బొందుపఱచుచున్నాఁడను:—

కళ్యాణి—ఝంపెజాతి—లఘువు.

పల్లవి —నమో భక్తసురతరు లతే దేవి లలితే,

(1) త్రిపురసుందరి కృపాపాంగ లలితే।
చంద్రచూడప్రియే చంద్రశీతలకాళికే చంద్రముఖి చంద్రి
కామందహాసే। కుంద సుందర రదన రంగు జీవాధరే కోటి
విద్యుల్లతా బృందభాసే ॥

నమో భక్త... ... ..॥

(2) దరదలిత కమలముకుళోచ్ఛలిత మదకలిత విలసదలి లలిత
లోచన విలాసే। అసిత రంగారుణోదయ విస్మృత దైత్యగురు రుచి
రుచిర మౌక్తికోల్లసితనాసే ॥

నమో భక్త . . ..॥

(3) హంసగమనే సరళ నిగమ వనశారికే హంసముని హంసమా
నస మరాళే। కంసరిపు సోదరీ కామితార్థప్రదే త్వాం గణ్యం
కాళిదాస వరదే॥

నమో భక్త . .....॥

నాలిఖిత గ్రంధమునుజూచి శాంతముతో సంస్కరించి నందుకు, నాగురువులు శ్రీ వేదమూర్తులయిన బ్రహ్మశ్రీ భళ్లమూడి దక్షిణామూర్తిశాస్త్రిగారికిని, సారిపాక నర్సింహశాస్త్రి గారికిని వందనములు చేయుచున్నాను. చిత్రులు సవరణలతోఁ గూడిన లిఖిత పత్రములనుజూచి వానిలోఁ గొన్ని పత్రములను స్ఫుటముగ వ్రాయుటలోఁ దోడ్పడిన నాప్రియ స్నేహితులు మ. రా. రా. చిలుకూరి నారాయణరావుపంతులు బి. ఏ. గారి నభినుతించుచున్నాను. నాముఖ్య స్నేహితులు మ. రా. రా. ఉలుగుండం వెంకటనర్సుపంతులుగారు గానరూపమైన స్తవమునకు రాగము, తాళము సరిపెట్టినందుకు వారిని సన్నుతించుచున్నాను. నా ప్రాణస్నేహితులు మ. రా. రా. గా. హరిసర్వోత్తమరావుపంతులు ఎం. ఎ. గారు దీనికి మెఱుఁగుబెట్టి వన్నె తెచ్చినందుకు వారిని సంస్తుతిజేయుచున్నాను. "విజ్ఞానచంద్రికామండలి"వారు దీనిని స్వీకరించుటచే దీనికి గురుత్వము వచ్చినదని నాభావము. వారీగ్రంధము నతిత్వరితముగ ముద్రింపించి ప్రచురింపించినందుకు వారికిఁ గృతజ్ఞతాపూర్వకముగ నభివందనములిడుచున్నాను.

గంజాం జిల్లా, శ్రీకాకుళం 22-5-1913	ఇట్లు విధేయుఁడు గ్రంధకర్త.

*

విషయసూచిక.

బెంజమిను ఫ్రాంక్లిను జీవనచరిత్రము

౧ బాల్యదశ	..	౧
౨ బోస్టనుపట్టణము-శుశ్రూష		౧౮
3. వార్తాపత్రిక-పరారి	...	౨౫
౪. లండనుకు ప్రయాణము		3౬
౫ లండనులోని యనుభవములు	...	౫౫
౬ ఫిలడల్ఫియాకు తిరుగుదల		౬౪
౭ 'జంటో' సమాజము	..	౭౫
౮ బెంజమిను-మెరిడిత్తు-ముద్రకులు		౮౦
౯ వివాహము	..	౮౬
౧౦. స్వయంకృషి		౯౬
౧౧ దేశోపకార	..	౧౦౫
౧౨ మహోపకారములు-ఇతరవ్యాపారములు		౧౧౦

ఉపోద్ఘాతము

మహాపురుషులు - వారి జీవితచరిత్రములు

సృష్టియనాది. అందులోని జంతువు లనంతములు. అండజ, పిండజ, ఉద్భిజ, స్వేదజములని వానిలో దగగితులు గలవు, వీనిని జేతనము లని యెదరు. తిరుశైలసోపానము లచేతనములు. ఈ చేతనాచేతనములలో మనుజుఁడు రాజు. నిద్రాహారసంగమము లన్ని జంతువులకు సమానమైనను, వీని నన్నిటికంటె యెక్కుడగు బుద్ధికలవాఁడు మనుజుఁడు.

మొదట మనుజులు దిగంబరులై, నిలుచుటకు నీడ, తినుటకుఁగూడును లేక, పశుప్రాణులవలె సంచరించుచుండిరి. ప్రకృతిలో 'పరిణామము' (Evolution) ననుసరించి, పిపీలికాది జంతువు లారోహణముగ, క్రమముగ వానరరూపమెత్తి, యా వానరముఖమే, సీత, దమయంతి, తారా మొదలగు స్త్రీలయొక్క పూర్ణచంద్రముఖముగ మారుటకును, ఆ వానరుని బుద్ధియే, కాళిదాసు, భోజుఁడు, చాణక్యుఁడు, శంకరుఁడు మొదలగు మహాపురుషుల కుశాగ్రబుద్ధిగ మార్పునొందుటకును నెంతకాలము పట్టియుండునో మనము చెప్పలేము. అటులనే, మనమిప్పుడు నాగరికులమని విఱ్ఱవీగుచు బ్రగల్భములు పలుకు నీస్థితికివచ్చుట కెంతకాలము పట్టియుండును?

జుట్టులను పెంచి, తీరుగ వానిని దిద్దుటయూ, ద్రాక్షారసము నాస్వాదించుటయూ, వీనిలో నేది నాగరికము? ఆ పదమున కర్థమేమి? పండితపామరులు దానిని వాడుక చేయుదురే? అది నిర్గుణమా, సగుణమా? "ఏమి చెప్పుదును,

గురునాథా!" అట్టిట్టిదనరానిదై, మహాచోద్యమై, వింతయైనది, నాణెమైనది నాగరికము. అన్నిటియొక్క సముదాయమే యది. సముదాయము విడిన, నది లేదు, సముదాయము నిలబడిన, నది యున్నది.

పుట్టినది మొదలు గిట్టువఱకు, దేశ జాతిభేదములు లేక, ప్రతి మనుజునకు ముఖ్యముగ కావలసిన వస్తువులేవి? నిలుచుటకు నీడ, తినుటకు తిండి, కట్టుటకు బట్ట. ఇవి సమకూడిన మనుజుడు కొంత తృప్తిగ నుండును. మొదట చెట్లనీడలలో బ్రదుకుచున్న వారికి, గుడిసెలు, గృహములు, భవనములు, ప్రాసాదములు క్రమక్రమముగ కట్టిన పురుషు లెట్టివారై యుండిరి? ఆకు, అలము, దుంపలు, పచనము చేయని మాంసమును దిని బ్రదుకుచున్న వారికి, నేలదున్ని, పంటలను పండించి, వానిని పచనము చేయుటకును నేర్పిన పురుషు లొకరో, యిరువురో, ముగ్గురో, యెందరో మనకు దెలియదు. వీర లెవరు? దిగంబరులై, కొంతకాలము ఆకులను, చెట్టుపట నారలను, యంతో సిగ్గును గట్టుకొనుచున్న వారికి, ప్రత్తిని, పన్నెను, ఏనాఁగను బట్టలను చేయుట నేర్పినవా రెట్టివారో, నేర్పినవారో! నిప్పును గనిపెట్టినవాడును, దానిని రగిలించు సాధనములను గనుగొనినవాడును. ఈ పురుషులందరు మహాపురుషులు గారా?

ఎందరి మహాపురుషుల శ్రమఫలములను, వారి నామములు దెలియకయే, మన మనుభవించుచున్నాము. వానిని మన యనుభవములని యెంచుటకంటె బుద్ధిహీనత కలదా? ఆ మహాపురుషుల నామములను స్మరింపకపోవుటకంటె, హెచ్చు కృతఘ్నత కలదా?

సూది, దారము, పెన్సిలు, కాగితములు మొదలగు వస్తువులలో నేదిలేకపోయినను మనుజునకు వ్యవహారము జరుగదు. ఇవి దిగువనున్నంతస్థు లోనివి. షట్‌శాస్త్రములు, షడ్దర్శనములు, ప్రకృతిశాస్త్రములు, ఈ మొదలగు వానిని రచించినవారు, వాని నభివృద్ధినొందించిన వార లందరో మనకు దెలి

యగు వీనిని నేర్చుకొనుటకు మనుజుని జీవితకాలము చాలదు ఆ మాటకేమి. ఈ రెండంతస్థులలోనివాని సభిన్న సముదాయఫలమును పండితపామరులు, సామంతిసంసారులు, పెద్ద పిన్నవారలు, నగర గ్రామవాసులు వీరిలో నెవఁడు ప్రతిదినముఁ బొందకయుండును'

ఇవియన్నియును సమకూడి, సముదాయము మగ్గుసరికి యెంతకాలముపట్టెనోగదా' వీని సముదాయమె సంఘము కొంతకాలమునకు సాంఘికసూత్రము లల్లబడి, వర్ణాశ్రమ ధర్మములు విభజింపఁబడెను సాంఘికుల మైనందువలన, మనము వీని శుభాశుభ ఫలముల ననుభవింతుము సంఘమునకు శుభఫలము నిచ్చువారు మహాపురుషులు, అశుభఫలము నిచ్చువారు నీచులు అనేక సంఘములు గలిసిన, దేశవాసులగుదురు, వీరినే మహాదేశీయులని పిలిచెదరు. శరీరమునందెక్కడ వ్రేటుతగిలినను, దానికి బాధకలిగినవిధమున, మనము చేసిన యశుభకార్యఫలములను మన సంఘమువారే కాదు, మన దేశీయులు సహితమనుభవింతురు యుక్తాహార విహారములచేతఁ బోషింపఁబడినందున, రక్తముధారాళముగ నాళములయందు ప్రవహించి, కర్మేంద్రియములకుఁ బుష్టి, జ్ఞానేంద్రియములకు నైర్మల్యముఁ గలుగఁజేసినపుడు, శరీరము సుఖమనుభవించునటుల, సంఘములోఁ బ్రతిమనుజుఁడు భిన్నముగఁజేయు శుభకర్మములతనికిమాత్రమె గాక సంఘమునకును దేశమునకును అంతటికిని శుభంబులొసఁగును.

ఈ శుభాశుభకార్యములు సజ్జన దుర్జనులచేతఁ జేయఁబడి, సంఘములను దేశములను ఉద్ధరించుటయో యధోగతిపాలు చేయుటయో జరుగును. ఈ గతుల ప్రదర్శనమే దేశచరిత్రనాఁబడు దేశములోనివారె సజ్జనులు, దుర్జనులు. భిన్నముపైని 'పురుషుల జీవితచరిత్రము' అని, సముదాయముపైని 'దేశచరిత్ర' యని, మన మొకదానినె ద్వివిధముగఁ జూచుచుందుము.

శరీరము నాశ్రయించుకొని మూఁడు ధాతువులు, పంచప్రాణములు లున్నవి. వీనిలోఁ బ్రాణవాయువు, పైత్యము ముఖ్యమైనవి. శోషించిన వాని గవి యుద్రేకింపనీయవు, అట్టులనే, లోకములో సజ్జనులు. వారు దుర్జనుల నణఁగఁగొట్టుదురు. మనుజుఁ డెట్టుల సహించెనో, యోగుల తన జీవిత కాలములో సాధువుల రక్షించెనో, దుర్జనుల శిక్షించెనో, యెవరితో మైత్రి జేసెనో, యెవరితో వైరము బాటించెనో, బాల్య యౌవన కౌమార వార్ధకదశల నెట్టుల గడిపెనో, బ్రహ్మచర్య గృహస్థాశ్రమ ధర్మముల నెట్టుల ప్రవర్తింప జేసెనో, దేనియందు ఈయంశములు సవిస్తరముగ వ్రాయఁబడి యుండునో అదియే 'మహాపురుషుని జీవనచరిత్రము', ఈ మహాపురుషుల సంక్షిప్తచరిత్రయే 'దేశచరిత్ర.'

వారిచే నొనర్పఁబడిన కార్యములయొక్క ఫలముల ననుభవించుటచేత, మన కింత యౌన్నత్యము, నాగరికము వచ్చినవి. వారివలెనే మనముగూడ మహత్కార్యములను యథాశక్తిఁ జేయ సమకట్టవలయును. మన మేటుచేయవలసిన ముఖ్యము' వారిని నెరవేర్చినయెడల' వారి కార్యములకు దేశకాలపరిమితి లేక, మన కార్యములకు గలుగు 'ఆత్మవత్సర్వభూతాని' అను న్యాయము వారియందు బ్రవర్తించెను.

సూర్యచంద్రు లుదయించుచున్నారు, అస్తమించుచున్నారు. అట్లనె గ్రహములు, నక్షత్రములు, పరిపాటియగుటచేత, నిపుణ దృష్టిని యాకర్షింపట లేదు. 'హాలీ' తోఁకచుక్క, తుపానులు మొదలగు ప్రకృతి విపరీతములు మన దృష్టి నాకర్షించుచున్నవి. అవి శాశ్వతములైనవి; ఇవి క్షణభంగురములు. అట్టులనె మహాపురుషులు, వారి కార్యములు, దుర్జనులు, వారి కృత్యములు.

వారి కాలములో వారు మహత్త్వముగలవారని పరులెరుగరైరి. సామాన్యులవలె వారుగూడ సుఖదుఃఖము లనుభవించిరి. సూర్యకాంతి మొదట సర్వత్ర కలమీఁదఁ బ్రసరించి, క్రమముగ నుపత్యకాభూములకుఁ దిగునట్లు, వారిప్రభా

నాము మొదట మన గాపీ రింలకు గ్రాహ్యమై, పిదనంతరము మనకు ప్రియమగు. వారిని జూచు భాగ్యము లేదు, వారి వాక్యలను వినుటకు నోము నోచుకొనలేదు వారి సేవజేగిన వారినైన గన్నులారఁ జూచుటకుఁ దగినంతపుణ్యమైనను చేయలేదు; అట్టి మహాపురుషులు ప్రపంచములో నొకకాలమున జీవించి యుండిరను ప్రమాణ మైనను మనకు లేదు

ఇటులనూతిలోని కప్పలవలె, బుట్టుచుగిట్టుచు, చర్వితచర్వణులై, విషయములలోఁ బడి, కాలమును గడుపుచుండగ, పశువులవలెఁ బ్రజలు సంచరించుచున్నారు. ఈ యజ్ఞానమును బోఁగొట్టుకొనుటకు, వారు గురువుల నాశ్రయించవలెను. దానిని బోఁగొట్టినవి గురూపదేశములు కావా? స్వయముగ వారి వలన వినుటకు దగినంత యదృష్టము లేదు. ఆ యుపదేశములే, లిఖితరూపమును బొంది, జీవితచరిత్రములయినవి.

> "యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
> అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం
> పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం ।
> ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥"

ఏ యే కాలములోఁ బ్రజలు ధర్మమార్గము విడనాడి, యధర్మమార్గము బొందుదురో, యా యా కాలములలోఁ బురుషోత్తముండు తన నిజవిభూతిని దెలుపుటకుఁ బ్రపంచములోఁ దనకు నీ చేత మహాపురుషుల నుద్భవింపఁజేసి, వారి చేత లోకముల నుద్ధరింపఁజేయును. వారినే మనము క్రైస్తువని, మహమ్మదని, గౌతమబుద్ధుఁడని, శంకరుఁడని, ఆనందతీర్థులని, రామానుజులని, కన్ఫ్యూశియసని, లూథరని మొదలగు నామములతో స్మరించుచున్నాము. వారిలో నెంత మహాత్మ్యముండక పోయిన, ననేకకోట్ల ప్రజలు వారిని ప్రతిదినము స్మరించుటయే గాక, వారిసిద్ధాంతములను బఠించి, వారిధర్మముల నాచరించుచున్నారు.

సాధుజనరక్షణ, దుష్టజనదండన వీనికై పరమేశ్వరుఁ డనంతకోటి జన్మముల నెత్తి భూభారముఁ దగ్గించెను. పురాణములలోఁ జెప్పిన యవతారములే గాక, మఱియెన్ని యవతారము లాయన యెత్తెనో మనము చెప్పలేము, లోక కంటకులను సంహరించక పోయినయెడల, లోకములకు స్వాస్థ్యముండునా? కనుక, మహావీరులందఱు భగవంతుని కళలని తెలియనగును. ధాతువు లుద్రేకించి, శరీరమును గట్టిపెట్టుచున్నప్పుడు, స్వతంత్రతయును దెలిసిన వైద్యుఁడు వానిని శాంతింపజేయువిధమున, సంగపంచకము గుర్తెఱిఁగిన మహావీరులు చతురంగముల నడిపించి, దేశములకు మేలుగలుగఁజేయుదురు.

దేహము స్వస్థతగ నుండినపుడు, హృదయకమల మెట్టుల నాళముల లోనికిఁ బరిశుద్ధరక్తమును బంపునో, యట్టులనె, దేశములు చల్లబడి యర్థ ప్రాణములకు నెమ్మదిగలిగినపుడు, శాస్త్రజ్ఞులు, వేదాంతులు, పండితులు మొదలగు ప్రాజ్ఞులు బయలువెడలి, వారి వారి యుపన్యాసముల చేత, బోధనల చేత, ప్రత్యక్ష నిదర్శనాదికల చేతఁ బ్రజల యజ్ఞానమును బోఁగొట్టుదురు. వైతాళికులవలె, వీరు మనుజులను మోహనిద్రనుండి మేలుకొలుపుదురు. అనేక జన్మములనుండి వచ్చుచున్న యజ్ఞానము మనస్సును జుట్టి యాక్రమించి యున్నందున, వీరి ప్రబోధనములచే, వారికి ప్రబోధోదయమగుట కష్టము. అందుచేత, మనము నిరాశఁజేసికొని, దిగులొందక శ్రవణము, పఠనము, వ్యాసంగము, మననము, ఆచరణవిధానములచేఁ దానిని మేలుకొలుపవలెను. కొవారికిఁ జైన మనస్సు జాగరూకతతో నుండక పోయిన, బుద్ధి చెడును. బుద్ధినాశాత్ప్రణశ్యతి, బుద్ధి చెడుట మనుజుఁడు చెడుట. ఈ రెండు నొకటే. మనస్సును మేలుకొలిపి, బుద్ధిని వికసింపజేయువారు, కాళిదాసులు, షేక్స్పియరు, ప్లేటో, సోక్రటీసు, గాంధీ మొదలగువారు. సూర్యుఁడొక్క బాహ్యలోకమునకే వెలుఁగు నిచ్చునుగాని, వీరంతర్బహిర్లోకములఁ బ్రకాశింపఁజేయుదురు.

వర్తమానకాలము నతిక్రమించి, భూతకాలమువంకఁ జూచిన, మనకు సమీపమునయున్నవి దృశ్యములై, దూరముననున్నవి యదృశ్యము లగుచున్నది.

అనంతమగు కాలమున నెందఱు మహాపురుషులు జననమై, భూభారమును వహించిరి? దేశచరిత్రలలోఁ జెప్పఁబడినవారు కొంక, మఱి యెందఱు మినహాయించఁబడిరో గదా? వారిప్పుడు లేరా? యుండకుందురా? వా రన్ని కాలములలోను గలరు భూమి నిలబడియుంటయె, వారు కలరనుటకు నిదర్శనము వారు కనుపులవంటివారు; ఈ కనుపులను బట్టుకొనియే, మనము కాలారోహణముఁ జేయుచున్నాము

"నాంతోస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప ।
ఏషతూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరోమయా॥"
"యద్యద్విభూతి మత్సత్వం శ్రీమదూర్జితమేవవా ।
తత్తదేవావగచ్ఛత్వం మమ తేజోంశ సంభవమ్॥"

బెంజమిను ఫ్రాంక్లిను జీవన చరిత్రము

మొదటి ప్రకరణము

బాల్యము

అమెరికాదేశమునందు ప్రసిద్ధికెక్కిన కార్యనిర్వాహకుం డును, రాజ్యభమానియు, శాస్త్రవేత్తయును ... ఫ్రాంక్లినుగారి పంచచరిత్రయును ఇతని పూర్వికులను ... వ్రాసెను. ఇంగ్లాండు లో 'నార్తాంప్టను షైరు' నందలి 'ఎక్టను' పట్టణ మునందు క్రీ. శ. 1656-వ సంవత్సరమునందు, ఈతని తండ్రి, జోషయా ఫ్రాంక్లిను జన్మమొందెను. ఈ. తని పూర్వులందరు ... కాలములో నితడు పట్టణమునకు వచ్చి వేయు వ్యాపారము నవలంబించి, క్రమ ముగా బానిదియాచ పేరిడి, 'ఆక్సుఫర్డ్ షయిరు' (Oxford Shire) నందలి 'బాన్బరి' (Banbury) పట్టణమునందు నివసించి యుండెనుగా, 21-వ సం॥ వయస్సున ఇలిపు గ్రామమునందే వివాహ మాయెను. ఈయన తమ్ముండు బెంజమిను అగ్రామము నందలి పాదిరి యొక్క కుమార్తెను వివాహమాడెను. బాన్ బరి పట్టణముచే సంబాధముం చేసుకొని, అక్కడనే వ్యాపా

రముఁ జేయుచున్న యీయిరువురుసోదరులు, సోదరులకు సహజమగు వైరములేక, దేశకాలభేదములను గమనింపక, తమ యన్యోన్యానురాగమును వృద్ధిపొందించుకొనుచు వచ్చిరి. బార్బరిపట్టణమందు జోషయాకు ముగ్గురు పిల్లలు గలిగిరి.

ఆకాలమం దింగ్లాండు దేశపు రాజు రెండవ ఛార్లెసు. ఈయన విషయాసక్తుఁడై రాష్ట్రమును బాడుచేసి, దాంభిక దైవజ్ఞులనుఁ జేరదీసి, నిష్కపటులైన వారినిఁ బాధించుచు వచ్చెను. జోషయా ఫ్రాంక్లిను, వీరి సోదరుఁడు బెంజమిన్,—వీరి కుటుంబములో వీరిగుఱ్ఱే యని శోధించుచున్నది—బాధింపఁబడిన పాదరీల పక్షము నవలంబించి, దైవజ్ఞుల సమాజములకు (Conventicles) వెళ్లుచు వచ్చిరి. ఈ సమాజములు నిషేధింపఁబడినవి యైనందున, ఎప్పుడును స్వాస్థ్యము లేనివియై యుండె. ఎవరి కృపాకటాక్షము వర్తకునికి శ్రేయస్కరమో యట్టివారి యాగ్రహ మీ సమాజములకు వెళ్లువారియందు ప్రసరించుచుండెను. 1685 - సం॥ రపు ప్రాంతమున జోషయా ఫ్రాంక్లిను, తన సోదరుఁడు బెంజమినుకును నింగ్లాండునకును స్వస్తిఁ జెప్పి భార్యను మువ్వురు పిల్లలను దీసికొని, తన యిరుగు పొరుగువారును, సమాజమువారును వెంబడిరాఁగా, బోస్టను పట్టణమునకుఁ గాపుర మెత్తివేసెను.

36-సం॥రములకుఁ బూర్వము కట్టఁబడి, అప్పటికి అయిదాఱు వేల ప్రజాసంఖ్య గల 'బోస్టను' పట్టణముఁ బ్రవేశించి, రంగు లద్దువ్యాపారమునకుఁ దగిన ప్రోత్సాహము లేనందున, 'జోషయా ఫ్రాంక్లిను' క్రొవ్వు కఱగించి, సబ్బు తయారుచేయు వ్యాపారమునందుఁ బ్రవేశించెను.

బోస్టనుపట్టణమునందిటుల తన శాయశక్తుల వ్యాపారమును నడిపించుచు, నాలుగు డబ్బు లితఁడు సేకరించెను. ఇతని కుటుంబము నయితము నానాఁటికి వృద్ధిఁబొందెను. 1685 సం॥రం ఆగస్టు తే-23 దిని, ఇతనికొక కుమారుఁడు గలిగెను. వానికి జోషయా యని నామకరణ మొనర్చిరి. సముద్ర మార్గమును పారిపోయి, చాలకాలము వఱకుఁ దన క్షేమసమాచారములఁ దెలియఁజేయనందున, వీఁడు తల్లి దండ్రులకు దుఃఖముఁ గలుగఁజేసినవాఁ డయ్యెను. ఇతనిపోలిక ననుసరించి యితని కనిష్ఠభ్రాత, బెంజమిను అనువాఁడు గూడ నటులనే చేసెను. సం॥ 1687-రము జనవరి తే 5 దిని, జోషయా ఫ్రాంక్లినునకు 'ఆని' యనుకూఁతురు పుట్టెను. సం॥ 1688-వ ఫిబ్రవరి తే 6 దిని జోసెఫనువాఁడు పుట్టి, శైశవదశయందే స్వర్గస్థుఁడాయెను. తరువాత సం॥ 1689-రమా జూన్ తే-30దిని మఱియొక జోసెఫను కుమారుఁడు గలిగెను. ఏడుగురు బిడ్డలనుకని తనకు సం॥ 35-రముల వయస్సున, జోషయా ఫ్రాంక్లిను గారి

భార్య స్వర్గస్థురాలాయెను. అప్పటికి పెద్దవాఁడు సం॥ 16 ముల ప్రాయమువాఁడు—చేతివాఁడు నెలలకుఁదువ—కడమవారు లేఁ బ్రాయపువారలు—వీరలను బెంచి పెద్దవారిని జేయు భారము తండ్రిపైఁ బడెను. ఇట్టి యవస్థలో మఱియొక యాధారము లేనివాఁడై, తాను చెమట నూడ్చి కష్టార్జితముగ సంసారము గడపవలసినందున, తన పిల్లల సంరక్షణార్థమై, అతఁడు తిరుగ వివాహ మాడవలసి వచ్చెను. సంవత్సరము వెళ్లుపర్యంత మాపు చేయవలసిన యాచార మున్నను, నట్లుచేయక, వెంటనే అతఁడు ద్వితీయ కళత్రమును స్వీకరించెను. ఈ కళత్రమునకుఁ గలిగిన ప్రథమసంతానమునకును ప్రథమకళత్రమునకుఁ గలిగిన కడపటి సంతానమునకును పదునెనిమిది మాసములే వ్యత్యాసము. 'నాన్టుకెటు' దీవిలోఁ బ్రథమవాసులలో నొకఁడైన 'పీటరు ఫోల్‌జరు' గారి చిన్నకూఁతురు 'అబయా' యను నామెయే ఈ రెండవభార్య. ఈమెను వివాహ మాడునప్పటికి సుమా 22-సం వత్సరముల ప్రాయముగలది.

'పీటరుఫోల్‌జరు'విషయమైనమన మెఱుఁగవలసిన దేమనఁగా, బెంజమిను ఫ్రాంక్లినున కీయనతగిన మాతామహుఁడు; 'లెస్సగ చదువుకొని దైవభక్తిగలవాఁ'డని నితని సమకాలికుఁ డొకఁడు ఇతనిని స్తోత్రముఁ జేసెను; 'పశ్చిమయిండియా' భాషలను నేర్చుకొని, యా దేశపుబాలురకుఁ జదువను వ్రాయను ఈయన

నేర్పుచుండెను. 'పరిమాణశాస్త్రము' (Survey) నందుఁ బ్రవీణుఁడు గాన, నూతనవాసుల యాశ్రమములను వేర్వేరుగ స్థిరపఱచుటయం దితఁడు ప్రయాసపడుచు వచ్చెను.

నుప్పదియయిదు సంవత్సరములవయస్సు, పెరిగిన యాఁగుగురు పిల్లలు, క్రొవ్వ వ్యాపారము—ఇట్టి సంపత్తితో, పండితుఁడని మర్యాదగ కాలము పుచ్చుచున్న వాని కూఁతురును సం॥ 22-రముల వయస్సుగల స్త్రీని, జోషయా ఫ్రాంక్లిను వివాహమాడి, యామెకుఁ దన పిల్లల నప్పగించి, వారి విషయమై యామె పాటుపడునట్లు చేసెను. అట్లు చేయక పోయిన పక్షమున వీరిదాంపత్య మనుకూలము లేక యుండి యుండును. ఇంపైన విగ్రహమును, సరసపు మాటలును, లౌకిక బుద్ధియునై కేవలము కుఱుచగాక, కేవలము పొడవుగాక, పటుత్వము, దార్ఢ్యము, బలముగలిగి జోషయా ఫ్రాంక్లినుపను లనునేర్పుగ నెరవేర్చుచుండెను. ఆయన "యవయవములు" అతని పూర్వుల జన్మభూమి ఇంగ్లాండని తోఁపఁజేయుచుండెను. నీటుగ, తేటుగ, బొమ్మలను వ్రాయుటయందును, వీణెను జక్కఁగ మీటుటయందును అతఁడు నేర్పు గలవాఁడు. అతని కంఠము శ్రావ్యముగనున్నను, గొంచెము బొంగుగ నుండును; సాయంసమయమున, తన నిత్యకృత్యములను ముగించుకొని, వీణెవాయించి పాడుచు, తన జన్మదేశము

నాదు రచింపఁబడిన పాటలను, కీర్తనలను గానముఁ జేయుచు, దనవారి నందఱను ఉల్లసింపఁ జేయుచుండును. అతని కంఠస్వర-వీణాస్వరములు, పూర్ణాయుర్దాయుఁడై మనిన అతని కుమారునకు యావజ్జీవము వినఁబడుచు వచ్చి, తండ్రిగారితో నాట పాటలయందుఁ గడపిన సాయం సమయములు జన్మాంతము వఱకు జ్ఞప్తికి వచ్చుచుండెను. జాగరూకత, నూతన విషయములను దెలిసికొనుటయందాసక్తి, స్వచ్ఛమైన మనస్సు, వీనిని గలిగి, బుద్ధిమంతులును తెలివిగల వారును నగుస్నేహితులతో మెలఁగుచు, వారితో గోష్ఠిచేయుటయం దిచ్ఛగలవాఁడై యుండెను. యుక్తాయుక్త విచక్షత, నిర్మలత్వము, సౌహార్దము కలవాఁడని మెప్పువడసినందున, నిరుగు పొరుగువారేమి, పౌర వ్యాపారములలోను, దేవస్థానవిషయములలోను దిరుగుచున్న పెద్దలేమి ఇతని సలహాను గోరి వచ్చుచుందురు. శుద్ధుఁడు, శాంతుఁడు, దాంతుఁడునై, కార్యములను పూనికతోను, నేర్పుతోను, చాకచక్యముతోను ఇతఁడు నెఱవేర్చుచుండెను. కావుననే 'ఆబియాఫోల్జెరీ' యీయనను జేఁబట్టి, యీయనకార్య నిర్వాహక భారమునుగొంత తాను శ్రద్ధాభక్తులతో వహించెను.

ఈ దంపతులకు పదుగురు బిడ్డలైరి. సం॥ 1690 - రము డిశంబరున, జాను; సం॥ 1692 - రము నవంబరు తే-22-వ దిని, పీటరు; సం॥ 1694 - రము సెప్టెంబరు తే - 22 దిని, మేరీ యను

కూఁతురు, సం॥ 1697 - రము ఫిబ్రవరి తే - 4 దిని, జేమ్సు; సం॥ 1699 - రము జూలై తే - 9 దిని, సారా యనుకొమార్తె; సం॥ 1703 - రము డిశంబరు తే - 7 దిని, తామసు, సం॥ 1706 - రము జనవరి తే - 6 దిని, బెంజమిను ఫ్రాంక్లిను; సం॥ 1712 - రము మార్చి తే - 27 దిని, జేను యను కొమార్తె యుఁ బుట్టిరి. 'జేను' అందఱిలోను చాల చక్కనిది. అందఱికి ముప్పు బిడ్డ. బెంజమినునకు ముద్దు చెల్లెలు. వీరిరువురు అఱు వదివత్సరములవఱకు ఉత్తర ప్రత్యుత్తరములను జఱుపుచుండిరి.

'బెంజమిను ఫ్రాంక్లిను'ఆదివారమునఁ బుట్టెను. క్రైస్త్వా లయమున కిరువది గజముల దూరములో వీరి గృహ ముండెను. తండ్రి ఈ శిశువును జేతులలోనుంచుకొని, ఆసమీపమున నున్న యాలయమునకుఁ దీసికొని వెళ్ళి, ఆలయాధికారియైన 'డాక్టరు విలార్డు'చే, శిశువునకు జ్ఞానస్నానముఁ జేయించి 'బెంజ మిన్' అని తన తమ్ముని పేరిడెను.

పెద్దకుటుంబములో జన్మించి పెఱుగుట శిశువుయొక్క పురాకృత పుణ్యఫలమేగాని మఱియొకటికాదు చెడుమార్గముల యందుఁ బ్రవర్తించుటకు శిశువున కవకాశములు తక్కువగ నుండును. తన్ను బ్రేమించువారు చాలమంది యగుయు, తాను చాలమందిని బ్రేమించవలె ననియు తెలియును. పది మందిలో తానొక్కఁడనే భావమును బొంది, వారలకుఁగూడ

తనవలె చైతన్యము, స్వభావము, మమకారములు గలవని తెలిసికొన మార్గముండును.

ఈను వచ్చి సంతానవంతుఁడైన పిదప, తండ్రితో సహా పంక్తిని కూర్చుండెడు పన్నెండుగురు సోదర సోదరీలలు బెంజమిను ఫ్రాంక్లిను జ్ఞప్తికిఁ దెచ్చుకొనుచుండును. బాల్యావస్థలో తమ గృహమందుఁ బొందిన సౌఖ్యమునకు, నితఁడును, ఇతని చెల్లెలు జేనును, నిదర్శనులయి యున్నారు "సంసార పక్షముగనున్న మన గృహములోఁ బెరిగితిమి. లెస్సగఁ దిండితిని, కోరిన వస్త్రములను గట్టుకొని, చలి కాచుకొనుచు, మనలో నేవిధమైన యుంకిలి లేక, కలసి మెలసి యుండెడివారము. పెద్ద లంద అనుకూలముగనుండెడివారు. సర్వత్ర, వారు గౌరవముచుఁ బొందుచు వచ్చిరి" అని ఈమె వ్రాయుచున్నది.

బోస్టను పట్టణమందు నానాఁటికి వృద్ధిఁగొంది, జోషయా ఫ్రాంక్లిను ధనికుఁడాయెను. ఇంగ్లాండు దేశమందుండిన నితని తమ్ముఁడు, బెంజమిను, ధనికుఁడు గాలేదు. బంధువులకు స్నేహితులకు వాత్సల్యమును గనఁబఱచి, అతఁడు సుగుణ సంపత్తులను గలవాఁ డయ్యెను కాని, సర్వకాల సర్వావస్థలయందు నుండవలసిన కొన్ని గుణములు అందు ముఖ్యముగ రాజ్యక్రాంతి క్షోభలు సంభవించునెడ తాను స్థానభ్రంశ మొంద కుండుటకు

వలసినవి ఈతని యందు లేకుండెను. దీనింబట్టియే "తన మేలుకు మించిన లౌకికుఁడు" అని ఇతని యన్న కుమారుఁ డితని విషయమై వ్రాసెను. దీనికి తోడుగ, సంసారదుఃఖము లితనిని బొందసాగెను. క్రమముగ, భార్య, తొమ్మండుగురు పిల్లలు వియోగమంద, నితని లౌకికవ్యాపారము లన్నియు నానాఁటికి క్షీణించెను. కాని, యెన్ని కష్టములు వచ్చినను, మనస్సును దృఢముగ నిలుపుకొని, చిదానంద స్వరూపుఁడై, తనకు లభించిన గ్రంథములను జదువుచు, కాలయాపనముఁ జేసెను. వ్యాసములు, మతబోధక వచనములు, మొదలగువానికితఁడుసంపాదకుఁడుగ నుండెను. తనకాలమునందలి రాచకీయ విషయముల కనుగుణ్యముగ తానుచేసిన స్వరలయరాహిత్యమైన పాటలఁ బాటయం దత్యధికాసక్తిఁ జూపుచు వచ్చెను. భార్యాపుత్రాదుల వియోగముఁబొంది, స్నేహితులచే విడనాఁడబడిసహించి, తన యన్న కుమారుఁడు తన పేరుకలవాఁడనివిని సంతసించి, వానియోగక్షేమము లఱయుచు వచ్చెను.

"యోషయా," "బెంజమిను" లిరువురును, తమ యోగక్షేమముల నుత్తర ప్రత్యుత్తరములచేఁదెలిసికొనుచుండిరి. అవి వీరి వంశచారిత్రయందిమిడి యున్నవి. నానాఁటు తనయన్న కుమారునికి బెంజమిను బంపిన పద్యము లీబాలుని జీవనము విషయమై తెలియఁదగిన ప్రథమాంశముల కాధారములు.

ఇతఁడు పాఠశాలలో తగుమాత్రము విద్యనభ్యసించెను. పూజనీయుఁడైన తండ్రి, ప్రేమాస్పదమైన తల్లి వీరిరువురు పురుషార్థములకయి జరిపిన గృహస్థాశ్రమము, ప్రత్యక్షకాలవిస్ఫారితవిషయావలోకనము, తండ్రిగారి పుస్తకములు. స్నేహితులు, వీనిని మించి పినతండ్రి బెంజమిను పంపిన యనుూల్యనీతిబోధక లేఖలు, చిన్ని బెంజమినునకు మార్గసూచకము లయ్యె.

బుద్ధిని వికసింపఁజేయు నీ విషయములు, బెంజమినునకు సం॥9-రములు ప్రాయమువచ్చువఱకుఁ బసరించెను. బాలుఁడు మందబుద్ధియైన పక్షమున నివి శ్రేయోదాయకము లయినప్పా, కానిప్పా, విమర్శించుటకు ఎడ ముండియుండును. కాని సహజముగ సూక్ష్మబుద్ధిగలవాఁడై, నూతనవిషయ పరిగ్రహణేచ్ఛ గలిగి, మేధావియైన బెంజమిను విషయమై, యివి శ్రేయోదాయకము లని వేరుగ చెప్పనేల?

ఈయన బాల్యావస్థలో జరిగిన ఒక్క యంశముసర్వజనసామాన్యముగ తెలిసినదే. "నే నేడు సంవత్సరములు ప్రాయముగల వానిగ నున్నప్పు" డొక పండుగ రోజున నా స్నేహితులు నా జేబునిండ డబ్బులు పోసిరి. వెంటనే, నేను పిల్లలాడుకొను వస్తువులు దొరకు దుకాణమునకుఁబోయి, యక్కడ యాకస్మికముగ నొక బాలుని చేతిలోనున్న యీలనుజూచి, దాని ధ్వనిని విని సంతసించి, నా జేబులోని

డబ్బులన్నియు ఆ బాలుని కిచ్చివేసి, యీయీలను బుచ్చు కొంటిని. దానినిఁ బట్టుకొని, యింటికివచ్చి, మహోల్లాసముగ నీలఁగొట్టుచు, నింటినాలుగు వైపులు తిరిగి నందున, నింటి వారందఱు చికాకుపడిరి. నాయన్నదమ్ములు, చెల్లెండ్రు, నేను గొన్నవస్తువును జూచి నవ్వి, దాని ఖరీదు కంటె నాలుగు రెట్లు హెచ్చుసొమ్ము నిచ్చినా నని చెప్పి, పరిహాసముఁజేసినం దున, నాకు విచారము గలిగి, యీలకొనిన సంతోషము లేక పోయెను. హెచ్చుగ నిచ్చినసొమ్ముతో దీనికంటె మంచివస్తువు లను గొనుటకు వీలుపడియుండు ననుట నా మనస్సును సదా నొప్పించుచున్నందున,నుత్తరోత్తర మిది నాకు మేలును గలుగ జేసెను. ఎన్నడైన, ననుపయోగమైన వస్తువును గొనుటకు నుద్యుక్తుఁడ నైనప్పుడు, ఈలకువలె హెచ్చు సొమ్ము నిచ్చి వేయుదు నేమోయని జ్ఞప్తికిఁ దెచ్చుకొనుచు, ధనమును వృథావ్యయము జేయుట మానివేసితిని" అని ఫ్రాంక్లిను తన స్వీయచరిత్రయందు వ్రాసియున్నాఁడు.

చిన్ననాఁటనుండి, బెంజమిను పుస్తకములు చదువుట యందాసక్తిఁ జూపుటచే, నితనినిఁ గ్రైస్తవధర్మమునకై నియోగింపవలె నని తండ్రి యాలోచించెను. ఈ నియోగమును పినతండ్రి బెంజమినుగూడ నంగీకరించి, తనవద్దనున్న ప్రాచీన మతోపన్యాస సంపుటముల నితని కిచ్చెను. జోషయాయను

నతఁడు తప్ప, ఇతని యితర సహోదరులు స్వానుగుణోచితవ్యా పారములయందు ప్రవేశించిరి. బెంజమిను శిశువుగ నుండి నపుడే, "జోషయా" యను యన్నగారు సముద్రముపైని దేశాంతరగతుఁ డయ్యెను.

సం॥ 8 - రములు ప్రాయ మప్పుడు, "బోస్టను వ్యాకరణ పాఠశాలలో" బెంజమిను ప్రవేశపెట్టఁబడెను. మొదటి సంవత్సర మున, ఇతఁడు తన తరగతిబాలుర నతిక్రమించి, పైతరగతి చదు వునకు యోగ్యతాపత్రికను పుచ్చుకొనుసమయమున,కుటుంబ భార మత్యధికమై నందున ఇతనితండ్రి, పైచదువు చదివించుట తనస్థితికి మించిన పనియని యాలోచించి, కుమారుని చదువు మాన్పించెను. కొంతకాలమునకు పిదప బోధన,లేఖన,గణితము లందు ప్రవీణుఁడని పేరొందిన "జార్జిబ్రాముేలు" పెట్టిన పాఠ శాలకు బెంజమినును బంపిరి. ఒక సంవత్సరపర్యంత మాపాఠ శాలలోనుండి బాగుగ వ్రాఁత వ్రాయుట నేర్చుకొనెను గాని, గణితము మాత్ర మతనికిఁ బట్టుపడలేదు. పదిసంవత్సరముల ప్రాయము వచ్చుసరికి, విద్యాభ్యాసము సరిపోయినది. నాఁట నుండి వ్యాపారములోదిగి, తండ్రికి సహాయముఁ జేయుచు, మూసలలోకఱగినక్రొవ్వునుపోసివత్తులనుదింపుచు,దుకాణము వద్ద సరకులనమ్మి, జాబులను వ్రాయుచు వచ్చెను. ఈ వ్యాపార మెంత యసహ్యకరమైనను, శ్రద్ధాభక్తులతో దానిని జేయుచు,

"తనయాశ్రమ ధర్మమెవఁడు పూనికతో నడపునో, వాఁడు మూర్ధాభిషిక్తులసాన్నిధ్యమును బొందును; తుచ్ఛులను బొందఁడని," రాజర్షియైన సాలమను చెప్పిన నీతివాక్యమును తండ్రి తన స్మరణకు సదా తెచ్చుచుండెనని తన స్వీయచరిత్రలో ఫ్రాంక్లిను వ్రాసియున్నాఁడు. ఏబదిసంవత్సరములు గడచిన వెనుక డాక్టరు ఫ్రాంక్లినని పేరువహించి, రాజన్యుల సాన్నిధ్యమునను౦డి, యీ నీతివాక్యమితఁడు స్మరణకు దెచ్చుకొనుచుండె నఁట.

పనులు పుచ్చుకొనుటయం దంతగా కాఠిన్యమును తండ్రి సహింపనందున, బాలక్రీడలయందు విహరించుటకును, పుస్తకములు చదువుటకును బెంజమినున కవకాశము దొరకుచుండెను. సముద్రతీరమున నివసించుటచే, జలక్రీడలయం దామోదము బెంజమినునకు కలుగుటసహజము. చిన్న పడవలనునడపుటయందేకాక, యీఁదుటయందుఁగూడ, ప్రావీణ్యమును ఇతఁడు కొద్దికాలములోనే సంపాదించెను. ఈఁతయందత్యధిక మోహము గలవాఁడై, వయస్సు ముదిరినను దానిని బ్రేమతోఁ జూచుచుండెను నేర్చుకొనదగిన ముఖ్యాంశములలో దీనిని నొకదానిగనెంచి, తన యభిప్రాయమును స్థిరపఱుచుటకై యనేక వ్యాసములను వ్రాసెను.

ఒకరోజున గాలిపటమును వినోదార్థమెగరవేసి, దరిదాపుగ మైలు వెడల్పుగల యొక సరస్సు సమీపమునకు వచ్చి,

యొద్దన నొకకొయ్యకుఁ బటము యొక్క దారమునుగట్టి, సేనిఁదు టకు నీటిలో దిగి, యంత రాశమున నెగురుచున్న పటమునుజూచి సంతోషించుచుంటిని. ఎగురుచున్న పటముఁ బట్టుకొని, యీఁద వలెనను అభిలాషచేఁ నొడ్డునకువచ్చి, దారముచు విప్పి, చేతఁ బట్టుకొని, నీటిలోనికి వెళ్లి, వెలికిలఁబండుకొని, చేతులతో దారముఁ బట్టుకొని నందున, నీటిమీఁద మనోహరముగ లాగ బడితిని నాదుస్తులనవతలిగట్టునకుఁ దీసికొనిరమ్మని నా స్నేహితునితోఁజెప్పి, సునాయాసముగను, చెప్పనలవి కాని మనోల్లాసముతోను లాగఁబడి, సరస్సును దాఁటితిని" అని తన స్వీయ చరిత్ర యందొకచో నీతఁడు లిఖించియున్నాఁడు.

నీటిభయము లేక పోవుటకుఁ దోషము, తండ్రి యొక్క వ్యాపారమునందు రోఁతపుట్టుటచేత సముద్రముపై యాత్ర జేయుట యందితని కభిలాషకలిగినందున, తండ్రికి మనోవ్యాకులము విశేషమయ్యె. దైవికముగ, స॥ 1715-ర ప్రాంతమున, నితని పినతండ్రి బెంజమిను తన జీవిత కాలావశేషము తన యన్న గారివద్ద వ్యయపఱచుటకు నుద్దేశించి, యమెరికా దేశమునకు వచ్చెను. ఇట్లు చేరిన యన్నదమ్ముల కుటుంబములు రెంటికిని స్నేహము కుదుర, సహోదరు లిరువురును కలిసి నొక్కి చెప్పి, చిన్ని బెంజమినునకు సముద్ర ప్రయాణమందలి యుత్సాహమును విఱిచివేసిరి.

అనేక కావ్యములను, సంశిప్తమతబోధకోపన్యాసములను ఇతని పినతండ్రి యింగ్లాండు దేశమునుండి తీసికొని వచ్చెను. అతఁడు సూచిభావసమన్విత విమర్శనాయత్త చిత్తంబున కపట రాహిత్య మనోవ్యాపారముల నాపాదించు సరసోల్లసిత చతుర భాషణంబులచే యుక్తియుక్తముగ తనపేరింటిగానికి బుద్ధులు గఱపి, సంకేతలిపిని నేర్పి, తనకుంబలె సన్మార్గప్రచారణీయు నిగఁ జేసి, యతని నీటిప్రయాణసన్నాహమును నిషేధింపించెను. నాలుగు సంవత్సరములు దనయన్నగారి గృహమందు నివసించి, తనకుమారుఁడు, సామ్యుల్, వివాహమాడి, వేరుకాపురము పెట్టి నందున, పినతండ్రి బెంజమి నక్కడ నివసించుటకుఁ బోయెను. ఇతఁడు సం॥ 77-రములు జీవించి, సం॥ 1727-రమున లోకాంతరగతుఁడయ్యెను.

యౌవనుఁడైన బెంజమినుయొక్క విద్యాసక్తి, యౌవన వంతులచేఁ బరింపఁబడగిన గ్రంథములయందుఁ బ్రసరించుటయే గాక, జ్ఞానోదయోద్దేశ సద్గ్రంథపారాయణమును సహితముఁ బ్రేరేపించెను. బనియను వ్రాసిన "యాత్రికుని సంచారము" అను గ్రంథము, ప్లూటార్కు వ్రాసిన "మహనీయుల జీవనములు" ను నతనికి శ్రేయోదాయకములయినవి.

"నేను చదువుకొను దినములలో" "మాతండ్రిగారివలన వ్రాయఁబడినదని నే ననుకొనుచున్న 'సన్మార్గోపదిష్టవ్యాసము'

లను పేరుగల గ్రంథము నాకు దొరకినది. ఈగ్రంథమిదివఱ కెవరిదో, వారు దీనిని నిరాదరణతోఁ జూచుచుండి రనుటకు తార్కాణముగ, దీనియందు కొన్ని పత్రములు చినిగి యున్నవి; అయినను, శేషించిన పత్రములను జదువుటవలన, నాయోచనావృత్తి నూతనపథాన్వేషణ విముఖమై, యావజ్జీవము నన్ను సన్మార్గప్రవర్తకునిగఁ జేసెను. కీర్తిదాయకములైన వ్యాపారము లన్నిటిలోను, సత్కార్యనిరతుల నడవడిక లమూల్యములని తోఁచుచున్నది. తమరనుకొనుచున్న ప్రకారము, నేనే సర్వజనోపకారియైన యెడల, నేనటు లనిపించుకొనుటకుఁగారణ మీ గ్రంథమేయని యూహించవలెను" అనిలేఖను వ్రాసెను.

మతాచారములతోను నిష్ఠతో నితనినిఁ బెంచిరి. విధిప్రకారము సోదర సోదరీలతో నితఁడు క్రైస్తవాలయమునకు వెళ్లవలసియుండెను. అన్యోన్యానురాగములతో బిడ్డలు తలిదండ్రులయెడ శ్రద్ధాభక్తి వినయపూర్వకముగ నడచుచుండిరి. భోజనాద్యంతములఁ జేయుప్రార్థన చాలకాలము బట్టుచున్నందున, నది మనస్కరించక, "నాయనగారు దైవప్రార్థన నొకమాఱు సేసిన, కాలాతిక్రమణము జరుగ దని" బెంజమిను నుడివెను.

మొత్తముమీఁద, బెంజమిను బాల్యావస్థ సౌఖ్యముగ జరుపఁబడెను. జీవితాంతమువఱకే బోస్టనుపట్టణమందలి యానస్థనే నతఁడభిలషించుచుండెను, సం॥ 82 - రములు ప్రాయ

మప్పుడు సహితము తన జన్మస్థానము నత్యాదరముతో స్మరించుచు వచ్చెను. నిర్మలహృదయముతో స్వచ్ఛందముగ క్రీడలయందు విహరించిన ప్రదేశములందుఁ దిరుగ సంచరించుటకెంతయుఁగోరికోరి, యలభ్యమనియెంచి, బోస్టనుపురవాసులతో సంగమించి, సావకాశమైనపు డెల్ల వారితో సతఁ డిష్టాగోష్ఠిని కాలము జరపుచునామోదించుచుండెను. "బోస్టనుపట్టణాచారములు, అక్కడి సమాసావృత్తులు, మాటధోరణి, కంఠసరళత యివి యన్నియు సంతోషదాయకములై, నన్ను పునరోద్ధారణచేయునవిగా తోఁచెడిని" అని బెంజమిను వ్రాసెను.

రెండవ ప్రకరణము.

బోస్టను పట్టణము - శుశ్రూష.

రెండుసంవత్సరములవఱకు బెంజమిను తండ్రికి సహాయముఁ జేయుచు వచ్చెను. తన జ్యేష్ఠభ్రాత జాను ఫ్రాంక్లిను, చిన్ననాఁటనుండి తండ్రికి పనిలో సహకారియై యుండి, రెండవసంవత్సరాంతమున వివాహమాడి, 'రోడు' దీవికి కాపురము వెళ్లి, సబ్బు, కొవ్వు వత్తులు, తయారు చేయుచుండెను. ఈకారణము చేత, బెంజమినుసహాయము తండ్రికి ముఖ్యావశ్యకమై, తన కిష్టము లేని పనినుండి తప్పించుకొనుటకు మార్గము లేవియు బెంజమినుకు గానరాకుండెను. ఈ సూచనలవల్ల చాల దుఃఖాక్రాంతుఁడై, యసంతుష్టి జెందినందున, నతఁడు సముద్రయానముఁ జేయుటకుఁ బ్రయత్నించునేమోయని భయపడి, యతనికి మనస్కరించిన వ్యాపారమునందు నియోగించుటకు తండ్రి యుద్యుక్తుఁడాయెను. వడ్రంగులు, తరిమెన పట్టువారు, కంచరివాండ్రు—వీరియంగళ్లకు తండ్రి కుమారుని గమముగఁ దీసికొనివెళ్లి, యేవ్యాపారమునం దితనికి మొగ్గుకలదో, దానియం దతనిఁ బ్రవేశపెట్టి, యోడప్రయాణమును మానిపింపవలెనని తండ్రి యాలోచించెను.

లండను పట్టణముం దచ్చుకొట్టుటను నేర్చుకొనిన బెంజ మినుయొక్క జ్యేష్ఠభ్రాత, జేమ్సు ఫ్రాంక్లిను, బోస్టను పట్టణ మునకు వచ్చి స్వంతముగ ముద్రాక్షరశాలను బెట్టెను. ఒక సంవత్సరమునకు పైగా నితని కచ్చుపని లేక యుండెను. వర్తకులకు చిన్న పుస్తకముల నచ్చువేసి యిచ్చుటయు, స్త్రీలకుపయోగమైన పట్టు, నార, చీట్లమీఁద ముద్రించుట, మొదలుగాఁగల పనులఁ జేయుచు వచ్చెను

తండ్రి కుమారులు కార్ఖానాలను గ్రమముగఁ దిరిగి చూచినపుడు, ముద్రకుని వ్యాపార మంతగ వీరికి వచ్చినట్లు కనఁబడదు. ఎందుచేత నన, ఈ వ్యాపారముఁజేయుచున్న జేమ్సు కంతగా లాభము లేనందున, కుటుంబములో నిదివఱకే యొకఁ డావ్యాపారముఁ జేయుటయే, చాలు నని తండ్రి తలంచెను.

జేమ్సు ఫ్రాంక్లిను వ్యాపార మారంభముచేసిన రెండవ సంవత్సరమున, బెంజమినుకు గ్రంథపారాయణయందుండు అపరిమితాభిలాషను తల్లిదండ్రులుచూచి, చాల యాలోచనపైని, ముద్రకుని వ్యాపారమును నేర్చుకొనుటకై, జేమ్సుకు శుశ్రూష చేయునట్టులు బెంజమినును నిర్ణయించిరి. ఓడప్రయాణాభిలాష మనోగతమైనందున,యీ గురుకులవాసమునకు బెంజమిను మొదట శంక జేసెనుగాని, తుదకుసమ్మతించి, దీని పూర్వోత్తర మంతయు తన చరిత్రలో వ్రాసికొనెను.

"నేను సం॥ 12-రముల ప్రాయము వాఁడను. నాకు సం॥ 21-ర మునచ్చువఱకు నేనుశుశ్రూష చేసి,యాఖరు సంవత్సరమున కూలివాని వేతనములను బుచ్చుకొనవలయునఁట. కొద్ది కాల ములోఁబనిని బాగుగ నేర్చుకొని,నాయన్న కెంతో సహకారిగ నున్నాను" అని స్వీయచరిత్రలో బెంజమిను వ్రాసెను.

ఇతను శుశ్రూష చేయు కాలములో, నిప్పటివలె, బోస్టను పట్టణము పుస్తకములకు, విద్యకుస్థాన మని ప్రసిద్ధి కెక్కినది. బెంజమిను పుట్టుట కిరువది సంవత్సరములు పూర్వము,పుస్తకము లమ్మువారయిదుగురుమాత్రమీపట్టణమునందుండిరి. ఈనాఁటికి పదిమంది పోఁగయిరి. కావలసిన పుస్తకముల నింగ్లాండునుండి తెప్పించి, నిలవచేయుటయే కాక, మతోపన్యాసములు, వివాద గ్రంథములు, పంచాంగములు, నారుపాటలు, (Ballads) చిన్న పుస్తకములు మొదలగువానిని ముద్రింపించి ప్రచురించు చుండిరి. వీరికి దైవిక గ్రంథములే మూలాధార మయినవి. అయినను మాతృదేశమందు బుధులు పఠనచేసెడు ముద్రిత నూతన గ్రంథములన్నియు, నూతనసీమలకుఁ (Colonies) దేఁబడి,యక్కడి పట్టణము లందలిసాహిత్య విద్యానైపుణులచే ధారాళముగఁ జదువఁబడుచుండెను.

పుస్తకములు గొనుట కశక్తుఁడైనందున, పుస్తకము లమ్మువారివద్ద పనిచేయువాని సహవాసమూలముగ వానిని

సంపాదించి బెంజమిను చదువుచుండెను. యజమానుఁడు పుస్తకము లేకపోవుట వలనఁ గోపగించు నేమోయను భయముగలిగి, సాయంత్రము మరుపుగఁ దెచ్చిన పుస్తకమును మరుచటి యుదయమున నిచ్చివేయవలసిన ధర్మము గనుక, రాత్రి చాలభాగము మేలుకొని దాని నీతఁడు చదువుచుండెను. "కొంతకాలము గడచిన పిదప, వివేకియు, సూక్ష్మబుద్ధిగల యొక 'మాత్యూ ఆదామ్సు' పేరుగల వర్తకుఁ డొకఁడు పుస్తక భాండాగారముగలవాఁడై, మా ముద్రాక్షర శాలకు తఱచుగ రాకపోకలు కలిగి, నన్ను తన భాండాగారమును జూచుటకు రమ్మను మని వేఁడి, చదువుటకు నేనుగోరిన పుస్తకములను బదులిచ్చుటకు సంతసించెను" అని ఫ్రాంక్లిను వ్రాసెను.

నవీన సుహృదులు తన కప్పుడప్పు డిచ్చుచున్న కావ్యములు చదువుటచే తన పినతండ్రి బెంజమినునుబోలె, యతఁడుకూడ కవనముఁ జెప్పుట యం దభిరుచికలవాఁడై, యంత్య నియమములతోఁ గూడిన చరణము లనేకములుగఁ జెప్పెను. ఈ రచనాశక్తిని సార్థకముగ వినియోగింపవలె ననీ, నితనియన్న, జేమ్సున కాలోచనపుట్టెను. ఆ కాలమునందు వీధులలో నారుపాటలు పాడుట వాడుకయై యుండెను. సముద్రపు దొంగల సాహస కృత్యములు, నరఘాతకుల నురిదీయు కథలు, దారికొట్టు దొం

గల పరాక్రమములు, భయావహమైనయోడలవిధ్వంసనములు, ఘోరమైన పాపములు, తదితర తత్కాల సంప్రాప్తానుభవాధిక్య విషయములు, నివి యన్నియు శోకరసాశ్లిష్ట ఛందోనిబద్ధకావ్య స్వరూపాలంకృతంబులై, గ్రామపురసీమలయందమ్మబడుచు వచ్చినవి. అన్నగారి ప్రోత్సాహమున, బెంజమిను సర్వజన సమ్మోదసఫలైకరచనాయత్త చిత్తుండయ్యెను.

తన కవనము రసవిహీన మైనదని బెంజమి నొప్పుకొనెను. ఇతనియన్న లక్షణ విరుద్ధము లయిన కావ్యములను ముద్రింపించి, చెల్లుబడికై పైగ్రామములకు బాపుచువచ్చెను అయినను, కుమారుని సద్బుద్ధినిరక్షింపవలయునని. అతని రచనాలోపములను జూపించి, యిట్టి లక్షణ విరుద్ధకవులు దరిద్రులగుదు రని చెప్పి, యీకవనరచనయందెన్నటికిని యాధిక్యతను బొందుట కష్టమని బెంజమినునకుఁ జూపించి, దాని నతఁడు విడుచునట్లుల తండ్రిచేసెను. తండ్రిగారి విమర్శనల మూలముగ, బెంజమిను శృంగారరచన గద్యశైలినివ్రాయుటకున్ముఖుఁడాయెను.

వాదప్రియుడు, మాటకారియు, గ్రంథపఠనలోలుఁడైన 'జానుకాలిన్సు' అను నతఁడీతని కీసమయమున సహకారియైయుండెను. పితృసంబంధ వివాద వైదిక గ్రంథపఠనమూలమున, ఫ్లాంక్లినుకూడ వివాదోద్ధిత చిత్తుఁడైనను, తుదకీ

మ్మర్గుణాతీతుఁ డయ్యెను. శాస్త్రాభ్యాసము స్త్రీల కెంతవఱకు సార్థకమో యనెడి వాదము స్నేహితు లిరువురికి జరిగెను. శాస్త్రజ్ఞానము స్త్రీలకు గలుగదని కాలిన్సు, గలుగునని ఫ్రాంక్లిను, వాదించిరి. మంచివాగ్ధోరణి లేనివాఁడుగాన, వాదములో స్నేహితుఁడు చెప్పిన హేతువులకంటె, నతనివాక్ప్రవాహమే తనను నోరు మూసికొనునటుల చేయుచున్నదని బెంజమి నభిప్రాయపడెను. ఇదమిద్ధమని నిర్ణయింపకయే, స్నేహితులకు వియోగము కలిగెను. కొంతకాలమువఱకు వీరు కలిసికొనుటకు వీలులేకపోయినంగున, తన వాదములయొక్క సారాంశములను వ్రాసి బెంజమిను కాలిన్సుకు పంప, నతను వానినిఁ జదివి ప్రత్యుత్తర మిచ్చెను. ఈ యుత్తరప్రత్యుత్తరము లొకనాఁడు తండ్రిచూచి, వాదాంశము నెత్తక, ప్రతివాది యొక్క నిరుష్టశైలిని స్తుతించెను. వర్ణక్రమమందు, వాక్య విరామస్థాన నిబంధనయందు, బెంజమిను నిర్దోషియని చెప్పి, స్పష్టత, సొంపు—యీరెండును ప్రతివాది శైలిలోఁ గనఁబడు చున్నవని నిదర్శన వాక్యములను తండ్రి సూపించెను. తండ్రి చేసిన యాక్షేపణన్యాయమనితోఁచి, నాఁడు మొదలు బెంజమిను తనశైలిని జక్కఁ బెట్టుట కుద్యుక్తుఁడాయెను.

నానావిధ గ్రంథపఠనమునకు, శుశ్రూషచేయుచున్న బెంజమినుకు కాలమెటులసమకూరెను? సాయంసమయముల విరామ

ముందె కాఁబోలును. ఇది లేకపోయిన, దీపములు పెట్టిన తరువాత విశ్రాంతికాలముండెను. ఇతనుమాంసభక్షణమాని, శాకభక్షకుఁడై, తనకు వంటచేయువారి కెంతయుఁ గష్టముఁ గలుగఁజేయుచు వచ్చెను. భోజనమున కై యిచ్చుచున్న ద్రవ్యములో సగమే సరిపోవునని బెంజమిను చెప్పినందున, అన్నగా రెంతయు సంతసించి సగమే యిచ్చుచు వచ్చిరి. అతను (బెంజమిను) శాకభక్షకుఁడైనందున, నీ సగము సొమ్ములో సగము భోజనపదార్థములకు వినియోగించి, మిగిలిన సొమ్ముతో పుస్తకములను కొనుచు, ముద్రాక్షరశాలయందు భోజనము చేసి, విరామకాలములో వానిని జదువుచు వచ్చెను. ప్రాతఃకాలమున వేగముగ లేచి, పనియారంభమునకు ముందొక గంటవఱకు కతఁడు చదువుచుండెడి వాఁడు.

మూఁడవ ప్రకరణము.

వార్తాపత్రిక - పరారి.

ఇట్లు, గ్రంథావలోకన కుతూహలాయత్త చిత్తుండై, కాలమును బెంజమిను గడపుచుండ, నాస్తికాభిప్రాయములు కొన్ని యబుద్ధి పూర్వకముగ నితని నాక్రమించెను. ఇవి మనస్సును వ్యాకుల పెట్టినందున, మిక్కిలి దుఃఖాక్రాంతుఁడై, కాలక్రమమున యుక్తాయుక్తవిచక్షణ సంపన్నుఁడై, వీనిని వదలిపెట్టెను. ఇట్లు మనస్సును శుద్ధిచేసి మతమున కెట్టియుపద్రవము రాకుండ, కల్లోలావృతమైన యౌవనకాలమును దాఁటించినందున కితఁ డెంతయు కృతజ్ఞత కలవాఁడై, వృద్ధాప్యమునగూడ పరమేశ్వరుని ధ్యానించుచుండెను.

జేమ్సు ఫ్రాంక్లిను వ్యాపారమునానాఁట వృద్ధిపొందసాఁగి, సోదరు లిరువురికి యుత్తరోత్తర మైహిక సుఖములను సంఘటించుకాలము సమకూరెను. బోస్టను పట్టణమందలి 'తపాలాఫీసు' యజమాని యొక వార్తాపత్రికను బ్రచురింపించి ప్రకటన చేయుచుండెను. అచ్చట వ్యవహారరీతిచే మనస్పర్థలు కలిగినందున, నతనిని యీ యుద్యోగమునుండి తొలఁగించి, కొందఱు ప్రముఖులు తమ శ్రేయస్సును బురస్కరించుకొని, మొదటి

పత్రికకు ప్రతిగా, మఱియొక పత్రికను తమ వ్యవహారానుకూలముగ ముద్రింపించి ప్రచురించుటకు పూనుకొనిరి. తపాలాఫీసు యజమానత్వమునకు క్రొత్తగ వచ్చినవానిని వీరు ప్రోత్సాహపఱచుటకు నిశ్చయించుకొనిరి. ఇదియంతయు బెంజమిను పనిలోఁ ప్రవేశించిన రెండవసంవత్సరమున జరిగెను. ఈవార్తాపత్రికకు తనను సంపాదకునిగ నియోగించెద రని నితనియన్న యువ్విళ్లూరుచుండి తుదకు విఫలమనోరథుఁడై "బోస్టను గెజెటు" అను పేరుతో, నూతనముగ వార్తాపత్రికను సిద్ధపఱచుటకై చాలధనమును వ్యయపఱచెనుకాని, అచ్చట తుదకు స్వల్ప కలహములు తటస్థింప దానినిగూడ విసువవలసిన వాఁడాయెను. తక్కుంగలవారు ఈపత్రికను మఱియొకనిచే నడిపింపసాగిరి. వారటులుచేయుట ద్రోహమనియెంచి, జేమ్సు తన స్నేహితులు యెంత చెప్పినను వినక, కార్పణ్య బుద్ధివహించి, యొక పత్రికా ప్రచారమునకే యెడములేని సందర్భమున మూఁడవ పత్రికను బ్రచురించుట కుద్యుక్తుఁడై, సం॥ 1721-వ ము ఆగష్టు తే 17-ది సోమవారమున, "న్యూఇంగ్లాండుకోరాన్టు" అను వార్తాపత్రిక యొక్క ప్రథమసంచికను స్వంతముగ ప్రచురముఁ జేసెను.

నూతన సీమలలోఁ బ్రచురింపఁబడు పత్రికలయందుఁ బ్రముఖమై, లోకోపకార బుద్ధిగలిగి, సాహసముతోను సరసముగాను చదువరులకు ప్రకరణములను ప్రదర్శించుచున్నందున,

'కోరాన్టు' పత్రికను నలుగురు శ్లాఘించుచుండిరి. కడమ పత్రికలేక రీతిని నుండుటచే విరసములై యంతగ శ్లాఘనీయములై యుండలేవు. "కోరాన్టు" పత్రిక లోకవార్తలను, వ్యాసములను, కట్టుకథలను, ప్రకటించుచు తాత్కాలిక వ్యవహారములను నిష్పక్షపాతముగ విమర్శించుచుండెను. ఇట్లు ధైర్య స్థైర్యములతోఁ గూడిన దగుట, నిది పురవాసులకు అనుకూల ప్రతికూల విషయములను చర్చింపునెడ వారికి క్రమముగ హర్ష రోషములను బుట్టించుచుండెను.

ఇక్కాలమంతయు మన బెంజమిను యక్షరములకూర్చుచు, వివాదాభిలాషియైనను, యే విధమైన వివాదములోను దిగక, తన పనిని చూచుకొనుచుండెను. సోదరభావ మంతఃకరణ పూర్వకము కానిదిగా, సోదరుఁడితనిని కూలివానిగఁ జూచుచు, మనస్సులు కలియసందున, మాటలనువ్యయపఱచుచు, నొక్కొక్కప్పు డితనిని గొట్టుచు వచ్చెను మరికొన్ని సమయములయందన్నదమ్ముల వివాదములను దండ్రి బరిష్కరించి బెంజమిను పక్షముఁ దీర్పు చెప్పుచుండును. ఈ దుర్భావము కలవాఁడై, తమ్ముని యభిలాషలను చదువును గుర్తెఱుఁగ లేనందున, సం॥ 16-రముల యీడురాకపూర్వమె, బెంజమిను యించుమించుగ శైలిలోను ధోరణిలోను 'అడిసను'ను పోలి వ్యాసములను వ్రాయుశక్తిగలవాఁడను సంగతి యన్న తెలిసికొనఁజాలఁడయ్యె.

పత్రికలో నొక ప్రకరణమును వ్రాయ నిశ్చయించి, బెంజమిను రహస్యముగ వ్రాసి, శాలాధికారి కార్యస్థానమున బడవేసెను. ప్రభాతానంతరమున సమావేశమైన పత్రికా లేఖకులందఱు క్రమముగ తన వ్యాసమును చూచి విమర్శించి సంతసించినందున, నతఁడును మిక్కిలి యుప్పొంగి కన్నుల నానంద బాష్పములను విడిచెను. తదనంతరమది వార్తా పత్రికయందు ముద్రిత మయ్యెను.

రాను రాను, 'కోరాన్టు' వార్తాపత్రిక మహాతుంటరియై, పాపాత్ముల కానందసంధాయియై, ధర్మాత్ముల కాగ్రహజనితయై, విచ్చలవిడిగ బోస్టను పట్టణాధికారుల చర్యలు, చట్టములు, సిద్ధాంతములు, పరువును సహితము పరిహసించినందున, నధికారులు కాలమునకు నిరీక్షించి 12 మాసము లూరకుండిరి. తుదకు వారి శాంతమును పోఁగొట్టునంతటి వ్యాసమొకటి ముద్రితమైనందున, వారు దానినిజూచి పత్రికాధిపతియైన జేమ్సు ఫ్రాంక్లినును విచారణకుఁ దెచ్చి, విమర్శనానంతరమున నతనిని కారాగృహవాసిగఁ జేసిరి. కారాగృహమునం దొకవారము వాసముచేసి, తన మూర్ఖత్వము, కుభావము నొప్పుకొని, వినయవిధేయ పూర్వకముగ నపచార క్షమాపణ పత్రికను వ్రాసి, దొరతనము వారికిఁ బంపుకొనెను. వారు కటాక్షించి, విడుదలకాజ్ఞనొసంగ, కారాగృహ విమోచనమై, ఇతను బయ

టికు వచ్చునప్పటికి నెలదినములాయెను. మఱికొన్ని యంతః కలహములచేఁ బ్రతిక తుద కంతరించెను.

తదనంతర మన్నదమ్ముల కలహమధికమైనందున, బెంజమి నన్ను నుండి విడిపోయి, సమీపముననున్న 'న్యూయార్కు' పట్టణమునకుఁ బోవుటకు ప్రయత్నించెను. తన పూర్వపు స్నేహితుఁడు "జానుకాలిన్సు" తాను పడవమీఁద బోవుటకుఁ దగిన యేర్పాటుచేసినందున, బెంజమిను కొన్ని పుస్తకముల నమ్మి, 'యాసామ్సు'తోఁ బడవచీటినిగొని ప్రయాణమైపోయెను.

ఈ ప్రయాణములో నొక వింత జఱిగెను. పడవ గడపు వారందఱు 'కాడు' చేపలను బట్టుకొని, వానిని మూఁకుడులో వేసి వేయింపసాగిరి. శాకభక్షకుఁడైన బెంజమినుకు వానివాసన సోఁకెను. అంత నతఁడు మతిచెడి, దీక్షకువ్యతిరిక్తముగ, వానిని తినుట కుద్యుక్తుఁ డయ్యెను.

ప్రయాణము చేయునాఁటికి, బెంజమిను సం॥ 18-రముల వయస్సుగలవాఁడు. మూఁడురోజులు ప్రయాణముచేసిన పిదప, న్యూయార్కు పట్టణమున కతఁడు వచ్చెను; పట్టణమం దెవరి నెఱుఁగఁడు; చేతిలో డబ్బులేదు; ఎవరినిఁ జూచుటకును తనవద్ద యోగ్యతా పత్రికలు లేవు.

7, 8 వేల జనసంఖ్య గల, న్యూయార్కు పట్టణములోఁ జూచునది వినునది యంతయు 'హాలాందు' మయమై

యుండెను. అందుచే నక్కడి ముద్రాక్షరశాలలం దాంగ్లేయుల కంతగఁ బనిలేదు. సం॥ 1723-రమున నీపట్టణమునకు బెంజమిను వచ్చునరి కక్కడ పుస్తకాలయ మనునదియే లేదు. పేరుకు మాత్ర మొక ముద్రాక్షరశాల కలదు. ఇతను శాలాధ్యక్షుని జూచుటకు వెళ్లి, తన పూర్వోత్తరములను జెప్పుకొని, తన నే పనిలోనైన నియోగింపమని వేఁడెను. సమయమున కే పనియు లేదని శాలాధికారి చెప్పి, ఫిలడల్ఫియాలో నొక ముద్రాక్షర శాలాధికారిగ నున్న తన కుమారుని కొక పనివాఁడత్యావశ్యకముగఁ గావలసి యుండునని చెప్పి, బెంజమినును బంపి వేసెను. ఇప్పటికి, సముద్రపు ప్రయాణమునందలి యుత్సాహము తీరినందున, నింటికి తిరుగు ముఖమగుటయో లేక పని నిమిత్త మన్యపట్టణమునకు బోవుటయో యను మీమాంసలో నతఁడుబై గ్రామమునకుఁ బోవుటయే యుక్తమని యెంచి, తన వస్తువులను తూపించిపడవలో వేసి తానొక పడవనెక్కి బయలు దేరెను.

ఈ పడవ శిథిలమై చినిగిపోయిన తెరచాపతో, యొక కళాసుచేగడపఁబడుచుండెను. తప్ప త్రాగి మైమఱచిన హాలాలాండావాఁ డొకఁడు బెంజమినుతో వచ్చుచుఁ బడవలోనుండి నీటిలోఁ బడగా, వాని జుట్టు పట్టుకొని పైకి లాగి బెంజమిను వానిని బడవలో వేసెను. ఇటులు గొంతదూరముపోయి,"లాం

గ్రైలెండు" దీవి యొద్దన ప్రబలముగ గాలి, వీచుచు, కెరట ములు భయంకరముగ గొట్టుకొనుచున్నందున, పడవ గుద్దు కొనునను భయము కలిగి, దానిని జాగ్రతతో గడపి, వీ రొడ్డున వచ్చి చేరిరి. సముద్రపు టొడ్డునకు కొందఱు పనుజాలు వచ్చుట వీరు చూచి, గట్టిగ కేకలువేసి వారిని వీరు పిలిచినను, కెరట ముల ధ్వనిచే, వారు వినలేదు. 'రం' సారాబుడ్డి తప్ప, పడ వలో తినుబడి పదార్థములేవియు లేనందున, వీరాకలికొనిన వారైనను, గాలి తగ్గువఱకొడ్డున గూర్చుండవలసి వచ్చెను. పడవలో నిదురపోవలెనని వీరు ప్రయత్నించిరిగాని, గాలి హో రున వీచుచు, కెరటముల తుంపరలుమీఁద పడుటవలన, రాత్రి యంతయు నిదుర లేక శ్రమతో గడిపిరి. మరుసటి దిన ముదయ మునసే గాలి తగ్గినందున, పడవను దీసి గడపుట కారంభించి, యపరాహ్ణము తిరిగిన పిదప, 'అంబాయి' యను పట్టణమును జేరిరి. ముప్పది గంటల కాలము నిద్రాహారములు లేక గాలి దెబ్బలు తిన్నందున, బెంజమిను దేహమంతయు జడలి సల సల లాడెను. ఉష్ణము వచ్చుటకు పూర్వము శీతలోదకమును విస్తారము బుచ్చుకొనిన తగ్గునని చదివిన సంగతి బెంజమిను జ్ఞప్తికిఁదెచ్చుకొని, చల్లని నీరు సంతుష్టిగ త్రాగి, విశ్రమించి, నిదురపోయి, మరుచటి దినముదయమున నుష్ణపు చిహ్నములు స్వస్థతతో లేచెను.

డెలవేరు నదీతీరముననున్న 'బర్లింగుటను' పట్టణము అంబాయి పట్టణమునుండి, యేబది మైళ్లదూరము. ఈపట్టణమునకు వెళ్లుట కుద్యుక్తుఁడై, మఱుచటి దిన ముదయ ప్రభృతి శ్రోణి పాతముగ వర్షించుచున్నను, బయలుదేరి, దినమంతయు నడిచి, సాయంత్రమునకు దారిలోనుండిన పూటకూలియింటిలో బసచేసెను; ఇన్నిదినముల కితని మనోధైర్యము చెడి, స్వగృహ మెందుకు విడిచితినని బెంజమిను విచారించెను. పరారియై వచ్చిన తన నెవరైన నిరోధింతు రనుభయము కలిగి, వ్యాకులచిత్తుఁ డయ్యెను. తానుధరించిన వస్త్రములు వర్షములోఁ దడిసి నలిగిపోయినందున, బెంజమిను కర్తవ్యాంశము తోఁపక యుండెను. వికసితముఖారవిందము, శరీరసౌష్ఠవము గలిగి, భవిష దుద్యోగార్హుఁడైనను, ప్రస్తుతము దురవస్థలోఁ జిక్కెను.

మఱునటి దినము బయలుదేరి పోయిపోయి, సాయంత్రమునకు బర్లింగుటనుకు పదిమైళ్లదూరములో బసచేసి, రెండవ దినము శనివార ముదయమున పట్టణము జేరెను. ఫిలడల్ఫియాకు పదునేడుమైళ్లు మీఁదుగ, బర్లింగుట నున్నది. నదీతీరమునకుఁ బోవలెనని వీధుల వెంబడి బెంజమిను వెళ్లెను. ఏ ముదుసలిదానివద్ద తినుటకు రొట్టెను కొనెనో, ఆమె, జీర్ణవస్త్రధారియైన బెంజమిను మహాత్ముకలవాఁడని, యెంచెను. నదీతీరమునకుఁబోయి, ప్రతిశనివారము ఫిలడల్ఫియాకు వెళ్లు

పడవ బయలుదేరి పోవుటవిని, బెంజమిను ఖిన్నుఁడై, ఏమియుఁ దోఁచక, తిరిగి యామువసలిదానివద్దకువచ్చి, జరిగిన సంగతి నామెతోఁ జెప్పెను; అతఁడుంఁ మంగళవారము వఱకు తన గృహమున బసచేయు మని యామె కోరినందున, మార్గాయాస ముచే బడలిన బెంజమినందుకు సమ్మతించెను.

ఒకనాఁడు సాయంకాలమందు; నదీతీరమున విహరించు చుండ, దైవికముగ, కాథారి మనుజుల నెక్కించుకొని ఫిలడల్ ఫియాకు బోవు పడవను బెంజమిను చూచెను. ఇతనిని తీసి కొని వెళ్లుటకు పడవవా రంగీకరించినందున, పడవలోనికి బెంజ మిను వెళ్లెను. గాలిలేనందున, వీరుపడవను నడుపవలసి వచ్చెను. ఆదివార ముదయమున, 8, 9 గంటలకు "ఫిలడల్ఫియాకు" పడవచేరెను ఇతని వద్ద కొన్ని రాగిడబ్బులు, మూఁడురూప్య ములు మాత్రముండెను. ఇతనుకూడ పడవను గడపినందున, నితని వద్ద రుసుము పుచ్చుకొనుటకు కళాసు లిష్టపడక పోయిరి. అయినను, వారిని నిర్బంధముచేసి, తన రాగిడబ్బు లన్నియు బెంజమిను వారి కిచ్చివేసెను. ''ధనము కలిగియున్న సమయ ములలోఁగాక, ధనము లేని సమయములలోనే, మనుజుఁడు తన యౌదార్యమును జూపించును. తనవద్ద కొంచెము ధన మున్నదని నితరులకు తెలియకుండుటకు కాఁబోలు వాఁడిటులు చేయును" అని బెంజమిను వ్రాసెను.

క్షుద్బాధాయుతుఁడై కడుడస్సి, నిమురలేక నీరసంచి, రేవులో బెంజమిను దిగెను. పట్టణమునకుఁ బోవుచు, రొట్టెను బట్టుకొని వచ్చు బాలు నొకనిని దారిలోఁజూచి, వానివలన రొట్టె లమ్ముఁబడు స్థలమునుగనుగొని, వెంటనేనక్కడకుఁబోయి మూఁడురొట్టెలనుగొని, వానిని తనజేబులలోఁ బెట్టుకొనుటకు వీలులేక, రెండు పొట్లములుగట్టి చంక క్రిందనుంచుకొని,మిగిలిన దానిని తినుచు, మార్కటు వీధిని బోవుచుండెను. ఇట్లు పోవుచు, రీడు ధొరగారి యింటిమీఁదుగ నతఁడు నడచుట తటస్థించెను. అప్పుడు ద్వారమువద్ద నిలుచుండిన 'కన్యకరీడు' బెంజమిను వైఖరిఁజూచి, యాశ్చర్యమొందెను. ఈమెకు సం॥ 18-రముల వయస్సు. ఈమె ముందుకు గృహిణిఫ్రాంక్లిను కాఁగలదు. కాని ఈమె చూపులను బెంజమిను గమనింపక 7000 వేల ప్రజాసంఖ్య కలిగి, ఉత్తమక్షేత్రగృహారామములతో వెలయుచున్న ఆ పట్టణమును విలోకించుచుబోయెను. వీథులన్నియుఁ దిరిగి తిరిగి, రేవునకు వచ్చి, బెంజమిను తన దారిని నిరీక్షించుచున్న ముదుసలికి, దాని కుమారునకు, శేషించిన రెండు రొట్టెల నిచ్చివేసెను.

అక్కడినుండి తిరిగి వచ్చునపుడు, మార్కటు వీధిని బెంజమిను రాఁగా, దాఁలో మతపరిషత్తునకుఁ బోవు వారిని గలిసి, వారితోఁ బోయి, సభలోఁ గూర్చుండి, నిశ్శబ్దముగ నుండు

టచే నిదురపోయెను. సభ ముగిసినతరువాత నొకఁ డతనిని లేపినందున, నతనితోఁ బెంజమిను గలిసిపోయి, యతఁడు చూపించిన పూటకూలియింటిలో బసచేసెను. పనిపాటలు లేక పదునొకండు దినములు బెంజమిను వ్యాయముఁ జేసెను.

నాల్గవ ప్రకరణము.

లండనుకు ప్రయాణము.

ఉదయమున లేచి, వస్త్రములను ధరించి, యోగ్యతా పత్రికను బట్టుకొని, ముద్రాక్షరశాలాధికారియైన, 'బ్రాడుఫర్డు'ను జూచుటకు బెంజమిను వెళ్లెను. అతఁ డితని మర్యాదచేసి, మాటలాడి, భోజనము చేయు మని నిర్బోధించెను. తదనంతర మతఁడు, తనశాలలో బనిఁజేయువాఁ డప్పటి కనావశ్యకమని జెప్పి, 'కీమరు' అను నతఁడు నూతనముగ ముద్రాక్షరశాలను స్థాపించినందున, నతనికిఁ బనివాండ్రు గావలసియుండు నని నుడివి, యతఁడు గూడ జరుగురు లేదనిన పక్షమున, తాను బెంజమినుకు బనియిచ్చి, చిన్నచిన్న పనులలో నప్పుడప్పుడు నియోగించుట కిష్టపడెను.

కాలాతీతము కానీయక, వెంటనే కీమరును జూచుటకు బెంజమిను వెళ్లెను. ప్రాఁతగిలి శిథిలమైన అచ్చుయంత్రమువద్ద, నఱిగిపోయిన యక్షరపూసలతోఁ బనిని జేయుచున్న 'కీమరు'ను కచ్చేరిగదిలో బెంజమిను దర్శించెను. వచ్చిన వానినిజూచి, కీమరు కొన్ని ప్రశ్నలువేసి, బెంజమినుయొక్క పనిసేర్పును పరిశోధించి, తనకు జరుగురు లేదని చెప్పి యతనిని బంపివేసెను.

బెంజమిను చాలదినములవఱకు బ్రాడుఫర్డు గృహములో బస చేసి, కొంచెము కొంచెము పనిఁజేయుచు వచ్చెను. తుదకు బెంజమినుకు కీమరు కబురుపంపి పిలిపించి, పనిలో నియోగించెను. నూతనముగ ముద్రించుట కుపయుక్తములగు సామగ్రులను దెప్పించినందున, చిన్నపుస్తకములను ముద్రింపించి, కీమరు వానిని బ్రచురించుచుండెను. తనకు ప్రతికక్షిలోఁ జేరిన 'బ్రాడుఫర్డు' గృహములో బెంజమిను బసచేయుటకు సమ్మతింపక, కీమ రితనిని రీడుధొరగారింటికి తీసికొనిపోయి,యక్కడ బసయేర్పాటు చేసెను. ఆనాఁడాది వారమున నితను రొట్టెను దినుచు వీథివెంబడిని బోవుచుండ, గుమ్మములోనిలబడి, బెంజమినుయొక్క వికారమైఖరినిజూచి యాశ్చర్యమును బొందిన 'కన్యకరీడు' యొక్క తండ్రియే యీరీడు ధొరగారు.

దినదినప్రవర్ధమానముగ, మంచి వేతనములను బెంజమిను సంపాదించుచు, తగుపాటి స్నేహితులతో సాయంసమయముల గ్రీడించుచు, తనయన్నగారి నిరంకుశాధికారముచే బోస్టను పట్టణము దనస్వామ్యము కలవాఁడై, తన పూర్వపు స్నేహితుఁడు, జానుకాలిన్సుతోఁ దప్ప, తదితరులతో నుత్తరప్రత్యుత్తరములు లేక యుండెను.

కొంతకాలమునకు స్వగృహమునుండి క్షేమవార్త వచ్చెను. బెంజమిను చెల్లెలు, బోస్టను డెలవేరు పట్టణముల మధ్యస్థముగ

తిరుగు సామాను పడవనాయకుఁడైన, 'రాబర్టు హోమ్సు'ను వివాహ మాడినటులు దెలిసెను. ఫిలడల్ఫియాకు 40 మైళ్లు క్రిందుగనుండు పట్టణములోఁ గాపురము జేయుటచే, పరారి యైన బావమఱంది ఫిలడల్ఫియాలోనున్న సంగతిదెలిసి, బెంజ మినుకు హోమ్సు జాబువ్రాసెను. అందులో తలిదండ్రు లితని విషయమై దుఃఖాక్రాంతులై యుండిరనియు, నితనిని వారి యొద్దకు వెళ్లుమనియు, వెళ్లి వారిని సంతోషపఱచుట ఇతనికి శ్రేయోదాయకమనియు వ్రాయఁబడియుండెను. బోస్టను పట్టణమును విడుచుటకుఁగారణము విరివిగవ్రాసి, తాను ఫిలడల్ ఫియాలోనుండుటకు నిశ్చయించినట్లు, బెంజమిను తన బావ మఱందికిఁ దెలియజేసెను.

ఈ యుత్తరము బెంజమినుకు లాభకర మాయెను. దీనిని హోమ్సుచదువుచున్న సమయమున,'పెన్సిలువానియా' పర గణాగవర్నరు 'సర్ విల్లియంకీతు,' తన వద్దనుండినందున, బావ మఱంది వ్రాసిన నిర్దుష్టశైలిగల లేఖను గవర్నరుకుఁ జూపించెను. వీరిద్దరా లేఖను జూచి సంతోషించి, యామాదిరి నితరులు వ్రాయ లేరనియు, 'బ్రాడుఫరు' డజ్ఞానావృతుఁడనియు, కీమరు మూఢుఁడు దొంగయనియు, తమలోఁ దాము బలుకుకొనిరి. బెంజమినును బ్రోత్సాహముఁ జేయవలెనని యెంచి, ఫిలడల్ ఫియాలోనతనిచేస్వంతముగ ముద్రాక్షరశాలను స్థాపింపఁజేయు

టకుఁ దగిన సన్నాహముఁ జేయ వారిరువురు యత్నించిరి. ఇందుచే, హెూమ్సు బావమఱఁదికి వెంటనే ప్రత్యుత్తరము వ్రాయలేకపోయెను. కొన్నిమాసములు గడిచినపిదప, బావ మఱఁదు లిరువురు గలిసికొనిరి.

ఒకరోజున, బెంజమిను యజమానితోఁ గలిసి శాలలోఁ బనిచేయుచున్న సమయమున, యిద్దరు పెద్దమనుష్యులు అచ్చాఫీసులోనికిరాఁగా, వచ్చిన వారిలో నొకఁడు గవర్నరుకీతు, రెండవవాఁడు 'కర్నలుఫ్రెంచి' గా, వీరినిగురిచి తెలిసికొని, తన నిమిత్తము వచ్చినవారని గ్రహించుకొని, మేడదిగివచ్చి, వారిని కీమరు మర్యాదచేసెను. కొంతవఱకు కూర్చొని, గవర్నరు ఎవరు ఫ్రాంక్లినో కీమరువలన తెలిసికొని, బెంజమినుతో మర్యాదగ మాటలాడి, యతనిని స్తోత్రముచేసెను. అంత కాలమువఱకు తనను బెంజమిను చూడనందుకు నిష్ఠురింపుచుఁ, యొక విరామస్థలముఁ కితని రమ్మనుమనిచెప్పి, కర్నలు ఫ్రెంచితో గవర్నరులేచి వెళ్లెను. ఫ్రాంక్లిను, కీమరు, లుభయు లాశ్చర్య మగ్నులయిరి. కోరిన ప్రకారము వారిని దర్శించుటకు బెంజమిను వెళ్లెను. వారితనితో కొంతవఱకు మాటలాడి, తుద కితని సేవ్యాపారమునందు నియోగించుట యని యోచించిరి. తండ్రి సహాయముచే బెంజమిను స్వాంత ముగ నొక ముద్రాక్షరశాలను స్థాపించుట, గవర్నరంగులకుఁ

దగిన సహాయము జేయుట, గవర్నరు వ్రాసియిచ్చిన శిఫారసు ఉత్తరమును బట్టుకొని తండ్రియొద్దకు బెంజమిను వెళ్లుటయు మొదలగు సంగతులను వీరుమాటలాడిరి. ఈ సంగతులను రెండవవానికి తెలియనీయక, యథాప్రకారము కీమరు యొద్దనే బెంజమిను పనిజేయుచు, సాధ్యమయినంత వేగముగ బోస్టనుపట్టణమునకు వెళ్లవలసినదని వీరు నిర్ణయించిరి. అప్పు డప్పుడు గవర్నరు తన గృహమునకు బెంజమినును భోజనము నకు బిలుచుచుండెను.

సం॥ 1724-రము యేప్రిల్ నెలాఖరున నొక పడవవచ్చి నందున, బెంజమిను దానిమీఁద బయలుదేరి వెళ్లెను. తలిదండ్రు లను జూచివచ్చెద నని నలుగురితోఁ జెప్పెను. రెండువారములు తుపానులో ప్రయాణముచేసి, బోస్టను పట్టణముచేరెను. అన్న యైన జేమ్సుకు తప్ప, మిగిలిన వారికి సంతోషము కలుగు నట్లులు బెంజమిను స్వగృహముఁ జొచ్చెను.

పెద్దలువానియూ పరగణాలోని విశేషములను బెంజమిను వలనవిని, ఇతని పూర్వపు స్నేహితుఁడు కాలిన్సు తపాలాఫీసు లోని పనిని విడిచిపెట్టి, వెంటనే తన సామానును పడవలో వేయించి, నాటున వాఁడు బయలుదేరి వెళ్లెను.

శిఫారసు త్తరమును జదివి, యేమియుఁ జెప్పక, తండ్రి యూరకుండెను. ఇంతలో, హోమ్సువచ్చి, గవర్నరునుగుఱించి

తెలిసిన సంగతులను మామగారితోఁ జెప్పెను. సం|| 18-రములు వయస్సుగలిగి, యుక్తాయుక్త విచక్షణ తెలియని బెంజిమినును స్వతంత్రముగ వ్యాపారమునందు ప్రవేశ పెట్టింపుమని వ్రాసినందుకు, గవర్నరంత తెలివికలవాఁడుగ కనపడఁడని తండ్రి పలికెను. అల్లుఁడెంత దూరము భావమిందు విషయమై నొక్కి చెప్పినను, జోషయా ఫ్రాంక్లిను చెవి నొగ్గలేదు. కుమారుని యోగ్యతను గవర్నరు శ్లాఘించినందుకు, తండ్రి సంతసించెను. సం|| 21-రము వఱకు ఫిలడల్ఫియాలోఁ బనిచేసి, కొంతధనమును గూడ బెట్టినపిదప, కొఱత పడినసొమ్మును దా నిచ్చుట కంగీకరించి, తదనంతరము కుమారుఁ డచ్చుయంత్రమును కొని స్వతంత్రముగ జీవింపవచ్చునని, తండ్రి సలహా యిచ్చెను. కుమారుని విషయమై గవర్నరు స్తోత్రముగ వ్రాసినందుకు మన్నించి, వానిసలహా ప్రకారము నడచుట కప్పటి కవకాశము లేదని క్షమాపణ పూర్వకముగ వానికి తండ్రి జాబు వ్రాసి పంపెను.

ఈ సమయములో నొక ముచ్చటజరిగెను. ఆముచ్చటను, సం|| 60-రముల వయస్సున బెంజమినును, కాటను మేధరుగారి కుమారుని జాబువ్రాసి పంపెను, "సం|| 1724-రప్రారంభమున, నేను మీతండ్రిగారి నాఖరుపర్యాయము సూచితిని. ఆ సమయమున నేను పెన్సిలువానియాకు మొదటిమారు వెళ్లి

వచ్చితిని. వారునన్ను మర్యాదఁజేసిరి. వారి పుస్తక భాండాగార ముండిన గదిలో మేము కొంతవఱకు మాటలాడితిమి. నన్నంపకము పెట్టుటకు వారు నాతోవచ్చునపుడు, నేను వారితో మాటలాడుచుంటిని. మాటలసందడిని, దారిలోనున్న దూలమును నేను చూడనందున, వారు 'శిరస్సువంచు, వంచు మని' ప్రక్కనుండి నాతోఁజెప్పిరిగాని, నాశిరస్సు దూలముఁదాఁకి దెబ్బతినువఱకు, నేను వారిమాటనుగ్రహింపలేకపోతిని సమయోచితముగ బుద్ధిని గఱపువారుగాని, 'నీవుబాలుఁడవు, ఈప్రపంచములో శిరస్సువంచుకొని,నీవు తిరిగిన,ననేకములుగ దెబ్బలు తినవ,ని నాతోవారు చెప్పిరి. ఈసలహా నాశిరస్సున నాటినందున, నేను బాగుపడితిని. శిరస్సు లెత్తుకొని, తమకు శృంగ భంగము జరిగి, విపత్తుల ననుభవించువారిని చూచి నపుడు, నాజ్ఞప్తికిసలహావచ్చుచుండె'నని బెంజమిను వ్రాసెను.

తలిదండ్రుల దీవనలుపొంది, జ్ఞాపకార్థమై వారిచ్చినవస్తువులను బట్టుకొని, వారిసెలవుగైకొని, బెంజమినుపడవనెక్కెను. ఆపడవ 'న్యూపోర్టు' పట్టణమునకు వచ్చెను. అక్కడ బెంజమిను పడవదిగి, తనయన్న 'జాను'ను జూచుటకు వెళ్లెను. అన్నదమ్ములుకలిసికొని, పరస్పరాహ్లాదముతోఁగొంతమాటలాడిరి. 6, 7-సంవత్సరములకు బూర్వము వీరిరువురు దండ్రికిఁ బనిలో సహాకారులైయుండిరి. ఇట్లు, న్యూపోర్టులో కొంతకాల

ముండుటవలన, బెంజమిను ముందుకు నష్టమును బొందవలసి వచ్చెను. పెన్సిలువానియాలో, 6,7 కాసులు ఋణముక్రింద నియ్య వలసిన వానియొద్ద నాసొమ్మును బుచ్చుకొనవలసిన దని, తన యన్న స్నేహితుఁడు 'వెర్నను' అనువాఁడు బెంజమినుకు త్తర మిచ్చెను. తానుదిరిగి వ్రాయువఱకు వసూలుచేసిన సొమ్మును బెంజమినునే జాగ్రత్తచేయుమని వెర్నను చెప్పెను. ఈ పనిని జేయుటకు బెంజమి నొప్పుకొనెను

'న్యూపోర్టు' పట్టణము వదిలి 'న్యూయార్కు'కు వచ్చునప్పటికి, బెంజమినుతోఁ గలిసి ఫిలడల్ఫియాకు బోవుట కితని స్నేహితుఁడు, కాలిన్సు ఎదురు చూచుచుండెను. గృహము నుండి వెలువడివచ్చినది మొద లతని నడవడి చెడినదని స్నేహితునివలన వినినందు కెంతయు బెంజమినువిచారించెను. సోమరియై, కాలిన్సు త్రాగుబోతాయెను. ఇతను న్యూయార్కులోఁ జేసిన ఋణములనుదీర్చుటయేగాక, ప్రయాణములోనితని కర్చులకుఁగావలసినసొమ్మును బెంజమిను పెట్టెను. ఇందులకు, బెంజమిను ముందుకు విచారింపవలసివచ్చెను. బెంజమిను తలఁచుకొనదగియు, యతనికి భీతికర మగునదియు నగుసంగతి యొకటి న్యూయార్కుపట్టణములో జరిగెను.

నూతన సీమలలో నుండువారికి పుస్తకాపేక్ష, యన్యోన్యానురాగమునాపాదించునవితలంపవచ్చును. ఆకాలమునందు

పుస్తకములు విశేషము వెలగలవి, సర్వజనోపయోగముగల పుస్తకభాండాగారములు లేవు; గృహస్థులు తగుమాత్రము స్వోపయోగమునకు వానిని సంపాదించుటకలదు, మతగ్రంథములను దప్ప, తదితరగ్రంథములను పఠనఁజేయువారు లేరు. బెంజమిను యొక్క చిన్నతనమునందే, గ్రంథపారాయణచేయువాఁడనినను, యోఁబదిసంపుటములను సంపాదించినవాఁడనినను, అట్టివానిని గౌరవముగ నితరు లెన్నుటకలఁ. మొదటినుండి, పాండిత్యమును నూతన సీమలవాసు లెట్లు కాంచుచుండిరి.

సం॥ 1724-వ మున 'విల్లియంబర్నెటు' అను నతఁడు న్యూయార్కుపట్టణమున గవర్నరుగనుండెను. 'పఠనమందు, తరువాత నాలోచనఁ జేయువాఁడీగవర్నరు. నూతన సీమలలోని యధికారులలోఁ జిరుకలహములాడి, గవర్నరుతనమంచిప్రాయమంతయుఁ బోఁగొట్టుకొనెను, స్థాపింపఁబడినపుస్తకభాండాగారములలో మంచి దొకటి గవర్నరుకు గలదు. పుస్తకములనిన, వానిని జదువువారనిన, నితనికిఁ బ్రాణము. బోస్టనునుండి వచ్చుప్రయాణికులలో నొకఁడు కొన్ని సంపుటములుగలవాఁడని నతఁడుపడవలోనుండెనని, పడవయధికారివలన గవర్నరు వినెను. అతనిని తనయొద్దకు తీసికొనిరమ్మను మని పడవయధికారితో గవర్నరు చెప్పెను. "నేను గవర్నరును జూచుటకు వెళ్లితిని. కాలిన్సు త్రాగి తెలివిలేక పడియున్నందున నాతో వానిని తీసె

కొని వెళ్లుటకు వీలులేక పోయెను. గవర్నరు నన్ను మర్యాద చేసి, తన పుస్తకములన్నియు నాకు జూపించెను. కొంతవఱకు పుస్తకములు, గ్రంథకర్తలనుగుఱించి మేము ముచ్చటించితిమి. నన్ను గౌరవించి, నాతో మాటలాడిన వారిలో నితఁడు రెండవ గవర్నరు. ఇట్టిసన్మానము నావంటి దీనుల కెంతమనోల్లాసముగ నుండును?" నని యితఁడు వ్రాసెను.

బెంజమిను, కాలిన్సు, లిరువురు బయలుదేరి ఫిలడల్ఫియాకు పోయిరి. వెర్ననుకు రావలసిన సొమ్మును మార్గములో బెంజమిను వసూలుచేసెను. కాలిన్సు, దుర్మార్గి కల్లుదారుఁడైనందున, నతని నిమిత్తము కొంతయు తనవిషయమున కొంతయు ఈ ధనములోనుండి బెంజమిను వ్యయపఱుపవలసి వచ్చెను.

ఈకాలమందు, డెలవేరు నదిమీఁద ప్రయాణముఁ జేయు నపుడు జరిగిన విశేషమును, మరి సం॥ 55-రములయిన పిదప, శాస్త్రజ్ఞుఁడైన 'ప్రీస్టి' తో బెంజమిను చెప్పెను. దీనిని 'ప్రపంచమునందలి యన్నియవస్థలు తద్ధర్మానుసారముగ నోడుదొడుకులు గలవి మనుజులు ప్రస్తుతావస్థసంబంధ దుఃఖము లనుభవించుచు తాము కోరు అవస్థలలో నెట్టి శ్రమలుండునో తెలియనేరరు" అను నీతివాక్యమును ముచ్చటించు సందర్భమున చెప్పెను.

"డెలవేరు నదిమీఁద దిగువగ వెల్లుచున్న నొకపడవలో నేను పోవుచుంటిని. గాలిలేనందున పడవను గట్టివేయవలసి వచ్చెను. పడవమీఁద నెండవిప్పులు కురియుచుండెను. అందు లోని వారినెవరిని నేనెఱుఁగను. పడవలో నుండుటకుగష్టముగ నుండెను. ఒడ్డునసేదో పచ్చికబయలుకలె నొకటి నాఁకు గన బడెను. దాని మధ్య నొక వృక్షమునుజూచితిని. పడవ నడచు వఱకు, చెట్టునీడకుఁబోయి పుస్తకముసు జదువుకొనవలె నని కోరి, పడవయధికారి నడిగితిని. వాఁడు సమ్మతించినందున, నే నొడ్డున చేర్పఁబడితిని. ఈ ప్రదేశము చాలభాగము చిత్తడి నేల యగుటవలన, మోకాలుబంటి బురదలో దిగఁబడి, కష్ట ముతోఁ జెట్టుచేరితిని. ఇక్కడ నైదునిమిషముల కాలమైన వ్యయము కాకమునుపే, వందలకొలఁది దోమలువచ్చి, నా కాళ్లు, చేతులు, ముఖమును గఱచివేసినవి అక్కడినుండితిరిగి, యొడ్డునకువచ్చి, తెప్పమీఁద దాఁటి, పడవలోనికిఁ బోతిని. ఎండబాధ భరింపవలసివచ్చెను. ఇతరుల పరిహాసమునకుఁ బాల యితిని. సంసారములోఁ దీవింబోలిన విషయము లనేకములు నాకు దృగ్గోచరము లయినవి"

తండ్రి వ్రాసియిచ్చిన యుత్తరమును బెంజమిను గవర్నరు కీతునకు కనపఱచెను. పట్టినపట్టు విడువక, బెంజమినును పని లోఁ బ్రవేశపెట్టుటకు గవర్న రుపగమించెను. "నీతండ్రి వివే

కముగ నడచ లేదు. అతని సలహా బాగులేదు. మనుజులలోఁ జాల వ్యత్యాసముగలదు. ఈమనుష్యుఁడు విచక్షణరాదు. యోగ్యులగు పురుషులు విచక్షణ లేక యుండరు. నిన్ను పనిలోఁ బెట్టుట కతని కిష్టములేదు గనుక నేనట్లు చేసెదను. ఇంగ్లాండునుండి తెప్పింప వలసిన వస్తువులను పట్టీ వ్రాసియిమ్ము. నేను వానిని తెప్పించి నీకిచ్చెదను. నీకు డబ్బుకలిగినపుడు, ఆఋణమును దీర్పవచ్చును. ఈ గ్రామములోఁ దెలివిగల ముద్రకుఁ డొకఁడుండవలయును. అదితప్పదు. నీవాపనిని బాగుగ నెరవేర్చెదవని నా నమ్మకము" అని గవర్నరు చెప్పెను. ఈ మాటలనువిశ్వసించి, యుత్సహించి, కావలసినవస్తువులను నూరుకాసులు విలువగునటులు పట్టీవ్రాసి బెంజమినుగవర్నరు చేతికిచ్చెను. ఈ జాబితాను గవర్నరు పుచ్చుకొని, బెంజమినును స్వయముగ సింగ్లాండు వెళ్లి కావలసినవస్తువుల నెంచుకొని వానిని కొనుట మంచిదని యతనితోఁ జెప్పెను. "ఇంతియకాదు. ఒకపర్యాయము నీ వక్కడికి వెళ్లిన, నలుగురు ముద్రాక్షర శాలాధికారులతోను, పుస్తకముల దుకాణదారులతోను సహవాసముఁజేయుటకు నీ కవకాశము గలుగును" అని గవర్నరు చెప్పినమాటను బెంజమినువిని, పరమ సంతోషమును లోలోపునఁబొంది, వెంటనే సమ్మతించి నందున, "నీ సమ్మతము బాగుగనున్నది. వెంటనే ప్రయాణ మగుము, ఓడకప్తాను 'ఆనిస్సు'తోఁగలిసి, వెళ్లుమని" గవర్నరు నుడి

వెను. ఈయోడ ప్రతిరేవును దాఁకుచు సంవత్సరమున కొక పర్యాయము, ఫిలడల్ఫియానుండి బయలుదేరి లండను పట్టణమునకుఁ బోవుట వాడుకయై యున్నది.

ఓడ బయలుదేరుటకు కొన్ని నెలలు కాలమున్నందున బెంజమిను వెరిబాగులవాఁడైన గవర్నరుకు పనులుచేయుచు, తమయుభయులకు జరిగినవిామాంస యెవరికిని చెప్పకకాలము గడుపుచుండెను. అంతుచేత, ఆ గవర్నరు డాంబికములు, యప్రామాణికములు, వ్యర్థములైన మాటలను జెప్పిజనరంజకమును గోరువాఁడని, బెంజమినుతోఁ జెప్పుట కవకాశ మెవరికిని గలుగలేదు. అతని మాటలను నిండుగ విశ్వసించి, సుఖముగ నాగామిచింతతో ననేక నెలలు గడిపెను. ఓడకు నిరీక్షించుచు, ఏ మాసముల నీ చింతతో గడిపెనో, యామాసము లీయనకు సంతోషాస్పదము లయినవి యని బెంజమినుకుఁ దోఁచెను. ఆశానుకూలసుహృదై స్వేచ్ఛయాపనోపేతుఁడై, స్వమోహాంగీకారమోహినీలాలిత నిర్భరచేతస్కుండై, కాలమును బనులలో నెమ్మదిగ నడిపి, దినములు పండుగలవలె బెంజమిను వెళ్లబుచ్చెను.

ఎంత నెమ్మదిగఁ గాలమును వెళ్లబుచ్చుట కభిలషించినను, మధ్యమధ్య గొన్ని యవాంతరములు వచ్చుచుండును. జాను కాలిన్సు, సోమరియై, పనిపాటలు చేయక, బెంజమిను బసలోఁ

జేరి, వాని డబ్బును బుచ్చుకొనుచు, పనిలోఁ బ్రవేశించి ఋణ
మును దీర్చెద నని చెప్పుచు, శరీరముపైని స్మారకము పోవు
నటులు దప్పత్రాగుచుండెను. ఒకనాఁడు, వీరిరువురును, మరి
కొందఱును గలిసి విహారార్థముపడవ నెక్కి నదిమీఁదఁ బ్రయాణ
మయిరి. వారొండొండపడవను గడపుచుండిరి. అపుడు కాలిన్సు
పడవగడపవలసివచ్చెను. అతను పడవను గడప నని మూర్ఖిం
చెను. అందుపైని స్నేహితు లిరువురుగలహించిపోట్లాడినందున,
నీఁత నేర్చినవాఁడని తెలిసి, బెంజమి నితనిని నీటిలోనికిఁ బడఁ
ద్రోసి, కడమవారితోఁ బడవను గడపుకొని పోయెను. ఈఁదు
కొని పడవదగ్గఱకుకాలిన్సు వచ్చినను, పడవనుగడపుట కిష్టపడిన
లోఁకి రానిచ్చెద నని వీరు చెప్ప, వాఁడుగడప నని బసులు
చెప్పినందున, పడవను దోసికొని దూరముగ వీరు వెళ్లిపోయిరి.
కాలిన్సు మండి పడెను. ఈఁదుటచే బడలినవానిని కరుణించి,
పడవలోనికి వారు లాగుకొనిరి. అనంతర మందఱు గట్టు జేరి,
స్వగృహములకు వెళ్లిరి. తరువాత స్నేహితు లిరువురు సఖ్య
తగ నుండలేదు.

ఎక్కడ నున్నను, బెంజమినునుబోలిన సాధువు లితరులను
స్నేహముఁ జేసికొనకయుండరు. ఇప్పుడితనికి మువ్వురుస్నేహి
తులుగలరు; ఇతనివలె, సంసారపక్షముగ నున్న వారు. కొంచెము
నడవడిలో భేదమున్నను, గ్రంథావలోకనాసక్తి వీరిని దగ్గఱకుఁ

జేర్చెను. ఆస్పోర్ను, రాల్ఫు, బెంజమిను, వీరుముగ్గురు పద్య కావ్యములయం దభిరుచికలవారు. కనుకనే, చాటుపద్య ములను వీరు చెప్పుచువచ్చిరి. "ఆదివారములనాఁడు, విహా రార్థ మేటిగట్టునఁబోవుచు, మేమొకరికొకరు చదువుచు, చది వినదానిని విమర్శించుచుంటిమి" అని బెంజమిను వ్రాసెను

ఈ కాలములోనె, బెంజమిను కన్యకరీడుల కన్యో న్యాను రాగము బలసెను. ఆరోజులలో, కన్యకను తన కనురాగాస్పదుఁ డైన పురుషుని వివాహమాడనీయక, పరునకిచ్చు స్వాతం త్ర్యము తండ్రికి గల దైనను, దీనినంతగఁ దండ్రులు పాటించు చుండ లేదు. బెంజమిను లండనుకు బయలుదేరి వెళ్లుటకు రెండు నెలలుపూర్వమే, జానురీడులో కాంతరగతుఁడయ్యెను. ముందుకు తాను ముద్రాశాలాధ్యక్షుఁడు కాగలనని 'గృహిణిరీడు' తోఁ జెప్పి, తన కామెకూఁతురునందుగల ప్రేమను బెంజమిను సూచించెను. ఆమె, బుద్ధిమంతురాలుగాన, నితనిమాటలను విని, సంబంధమున కొప్పుకొని, వధూవరులు 19 సంవత్సరములు పూర్తిగ నిండలేనివా రగుటవలనను, ఇతను ప్రయా ణోన్ముఖుఁడై యుండుటవలనను నాసమయము మంచిదికాదని చెప్పెను. అందువలన, లండనుకువెళ్లి, తిరిగివచ్చి, పని లోనిలు కడను బొందువఱకు బెంజమిను నిరీక్షింపవలసి వచ్చెను. 'తల్లి రీడు'తో నిట్టులు నిర్ణయించుకొని, బెంజమిను 'కన్యకరీడు'

లు మాటలాడునపుడు, తమయన్యోన్యానురాగము లొకరి కొకరు వెల్లడిచేసికొని, బద్ధులైరి.

ఇంతలో గ్రీష్మము గడచెను శరదృతువు అంత్యము గావచ్చెను. లండనుకుఁబోవు యోడ సిద్ధముగ నుండెను. అది బయలుదేరు రోజు సమీపించెను. ఆశఁజూపుచు, లండనులో నున్న తన స్నేహితులకు యోగ్యతా పత్రికల నిచ్చెదనని చెప్పుచు, ప్రతిరోజున తనయింటికి రమ్మనుచు, బెంజమినును గవర్నరు త్రిప్పుచుండెను. బయలుదేరు రోజునకూడ యోగ్యతా పత్రికల నియ్యక, 'న్యూకాసెలు' పట్టణపు రేవుకు వమ్ము సరికి పనిమీఁద తానక్కడికివచ్చి యోగ్యతాపత్రికలనిచ్చెదనని చెప్పి, బెంజమినును గవర్నరు పంపివేసెను. బెంజమిను పడవ నెక్కెను. లంగరెత్తిరి. ఓడనడవసాగెను. అందులో జేమ్సు రాల్ఫు', బెంజమినుకు ప్రత్యక్షమయ్యెను. భార్యాపుత్రాదుల విడనాడి, కీర్తిసంపదలను బొందుటకు లండనుకు రాల్ఫు పోవు చుండెను.

ఓడ న్యూకాసిలు రేవులో లంగరు దించెను. గవర్నరును దర్శించుటకు బెంజమిను వెళ్లెనుగాని, వాని దర్శనము కాలేదు. అతని కార్యదర్శి వచ్చి, పనితొందరలో నుండుటచే గవర్నరును జూచుటకు బెంజమినుకు వీలుపడ దనియు, ఇతనికి కావలసిన యోగ్యతాపత్రికలను వెనుక నుండి గవర్నరు పంపునని యుఁ జెప్పి

నందున చేయుట కేమియు తోఁచలేదుగాని, మనస్సులో అపనమ్మకము మాత్రము బెంజమినుకుఁ బుట్టలేదు. బెంజమిను యోడలోనికి వచ్చిచేరెను. అంతలోనే, గవర్నరుపంపిన యుత్తరములను బట్టుకొని, తిట్టుమీఁదికి కర్నలు ఫ్రెంచివచ్చెను. వానిని కప్తానుకు ఫ్రెంచివచ్చి వేసెను. తనయుత్తరములనియ్యవలసినదని కప్తానును బెంజమినడుగ, ఇంగ్లాండు వెళ్లులోపున నుత్తరములను సంచిలోనుంచి తీసికొనవచ్చునని కప్తానుచెప్పెను.

నవంబరు తే 10 ది నాఁడు, యోడ సముద్రముమీఁద బోవుచుండెను. చాల కష్టదినములు యాత్రకుఁ బట్టియుండెను. సంచివిప్పి యుత్తరములఁ జూడఁగ, నందులోఁ గొన్నియుత్తరములపైని బెంజమిను విలాసము వ్రాయఁబడియుండెను. వానిలో నొకటి, రాజుగారి ముద్రాశాలాధ్యక్షునకు, మరియొకటి పుస్తకముల దుకాణదారునకు, చిరునామా వ్రాయఁబడియుండెను. ఇవి తనవియే యని బెంజమిను తలంచెను.

. డిశంబరు తే 24 ది నాఁటికి, లండనుపట్టణపు రేవులో నోడ లంగరు వేసెను. ఉత్తరమును పట్టుకొని, వెంటనే బెంజమిను దుకాణదారునియొద్దకు వెళ్లి, గవర్నరు కీతు వ్రాసిపంపిన లేఖను, వానిచేతిలోఁ బెట్టెను. గవర్నరు కీతు పేరువినినతోడనే, "అతనెవరో నేనెఱుఁగనే" అని దుకాణదారుఁడు చెప్పి, యుత్తరమును విప్పి చదువుకొని, "ఇది, 'రిడిల్సు' డనుఅనువాఁడు వ్రాసిన

యుత్తరము. వీఁడు దుర్మార్గుఁడని కొద్దిరోజులక్రిందట నేను విని యుంటిని వీనితో నాకేమిపని? వీని యుత్తరములను జూచుట యేల?" అని కోపగించి, యుత్తరము పారవైచి, తనఖాతాదారు నికిఁ గావలసిన వస్తువుల నిచ్చుటకు దుకాణదారుఁడు వెళ్లెను.

మిగిలిన యుత్తరములు గవర్నరు వ్రాయనటులు బెంజమినుకుఁ గోఁచెను. ఇన్నిరోజులకు గవర్నరుయొక్క సౌజన్యతను సందేహించి, యోడలోఁ బరిచయముగలిగిన "డెనుహాము" తో సకృచ్ఛముగ నీ సంగతిని బెంజమినను చెప్పెను క్షణములో సంగతిని గ్రహించి, గవర్నరు బెంజమినను విషయమై యెవరికి ను త్తరములు వ్రాసియుండఁడనియు, గవర్నరుమాట లవిశ్వస నీయము లనియు, గవర్నరుకుఁ బరపతిలేదనియు బెంజమినుతో 'డెనుహాము' చెప్పెను. మనోధైర్యము చెడినవాఁడై, డబ్బు లేదని బెంజమినను డెనుహాముతోఁ జెప్ప, "ఇక్కడి ముద్రకు లతోఁగలిసి పనిచేసిన, నీవు లాభమును బొందఁగలవు. అమెరి కాకుపోయి స్వతంత్రముగఁ బనిచేయుటకు సమర్థుఁడవగుదువు" అని డెనుహాము బెంజమినునకు సలహాయిచ్చెను.

రెట్టించిన యధైర్యమును గలిగించుటకు, రాల్ఫు లండను లోనె యుండిపోయెద నని బెంజమినుతోఁ జెప్పెను. రాల్ఫు డబ్బులేనివాఁడనియు, కాసిచ్చి సహాయముఁజేయు స్నేహి

తుఁడు తాను దప్ప మరియెవరు నతని కింగ్లాండులో చేరనియు బెంజమినుకుఁ దెలియును.

గవర్నరు చేసిన ఈ సహింపరాని పితలాటకమును గుఱించి, బెంజమిను వ్రాసిన యాక్షేపణ న్యాయముగ శ్లాఘింపఁబడి యున్నది. "అజ్ఞానులైన బీదకుఱ్ఱవాండ్రను నిర్హేతుకముగ మోసపుచ్చి వారియెడల కపటముగ ప్రవర్తించిన గవర్నరెట్టి వాఁడని యూహింపవచ్చును? అట్లుచేయుట, మొదటినుండి యతని కలవాటుగ నున్నది అందఱను సంతోషపెట్టవలె నని యభిలషించి, వారి కిచ్చుట కేమియు సొమ్ములేక, వారికి యాశ మాత్రము గవర్నరు చూపించుచుండెను. ఇంతకుతప్ప, మిగిలిన విషయములలో వివేకమును, చురుకుదనమును కలిగి, మంచి లేకరియై, ప్రజలను బాగుగ పరిపాలించువాఁడు," అని బెంజమిను వ్రాసెను.

అయిదవ ప్రకరణము.

లండనులోని యనుభవములు.

వయస్సులోనున్న బెంజమిను రాల్ఫు ఇరువురు వారమునకు మూఁడురూప్యము లద్దె నిచ్చుటకు నిర్ణయించుకొని, 'లిటిలు బ్రిటను' వీధిలో నొక బసను పుచ్చుకొనిరి. వీరొకరి నొకరు విడువలేకయుండిరి, బెంజమినుచేఁ బోషింపఁబడుచున్నందున, నితనిని విడుచుటకు రాల్ఫుకు వీలు లేకపోయెను. తనకంటె తక్కువ వాఁడైనను, స్వారస్యముగ మాటలాడువాఁడని రాల్ఫును బెంజమిను ప్రేమించుచుండెను. సం॥ 50-రములు గడిచిన పిదప, రాల్ఫును బోలిన రసికుని చూచి యెఱుఁగ నని బెంజమిను చెప్పెను. బెంజమిను నెమ్మది గలవాఁడును, మాటలలో వెనుకదీయువాఁడును. గాంభీర్యముతోఁ దనపనినిఁ జూచుకొనువాఁడును,చూచుట కింపైన వాఁడును, పెద్దపిన్న తారతమ్యముకలవాఁడై, మాటల నేర్పుగలిగి, లౌకిక వ్యాపారాభివృద్ధిని గోరువాఁడు రాల్ఫు. వీలయినచో వీరిరువురిలో, రాల్ఫె గొప్పవాఁ డగు నని వీరినిఁ జూచినవారు చెప్పియుందురు.

రాల్ఫు వద్దలేని రెండువిశేషములు బెంజమినుకు కలవు. అవి సర్వసాధారణములయినను, బెంజమిను కప్పటికి శ్రేయో దాయకము లయ్యెను. పదికాసులసొమ్ము, చేతిలోని పని— యీ రెంగును బెంజమినుకుకలవు. వారమునకు పాతికరూప్యముల సొమ్మును గలిగించు శక్తిగల పనిని బెంజమిను నేర్చియుండెను. విలంబముగాని, కష్టముగాని లేకయే, యిదివఱకే పదుగురు పనివాండ్రున్నను, 'పామరు' కంపెనీలో బెంజమినునకుఁ బని దొరికెను. అతివేగముగ నక్షరములను గూర్చుటయందు బెంజ మిను సమర్థత కలవాఁడు. పనిలోఁ బ్రవేశించుటకు రాల్ఫు చేసిన ప్రయత్నములన్నియు వృథయాయెను. అందుచే, బెంజమిను పోషితవర్గములో నతఁడుండెను. దరిదాపుగ నొక సంవత్సరము కంపెనీలో బనిచేసి, మంచివేతనములను సంపాదించి, వానిని బెంజమిను వ్యయము జేయుచుండెను.

ఇప్పుడు బెంజమిను జీవితకాలములో జరిగిన యంశ మొకటి వినఁదగి యున్నది. గత శతాబ్దములో జన సమ్మతిమై, 'వలాస్టను' చేవ్రాయఁబడిన 'ప్రకృతిమతవర్ణన' యను గ్రంథ రాజమును ముద్రించుటకు బెంజమిను అక్షరములను కూర్చు చుండెను. జీవహత్య, దొంగతనము, వ్యభిచారము—వీనిని నిషిద్ధములని ధర్మశాస్త్రములు శాసింపకపోయియుండినను వీని నుపచరించుట అకర్తవ్యమని చూపించుటయే గ్రంథకర్త

యొక్క ముఖ్యాభిప్రాయము. ఇట్టి మనోహరమైన గ్రంథము, బలవద్విరోధము లగు ప్రత్యూహాలను బెంజమినునకుఁ గలిగించెను. ఆగ్రంథమును ఖండించుచు, నిత నొక ముప్పదిరెండు పుటల పుస్తకమును వ్రాసెను. ఈ గ్రంథమును వ్రాయుట వలన, బెంజమిను గొప్పవాఁడయ్యెను. దీని ప్రతియొకటి, రణ వైద్యుఁడైన 'లయన్సు' చూచి చదివి సంతసించి, దీనికర్తను వెతకుచు వచ్చి, కని, గౌరవముగ బెంజమినును పలకరించెను. "మానుషాభిప్రాయములు బుద్ధిప్రమాద రాహిత్యము"లను గ్రంథమును లయన్సువ్రాసెను.ఇత నాకాలపు (Sceptics) సంశయాళువుల పరిచయము గలవాఁడు. "సారంగములకథ" యను గ్రంథమును వ్రాసి, "సంశయాళువుల సంఘమున" కధ్యక్షుఁడై యుండిన "డాక్టరు మాండవిలు" దర్శనము బెంజమినునకు లయన్సుచేయించెను. వైద్యుఁడు, పదార్థవిజ్ఞాన శాస్త్రవేత్తయు, గణితశాస్త్రజ్ఞుఁడు, రాజపోషిత సంఘము (Royal Society) లోనివాఁడు, సర్ఐజాకున్యూటనుకు స్నేహితుఁడును, అయిన డాక్టరు పెంబర్టనుగారి దర్శనము బెంజమినుచేసెను. సహప్రమాస వృద్ధి, దుర్బలుఁడైన న్యూటనును దర్శించుటకు బెంజమినుకు వీలులేకపోయెను. "ఆంగ్లేయ చిత్రవస్తు ప్రదర్శనశాలా" స్థాపకుఁడు, సృష్టి వైచిత్ర్యసంపాదకుఁడు (Antiquarian) నయిన, సర్ హాన్సుస్లోను గారి పరిచయ మీకాల

ములోనె బెంజమినుకుఁ గలిగెను. "ఆ స్పెస్టాసు" అను చిత్రవస్తువు నమెరికానుండి బెంజమిను తెచ్చెను. దానిని జూచుటకు స్లోనుగా రితనిబసకువచ్చి, కొంతవఱకు ముచ్చటించి,తగిన వెలనిచ్చి, దానిని బుచ్చుకొని, నితనిని తన గృహమునకుఁ దోడుకొనిపోయి, యక్కడనుండు వైచిత్ర్యములను బెంజమినుకు జూపించెను.

ప్రస్తుతముకంటె నధికముగ ధనమును గూడబెట్టవలయు ననికోరి 'పామరు' కంపెనీలో పనిమాని, 'వాట్సను'కంపెనీలోఁ బనిని బెంజమిను స్వీకరించెను. ఇందులోఁ బనిజేయువా రందఱు త్రాగుబోతులుగాన, 'ఉదకపాని' అని బెంజమినుకు మాఱుపేరిడిరి. హెచ్చరికను పుట్టించు వంచి మద్యమును త్రాగుటకంటె, నీరుత్రాగి దృఢముగనుండు బెంజమినును జూచి వా రాశ్చర్యమును బొందిరి. "నాతోఁబనిచేయువాఁ డొకఁ డుదయమున నొక పైంటు, భోజనకాలమున నొక పైంటు, తదుపరి మఱియొకటి, మధ్యాహ్న కాల భోజనము చేయునపుడొకటి, సాయంసమయమున నొకటి, పని ముగిసిన పిదప మఱియొక పైంటు—ఈ విధమున మద్యపానము చేయుట కలదు. అట్లు పుచ్చుకొననిగాని పనిజేయుటకు సామర్థ్యముండదని వాని యభిప్రాయము...ప్రతిశనివారము రాత్రి 3,4రూప్యములు సారాయి నమ్మువాని కితఁ డిచ్చుచుండెను. ఈ ఖర్చు నాకు లేదు" అని

బెంజమిను వ్రాసెను.అనేకు లితని నిజూచి మద్యపానమును విడి చిపెట్టిరి. మద్యముకన్న గంజి నీరు శ్రేష్ఠమని యాంగ్లేయులకు బెంజమిను నమ్మకము పుట్టించినందున జీవదృష్టాంతముయొక్క మహిమ యేమని జెప్పనచ్చు? మద్యపానము విసుచుటవలన, వ్యయము తగ్గుటయేకాక, బుద్ధినిర్మలముగ నుండును. "దిన మంతయు మద్యమును బుచ్చుకొనువారు, సొమ్ములేక, దుకా ణములో పరపతిని బోఁగొట్టుకొనినందున, వారికి నేను సొమ్ము నియ్యవలసి వచ్చుచుండెను" అని బెంజమిను వ్రాసెను.

ఇటు లందరిని సురాపానవిముఖులుగఁజేసి, ప్రతికూలముల కెదురుగ నడిచి, ముద్రాక్షరశాలలోని కొన్ని నిబంధనల నుప యుక్తమగునటులు మార్చెను. అక్షరములను గూర్చుటయందు హస్తలాఘవము చూపి, సతతపరిశ్రమచే యజమానికృపను సంపాదించి, క్రమ క్రమముగ హెచ్చువేతనముల కెక్కి సుగుణ గణ విరాజమానుఁడయి కొంత సంప ద్వైభవముల నందెను.

బెంజమిను ధనమునుకూడ బెట్టవలయునని గృహకృత్యము లను పోఁషిమితో నిర్వహించుచు వచ్చెను. "డ్యూకువీధి" లో నొక బసను మాటలాడి, వారమునకు సుమారు మూఁడు రూప్యము లిచ్చుట కొప్పుకొని, ముద్రాక్షరశాలకు సమీప

ముగ నుండెను. ఇంటిలో మనుజుని సహాయమావశ్యకమని యెంచి, యిల్లుగలామె తక్కువ సొమ్ముకు బసనిచ్చెను. అంత లో, వారముకొకరూపాయి యద్దెకు బసదొరుకునని తెలిసి, యక్కడికి పోవుటకు బెంజమిను యత్నించెను. ఇతనియందు గరుణగలిగి, సాయంసమయముల నితని సంభాషణములకు సంతసించి, యితను తన బసనుండి వెళ్లుట కిష్టపడక, రూపాయి యద్దెకొడంబడి, ఆమె తన బసలో బెంజమిను నుంచిపెనెను. "ఈ యద్దె నిచ్చుచు లండనులో బసచేసి యుంటి"నని బెంజ మిను వ్రాసెను. వీరిరువు రన్యోన్య మైత్రితోఁ గాలమును గడిపిరి. మాటలును, కథలునుచెప్పి, ఆమె బెంజమినుకు సంతో షమును గలిగించుచుండెను. ఆమె వయోవృద్ధు—కాలు లే నందున, సాధారణముగ నిల్లువిడిచి బయటకుఁ బోవుటలేదు. దయార్ద్రహృదయురాలు. ఆమె సాంగత్య మితనికి సంతోష మును గలిగించినందున, వీలు లేదని చెప్పక యామె పిలిచి నపుడెల్ల మాటలాడుటకు బెంజమిను వెళ్లుట కలదు.

వాట్సు ముద్రాక్షరశాలలో నితనితోఁ గలిసి పాటుపడు వారలలో 'డేవిడుహాలు' అను వానిని బెంజమను బాగుగ నెరుగును. ఇతఁడు ఫిలడల్ఫియాలోఁ జాలకాలము బెంజమి నుతో సహకారియై యుండెను. 'వై గేటు' అను మఱియొకనిని

సహిత మితఁ డెఱు గును. ఇతఁడు బాగుగఁ జదువుకొనినవాఁడు. ఇతనికిని, ఇతని స్నేహితునికిని రెండుపారములలో బెంజమిను, ఈఁత నేర్పెను. బెంజమిను మంచియీఁతగాఁడు. జలశయన, జలస్తంభన మొదలగు చమత్కారములను నేర్చియుండెను. ఒక పర్యాయము, నాలుగు మైళ్లదూర మితఁ డీఁదెను. ఇతని నేర్పునకు, యోపికకు మిగుల ముదమంది, బెంజమినునందు వైగేటు బద్ధానురాగముగలవాఁడై, యీఁతవలన పొట్టపోసి కొనుచు, యూరోపాఖండములో సంచరించి వత్తమా యని ఇతఁడు బెంజమినును సలహా యడిగెను.

అమెరికానుండి యోడలోఁ గలిసివచ్చినపుడు కలిగిన పరిచయమును బోఁగొట్టుకొననందున, బెంజమిను 'డెనుహాము' యొద్దకుఁ బోయి, యీ ప్రయాణము సంగతి వానితో ముచ్చటించెను. అతఁడు విని, ప్రయాణోన్ముఖుఁడైన బెంజమినును విముఖుని జేసెను. పెన్సిలువానియాకు వెళ్ళ నాలోచనఁజేయు మని యతనికి బోధపఱచి, తానుగూడ విశేషవస్తు సామగ్రితో బయలు దేరుచున్నానని డెనుహాము చెప్పెను. ఇతఁడు వర్తకులలో నిష్కళంకగార్హస్థ్యధర్మానుచరుఁడై, వర్తక సంఘమున కడివఱకున్న నిందను బోఁగొట్టి, క్రైస్తవ దేశముల యందు దీనికి నామ రూపములను దెచ్చిన మహనీయుఁడు. ఇతఁడింగ్లాండుకువచ్చి, బ్రిస్టలు పట్టణమునకు తన కప్పిచ్చిన వాఠి

నందఱను సమావేశముచేసి, తన ఋణముల సంగతిలో వారు రాజీనామా పడినందు కెంతయు సంతసించెను. ఆనాఁడు వారికి విందుచేసి, వారి కియ్యవలసిన సొమ్ము అసలు వృద్ధులతో నితఁడిచ్చివేసెను తా నమెరికాలో నెల్లి వ్యాపారమును సాగించుటకుగాను వస్తుసామగ్రి నింగ్లాండులోఁ గొనెను. సంవత్సరమునకేఁబది కాసులు వేతనము పుచ్చుకొని తన కార్యదర్శిగనుండుమని డెనుహాము బెంజమినును కోరెను. ఇంతకధికముగ బెంజమినుకు సొమ్ము దొరుకుచుండెను. వర్తక వ్యాపారములోఁ గొంత తేటి పారినపిదప, మరికొన్ని పనులలో బెంజమినును నియోగించుటకు వీలగునని డెనుహాము వానితోఁ జెప్పెను. డెనుహాము యొద్ద పనిచేయుట కతఁడొప్పుకొనెను.

లండను, అక్కడిజీవనము,—ఈ రెండును బెంజమినుకు కసహ్యము పుట్టించి యుండెను. ఫిలడల్ఫియాలో నిశ్చింతగ జరిపిన మాసములను అనేకపర్యాయములు జ్ఞప్తికి దెచ్చుకొని, వానిని బెంజమి నభిలషించుచుండెను. కావున ముద్రాక్షర శాలలోని పనిని విడిచి, వస్తుసామగ్రిని కట్టి యోడ కెక్కించెను. కొన్ని రోజులకుగాని యోడ బయలు దేరలేదు.

ప్రయాణమునకు ముందొక రోజున, ఘనతవహించి, కోశాధ్యక్షుఁడైన, సర్ విల్లియం విందుహాము, వర్తమానము

బంపినందున, వానిని దర్శించుటకు బెంజమిను వెళ్లెను. "నీకీత బాగుగ దెలియునని, నీవిద్దఱి కదినేర్పితి వని, నాలుగుమై ళ్లుదితివనియు వినుచున్నాను. నా కుమారులు ప్రయాణోన్ముఖులయి యున్నారు. వారు వెళ్లుటకు పూర్వమే, నీ వీ విద్యను వారికి నేర్పవలయును" అని బెంజమినును 'విం షుహాము' వేఁడుకొనెను. ఇతఁడు ప్రయాణ సన్నద్ధుఁ డైనందున, దానికి సమ్మతించుటకు వీలు లేక పోయెను. "అమెరికాకు నా ప్రయాణము సిద్ధము కాక మునుపు, నాకీ వర్తమానము వచ్చియుండిన, నేను ప్రయాణమును తలపెట్టక, ఇంగ్లాండులో నీతవిద్యపాఠశాలను బెట్టియుందు"నని బెంజమిను వ్రాసెను.

ఆఱవ ప్రకరణము.

ఫిలడల్ ఫియాకు తిరుగుదల.

కప్తాను క్లార్కుచే గడపఁబడెన 'బెస్కుషియరు' యోడలో బెంజమిను బయలు దేరెను. జులై తే 21-ది మధ్యాహ్నమున, 'గ్రేవు శెండు' యొద్ద వీరు లంగరు వేసిరి. "ఇది పాడుప్రదేశము. ఇక్కడి ప్రజలు మార్గస్థులను మోసపుచ్చుటయే పనిగాఁగల వారలు. వీరియొద్ద వస్తువులను గొని, వారు గోరిన వెలలలో సగము నిచ్చిన, ఇవియు నిజమైన వెలకు రెండింతలుండును. దైవానుగ్రహమున నిక్కడినుండి రేపు బయలుదేరుచున్నార" మని బెంజమిను వ్రాసెను. మరునాఁడు బయలుదేరి, పోర్ట్సుమతు రేవులో లంగరు వేసిరి. ఓడల గమ్యస్థానముఁ (harbour) జూచుటకు కప్తాను, డెనుహాము, ఇతని లేకరి, ముగ్గురు నోడ దిగి పట్టణములోనికి వెళ్లిరి. అనేకదినములవఱకీ యోడ 'పోర్ట్సుమతు వైటు' దీవికి మధ్యప్రదేశమున నుండెను. ఈ లోపున బెంజమిను 'వైటుదీవి' లోనికిఁ బోయి "కారిసుబ్రూకు" దుర్గము మొదలగువానిని దర్శించెను.

మరి కొన్ని రోజులవఱకు, వైటుదీవి రేవులో నోడ లంగరు వేయుచు, ఎత్తుచు, సోలాంటునదిపైఁ దేలుచు, సముద్రమునకుఁ

బోవలెనని యత్నము జేయునపుడు, 'స్మిత్ హెడు' రేవులోనికి గాలిచేఁ గొట్టఁబడెను. 'యార్ మతు' పట్టణమువద్ద కొందఱు ప్రయాణికులకుఁ గలిగిన విపత్తును బెంజమిను సాంతముగా వ్రాసెను. దీవిలోఁ గొంతసంచరించి, సాయంకాలమున యార్ మతునకు వీరురాఁగా, రేవునకుఁ బోయెడి మార్గమును దప్పి నట్లు వీరికిఁదోఁచెను. దేవమూలమున రేవు విరివియైనదో, యా కయ్యను వీరుదాఁటి కయ్యముఖద్వారమున నున్న దోనెవద్దకు వచ్చిరి. దానిపైకి దాఁటి, పట్టణములోనికిఁ బోవలె నని వీ రభి ప్రాయపడిరి.

'గడపువాఁడు లేనందున, వానిగుడిసెకు మేము వెళ్లితిమి. వాఁడు మంచమునెక్కి పరుండియుండెను. మమ్ములను దాఁటింప ననెను. అప్పుడు, దోనెను లాగి తెచ్చి, దానిని గడుపుకొని పోవుటకు నిశ్చయించి, నీటియొద్దకు మేము వచ్చితిమి. దోనె నీటికి 50 గజములు దూరమున గుంజకు గిట్టఁబడియున్నందున, దానిని మేము లాగలేక పోతిమి దానియొద్దకుఁ బోవలెనని బట్టలు తీసివేసితిని. దానిదగ్గిఱకు తీసికొనిపోవు గాతికట్టుమార్గమును దప్పినందున గుండెలు మోయ, బురదలోఁ దిగఁబడితిని. తుదకు గుంజ వద్దకు వచ్చితినిగాని, దోనె గొలుసుతో గట్టఁబడి తాళము వేయఁబడియున్నందున, చాలదిగులు పొందితిని. అన్ని విధముల దోనెను తీయవలె నని యత్నించితిగాని, ప్రయోజ

సము లేకపోయెను. తడిసి, బురదలో నొక గంటవఱకు ప్రయాస పడి, తుదకు దోనెను తీయలేక, మరలివచ్చితి"నని బెంజమిను వ్రాసెను. "మా జేబులలో డబ్బు లేదు. గాలికి అడుచుచున్నను, మేమొక గడ్డికుప్పయొద్ద నారాత్రి గడపుటకు నిశ్చయించితిమి. ఇటులు శ్రమదమలు పడుచుంటిమి. ఇంతలో మాలో నొకఁడు తన జేబులోనుండి యినుపలాడా (Horse-shoe) నుతీసి, దానితోఁ దాళమును బగులకొట్టుటకు వీలగు నని నాకుఁ జెప్పి, నాచేతికి దాని నిచ్చెను. నేను దానిని పట్టుకొని వెళ్లి, తాళమును బగులఁగొట్టి, దోనెను నీటిలో తేల్చితిని. మేమాదఱము సాంఘో షించి, దానిలో నెక్కితిమి. నేను బట్టలను వేసికొనిన పైని, దానిని మేము గడిపితిమి. పెద్దకష్టము ముందుకు రానున్నది. అప్పుడు పోటు సమయము గనుక, నంతట నీరు నిండియుండెను. వెన్నెల రాత్రియైనను, కయ్యానుండి పోవుకాలువ యేదో మాకు దెలియ లేదు. తోఁచినటుల దోనెను తిన్నగ గడిపితిమి, సగము దూరముపోవునప్పటికి, బురదలో దోనె చిక్కుపడినట్లు మాకు దోఁచెను. తెడ్డులను బురదలోనాటి, దోనెనునీటిలోనికి త్రోయ వలెనని యత్నించి, మేమొక తెడ్డును విరిచివేసితిమి. నాలుగంగు ళముసీరైన లేనందున, దోనెతో మే మొడ్డెక్కితిమి. ఏమిచేయుట కునుదోఁచక, చీకాకుపడుచుంటిమి. పాటో, పోటో మాకు తెలి యలేదు. కొంతసేపటికి, పాటుసమయ మనిగ్రహించితిమి. తెడ్లు

మునుఁగుటకు తగిన నీరైన లేదు. రాత్రియంతయు గాలి దెబ్బ తినుచు, దోనెలో నుండుట కష్టమైనను, మరుచటి దిన మదియ మున దోనెవాఁడు వచ్చినప్పుడు మేము తెల్లముఖము వేయవలసి వచ్చునని విచారించుచుంటిమి. ఒక యరగంటవఱకు గుజగుజ లాడి క్రింద మీఁదు పడితిమిగాని, కార్యము లేకపోయెను చేతులు నులుపుకొనుచు గూర్చుంటిమి. ఒడ్డున చేరుమార్గము కనఁబడ దాయెను. సముద్రపు పోటు తగ్గెను. క్రిందికి దిగిన, గొంతుక మోయు బురదలో దిగఁబడవలసి వచ్చెను అప్పుడు తెగించి, యిరుపురము బట్టలు తీసవేసి, క్రిందికి దిగి, మా మోకాళ్లతో 50 గజముల వఱకు దోనెను నెట్టుకొనివచ్చి, నీటిలో దానిని తేల్చితిమి. ఒకటే తెడ్డుండుటచే, గష్టముతో మేమొడ్డున జేరి తిమి. మాకొఱకు వచ్చిన, నాయందఱు బసలో మమ్ములకై ఎదురు చూచుచుండిరి. ఆరాత్రి మేమొడ్డున గడిపితిమి మా విహార మిటుల ముగిసె" నని బెంజమిను వ్రాసెను.

స్పిత్ హెడ్ వదలిన మూఁడువారములకు ఈ ప్రయాణికులు అట్లాంటికు మహాసముద్రమును జూచిరి ప్రయాణము దీర్ఘమై, విసుగు పుట్టించెను ఈ ప్రయాణములోనే, గతించినకాలము లోని తప్పులను స్మరణకుఁ దెచ్చుకొని, ముందుకు బాగుగ నడ చుటకై, బెంజమిను నొక నడవడిపట్టికను వ్రాసెను. తరువాత కొందఱాపట్టిక దొరకలేదనిరిగాని, ఇటీవల బెంజమిను స్వహస్త లిఖిత ప్రతి యొకటి లభించినది.

"పద్యకావ్యమును రచించువారు దానిని పఠన యోగ్యము చేయవలెననిన వ్రాయుటకు బూర్వము, దాని యాద్యంతములను బాగుగ యోచించవలెను. అటులనే, జీవిత కాలము. దానిని గడపుటకు తిన్ననిమార్గము వేయనందున, నేను చిక్కుదారులలోఁబడి, మార్గము తప్పితిని. నాగార్హస్థ్య ధర్మము మారినది గనుక, కొన్ని నిబంధలను నియామక ముల ననుసరించి, నాజీవితకాలమును జ్ఞానివలె గడపుటకు నిశ్చయించి, ఈ దిగువ నిబంధనలను వ్రాయుచున్నాను.

" (1) ఋణములను తీర్చువఱకు నేను మితముగ ధనమును వ్యయము చేయవలెను.

(2) ఎల్లపుడు సత్యమును బలుకుదును.—నేను నిర్వహించుటకు శక్తిలేనికార్యములయం దితరుల కాశకలిగించను. మనోవాక్కాయ కర్మములలో సౌజన్యతను చూపింతును.

(3) పూనినపనిని పూనికతో తుదముట్టించెదను, స్వకర్మమును విడిచిపెట్టి, ధనార్జన కితరపనులను చేయను. శ్రద్ధవహించి, యోర్పుతోఁ బనిని చేయుటయే ధనార్జనకుమార్గము.

(4) ఇతరుల దుర్గుణముల నెంచను. వారి సుగుణములనే యెంతును. ఇతరు లన్యాయముగ దుర్గుణమొకనియం దారోపించినను, సమయము చిక్కినపు డెల్లవాని సుగుణముల జెప్పుదు" నని బెంజమిను వ్రాసెను.

ఇంతటితోఁ జాలించక, నాఁడు మొదలుగా స్వాస్థ్యధర్మములను సరిగా నడుపుచున్నది లేనిది బెంజమిను పరీక్షించుకొనుచుండెను. దీని ఫలితమును ముందు జూడగలము.

ఆనాఁడట్లాంటికుమహాసముద్రము జలార్ణవమే. 'బెర్కు-షియరు' యోడలోని వారు మరియొక యోడను జూచుసరికి, 50 దినములయ్యెను. ఈయోడ స్నేహపక్షము వారిదైనందున, వారు జూచి సంతసించిరి. అది దగ్గఱకు వచ్చుట వలన, దానిలో నున్న ప్రయాణికులతో వీరు మాటలాడిరి. దానిని చూచుట వలన బెంజమినుయొక్క మనస్సు కరగెను.—"ఇది 'స్నో' అను పేరుగల యోడ. స్త్రీపురుషులేఁబదిమంది నెక్కించుకొని, 'డబ్లిను' పట్టణమునుండి 'న్యూయార్కు' కుఁ బోవుచున్నది. ఇందులోని వారందఱు తట్టుపైకి వచ్చి మమ్ములను జూచి సంతసించినట్లు నాకు గనఁబడెను. ఇట్లు దైవికముగ, మహాసముద్రముమీఁద రెండోడలు గలిసినపుడు, వానిలోని యాత్రికులెంతసంతసింతురు! వారి మనస్సులలో నెంత యుల్లాసము కలుగును! ఆ యోడలోని వారి ముఖములను జూడఁగ, సంతోషముచే నాహృదయము తపతపలాడి, యంతఃకరణపూర్వముగ బయలు . వెడలినందున, నే నానందమును పట్టలేక పోతి" నని బెంజమిను వ్రాసెను.

మరి పదియూరు దినములకు, తట్టుమీఁదనుండు వారి కానందమును గలుగఁజేయుచు, యోడయొక్క చౌకివాఁడు "భూమి, భూమి" యని యఱచెను. "అందరివలె నేను వేగముగ జూడలేకపోతిని. నానేత్రములానంద బాష్పములతో నిండెను." అని బెంజమిను వ్రాసెను మరి రెండు రోజులు గడచినపిదప, ఫిలడల్ఫియా కారుమైళ్లు దిగువగ. డెలవేరు నదిలో సాయంత్రము 8 గంటలకీ యోడలంగరు వేసెను. "విహారార్థము పడవనెక్కి, ఫిలడల్ఫియాలోని శాలువు కొందరు దైవికముగ వచ్చి, మాయోడ తట్టునెక్కి, మమ్ముల వొగ్గునుఁ గొనిపోవుటకు సమ్మతించినందున, మేము వారితోఁ బడవలోనికి దిగి, 10 గంటలకొడ్డు చేరితిమి. విసుగు పుట్టించిన శీతామహామైన సముద్రపు ప్రయాణమును సుఖప్రదముగ జేసినందు కొకరకొకరు వందనములు చేసికొని, మేమందఱము దైవకటాక్షమును గొనియాడితి"మని బెంజమిను వ్రాసెను.

పిమ్మట, ఫిలడల్ఫియావీధులలోఁ బోవుచుండఁగ, నుద్యోగమునుండి తొలగింపఁబడిన గవర్నరు కీతును బెంజమిను నాకస్మికముగ దారిలోఁ జూచెను. ప్రేతుకముగ బెంజమినును మోసపుచ్చినందుకు, సిగ్గుపడి, బెంజమినును బలుకరించక, కీతు వెళ్లిపోయెను. దరిద్రుఁడై, అలక్షితుఁడునునై, జీవనార్థము నూతన సీమలచారిత్రములను వ్రాయుచు, మరి పాతికసంవత్సరములు

ప్రపంచములో కొల్లాడి, సం॥ 80-రముల వయస్సున, లండను పట్టణములో, సం॥ 1749-రమున, కీతుస్వర్గస్థుఁ డయ్యెను.

కన్యకయం దపేక్షకలవాఁడై, యామెను బెంజమిను మరవలేఁడు. లండనులోనుండు దినము లంతమగుముందు, రాల్ఫుగారి చిక్కును వదిలించుకొని, బెంజమిను స్వస్థతను బొంది, ప్రాపంచ మోహమును కురింప, "మోహపాశములలో చిక్కి, నీనియమాలను మనవిం తగ్గించుచుండి ఫిలడల్ఫియాకు వచ్చితి" యని బెంజమిను వ్రాసెను. ఇతఁ డీగ్గించుచుండి రాఁడని నిశ్చయించి, "రోజర్సు" అను కుమ్మరివానికి కన్యకరీడు వివాహమాడెను. ఈ దాంపత్యము సుకూలము కాకున్న, వానిని విడనాడి, కన్యకరీడు తన మాతృగృహము వచ్చి చేరి యుండెను. ఈ సంగతులు బెంజమినుకుఁ దెలిసి, యదియంతయు తన లోపమువలన జరిగినదని విచారించెను. ఋణస్థుల బాధపడలేక, 'కుమ్మరి రోజర్సు' పశ్చిమ దీవులకుఁ బోయెను, కొంతకాలమున కక్కడ మృతినొందెనని వార్త వచ్చెను.

బెంజమిను దేశములోలేని సమయమున, కీమరు వ్యాపారమును బాగుగ నడిపించినట్లు కనబడలేదు. మునుపటిదానికంటె బాగుగనున్న బజారులో కీమరు దుకాణమును పెట్టెను. ముద్రాక్షర శాలకు కావలసిన నూతన కూర్పులను (New types) వాఁడు

తెప్పించెను. విశేషముగ పనివాండ్రను నియోగించి, వ్యాపారమును వాఁడు సాగించుచుండెను.

వెంటనే, బెంజమిను పనిలో ప్రవేశించెను. డెనుహాము, 'వాటరు వీధి'లో నిల్లు పుచ్చుకొని, దానిని సామానుతో నింపి, దుకాణము పెట్టెను. శ్రద్ధాభక్తులతో గ్రొత్తపనిని బెంజమిను చేయుచు, కొద్దికాలములోనే వ్యాపారమునందు నేర్పరి యయ్యెను. పుత్రవాత్సల్యముతో బెంజమినుని యజమానుఁడు, పితృవాత్సల్యముతో యజమానుని బెంజమిను, చూచుకొనుచుండిరి. ఒక యింటిలో నిరువురు కలిసియుండిరి. ఇటులు కాలమును సౌఖ్యముగ గడపుచున్నందున, బెంజమినుకు వర్తకయోగము తప్ప, మరియొకటి లేనట్టు తోఁచెను. కొద్దికాలములో నీ వ్యవహారములో వంతుదారుఁ డగుట కవకాశముగలిగి, డెనుహాముయొక్క స్థానము నాక్రమించు నేమోయని నలుగురికిఁ దోఁచెను. అన్నివిధముల తుష్టిపుష్టికలవాఁడైనను వెర్నను యొక్క ఋణమును తీర్పలే దనియు రీడుకన్య నన్యాయముగ దుఃఖముల పాలుచేసితి ననియు బెంజమిను విచారించుచుండెను.

మొదటిమాసములలో, పని సాగుటవలన, నితనియోగము బాగుగనుండునను యాశకలిగినను, వీనియోగదశ హఠాత్తుగ నంతరించెను. దుకాణముపెట్టిన నాలుగునెలలకు, సం॥

1727-రము ఫిబ్రవరి నెలలో, డెనుహాము-బెంజమినులు చావు సంకటము పడిరి. పార్శ్వశూలచే బెంజమిను బాధపడి, చావుకు సిద్ధమయ్యెను. "నేను విస్తారము బాధపడితిని. సర్వము విడిచితిని. రోగము కుదిరినందున ఖిన్నుఁడనై, లేచి తిరిగి యీపనులనే మరల జేయవలసి వచ్చెను గదా యని విచారించితి" నని బెంజమిను వ్రాసెను. డెనుహాము చాలకాలము బాధపడి, తుదకు కాలవశమును బొందెను. తన వాత్సల్యమును జూపించుటకు, గొంత ధనమును బెంజమిను కీయవలసినదని, మరణశాసనములో డెనుహాము వ్రాసెను. తదనంతరము నతని సొత్తును సంరక్షకులాక్రమించినందున, బెంజమిను పనిలేక గాలికి తిరుగవలసివచ్చెను.

అనంతరము, కీయరుయొక్క ముద్రాక్షరశాలలో హెచ్చువేతనమునకు బని నంగీకరించెను. ఇతనికి కీమరునకు మనస్సంతగ కలియకపోయినను, కీమరు విషయమై చెడువార్తలను వినుచున్నను, శరీరపోషణార్థ మీపనిని బెంజమిను చేయుచుండెను. ఇక్కడ పనిచేయువారలలో, న్యాయబుద్ధిగల 'హ్యూమెరిడితు' అను నాటుపురమువాని పరిచయము బెంజమినుకుఁ గలిగెను. వీఁడు వివేకి, యనుభవశాలి, లెస్సగఁ జదువుకొనినవాఁడు. అయినను, మద్యపానమును జేయువాఁడు; ఈ క్రొత్త పనియందు శ్రద్ధలేనివాఁడు.

ఎల్లప్పుడు, ఉల్లసస్వభావము కలవాఁడుగాఁ, పనివాండ్రతోఁ గలసి మెలసి బెంజమిను తిరుగుచుండెను. ఏదియో యొక క్రొత్తసంగతిని పనివాండ్రకు ప్రతిరోజున పనిలోఁ జూపించుట వలన, వారందఱితనిని గౌరవముగ జూచుచుండిరి. ఇతనిచే శిక్షింపఁబడి, వారు పనిలోఁ దేరి పారిరి. కీమరు వ్యాపారమును వారు బాగుగసాగించిరి.

ఏడవ ప్రకరణము

'[illegible]' సమాజము.

[illegible] హేతువా[illegible] ప్రేమ, పట్టణ ముల [illegible] క్రైస్త[illegible] సమాజ ముచే '[illegible]' అను సమాజము [illegible]. సు[illegible] 40-వ [illegible]లు [illegible] ప్రే[illegible] ము, [illegible] సమాజము [illegible]. [illegible] కొరకు [illegible] సమాజము [illegible] సమాజ ము[illegible] ప్రవే[illegible] చే[illegible] వేళకొ[illegible], దిగువ [illegible] సూత్రములు కొ[illegible]వలెను. ఆ సూత్రములలో [illegible] —.

(1) '[illegible] సమాజము[illegible] [illegible] అపరాధ[illegible] చేయను.

(2) ఏ వస్తు[illegible] త్యాగ[illegible] ప్రతి మ[illegible].

(3) ''ప్ర[illegible] [illegible] విధము ప్రార్థ[illegible] పేరు గల వస్తువుల కొలువునకై నష్టమును గలుగ జేయను.

(4) "సత్యమును సత్యమునకే ప్రేమించెదను. నిష్పక్షపాతముగ సత్యమును తెలిసికొని, దాని నితరులకు తెలియఁజేయుదును." ప్రతి శుక్రవారము సాయంత్రము సమాజము వారు సభ చేయుచుండిరి.

సమస్త శాస్త్రవిషయముల పై సభలో వీరు తర్కించుచుండిరి. ఇందులో వాదము చేయుట కలదు.

"సత్యమును తెలియుటకు వివాద మాడవలయునుగాని, జగడ మొండితనము గూడదు" అని బెంజమిను వ్రాసెను. ఈ సమాజాభివృద్ధికొఱకు బెంజమిను కష్టపడుచుండెను. ఈ సమాజములో ముచ్చటించిన విషయముల నిందు పొందుపఱచుచున్నారము.

"స్వలాభమునకా, మనుజులు పనిచేయుచున్నారు?" "ఉద్దేశము మంచిది, చేసినపని చెడుపని, దురుద్దేశము, చేసిన పని మంచిది—వీనిలో నేది శ్రేష్ఠము?" "వేదాంతము యొక్క లక్ష్యము, కోరికలను భేదించుటయా?" "సౌఖ్యమన నేమి?" "మనుజుఁడు జీవితకాలములోఁ బూర్ణత్వమును బొందఁగలఁడా?" "బుద్ధి, మంచినడవడియుఁ గలబీదవాఁడు; బుద్ధి మంచినడవడియు లేని భాగ్యవంతుఁడు—వీరిలో నెవరి స్నేహము మంచిది?" "వీరు మృతినొందిన, వీరిలో నెవరి మరణమువలన దేశము

ష్టమును బొందును?" 'వీరిలో నెవరు సుఖజీవులు?" వీనిని సమాజములోఁ బూర్వోత్తరముగ సమన్వయించుచుండిరి.

దీనిని స్థాపించిన కొన్ని రోజులకు, బెంజమిను దీనిని విడిచి వేయవలసి వచ్చునని భయము కలిగెను. కీమరు ముద్రాక్షర శాలలో బనిచేయుచు, 6 మాసములు సుఖముగ బెంజమిను గడిపెను. పూర్వమువలె, బెంజమిను దగ్గరకు జేరనీయక, కీమరు వానిని దూరముగనుంచుచు వచ్చెను. ఇంతలో కీమరు యొక్క వ్యవహారము తగ్గెను. అతని ఋణములు లావయ్యెను. అయినను, నతని పనివాండ్రందఱు, బెంజమినుచే శిక్షింపఁబడి, పనిలోఁ జేరి పాఱిరి. అందుచే, హెచ్చువేతనమిచ్చి బెంజమినును పనిలోనుంచుటకు కీమరు కిష్టము లేకపోయెను. ఏదో చిన్న జగడము తెచ్చి, కీమ రతనిని కోపగించెను. అందుకు రోషము కలిగి, బెంజమిను పనిమాని లేచిపోయెను.

గృహమునకుఁబోయి, శాంతుఁడై తాను చేసిన పనిని బెంజమిను వితర్కించెను. బోస్టనుపట్టణమునకుఁ బోవలెనని యాలోచించెను. నాలుగు సంవత్సరములనుండి స్వగృహమునకు వెళ్లలేదు. ఈలోపున తాను చేసిన పనులేమియు మంచివికావని బెంజమిను కొనెను. ధనమైనను గూడఁ బెట్టలేదు. వెర్నను కియ్యవలసిన సొమ్ము నియ్యలేదు.

శాస్త్రవేత్తయైన 'ఎమ్సాను' చెప్పి విధమున, బెంజమి నునుబోలి [illegible] బద్దెదరు. ఒకనాటి [illegible] త్తు, [illegible] వాడితని యొద్దకు వచ్చి, [illegible] పాలయిన సంగతి చెప్పెను. [illegible] ఇం తలో [illegible] యము, వారు స్వంత ముగ [illegible] నియు, వారు పలుకుకొనిరి. [illegible] కావలయు [illegible] లను చెప్పి [illegible] పనిచేసి, [illegible] ములను సమ ముగ పుచ్చుకొనుటకు సమ్మతించిరి

[illegible] రుని నియోగించిరి. [illegible] బాగుగ జేయ లేరు. అందుచే, బెంజమినును [illegible] యని వారు [illegible] బెంజమిను [illegible] ప్రవేశించెను. అందు చేత, [illegible] వ్యాపా రము సాగెను. కావలసిన అచ్చులు సిద్ధమాకాగానే, న్యాయ శాస్త్రాధికారుల యెదుట [illegible] మిటకు, వీరిరువురు కలిసి 'బర్లింగుటను' పట్టణమునకుఁ బోయిరి. ఈ సమయమునందే, వారిపరిచయము వీనికి గలిగెను. "నామనస్సు పరనమువలన పరిపక్వము నొందినందున, నాసంభాషణయందు వారిచ్ఛకిలిగి

యుండిరి. వారిగృహములకు నన్ను పిలుచుకొనిపోయి, వారి స్నేహితుల దర్శనము నాకు జేయించుచుండిరి. కీమరు నేను పొందిన మర్యాదను బొందలేదు. నిజముగ, కీమరు వెర్రిబాగుల వాఁడు. ప్రపంచరీతిని తెలియనివాఁడు. జనసమ్మతాభిప్రాయము లను కాదనువాఁడు. రోఁతను పుట్టించునట్టి అవలక్షణములుకల వాఁడను” అని గర్వముగ బెంజమిను వ్రాసెను.

ఇదివఱలో వ్రాసినప్రకారం ఇంగ్లాండునుండి, సం॥ 1728-రము ప్రారంభమున, నచ్చుయంత్రము, కూర్పులువచ్చినంతనె, కీమరుతోఁ వ్యవహారమును చక్కఁజేసికొని, మెరిడిత్తు బెంజమినులు కలిసి, ముద్రాక్షరశాలను స్థాపించుటకు సమకట్టిరి.

ఈకాలమునందే బెంజమిను, తనగోరీమీఁద వ్రాయవలసినదిగా నీదిగువ చరణమును వ్రాసెను. “ముద్రకుఁడైన బెంజమినుయొక్క దేహము (అక్షరములు మాసిపోయి, ప్రాఁతగిలిన గ్రంథముయొక్క యట్టవలె), క్రిమికీటకములకాహారమై, యిక్కడనున్నది. ఈ గ్రంథము నాశముపొందక, సృష్టికర్తచే దిద్దఁబడి సవరణచేయఁబడి, దీనికంటె రమ్యమైనకూర్పులో వేయఁబడి, తిరిగి ప్రచురింపఁబడు నని వాని నమ్మకము.”

ఎనిమిదవ ప్రకరణము.

బెంజమిను - మెరిడిత్తు: - ముద్రకులు.

జాగరూకతతో వీరు పని నారంభించిరి. సంవత్సరమున కిరువదినాలుగుకాసు లద్దె కొప్పందముచేసికొని, బసను మాటలాడిరి. కొంతభాగమును తమ స్వంతమున కుంచుకొని, శేషించినదాని నితరుల కద్దెకిచ్చివేసిరి. అక్షరకూర్పులనువిప్పి, యంత్రమును స్థాపించి, కావలసిన వస్తువులనుగొని, పనినారంభము చేయునరికి, దగ్గఱనున్న రొక్కము వ్యయమై పోయినందున, చేతిలో నొక కాసులేకయే, వీరు పనిసాగించిరి

దినచర్యకుఁ దగినసొమ్ము, వీరికీపనిలో వచ్చుట లేదు. అప్పుడప్పుడు 'జంటో' సమాజమువారును, వారు శిఫారసుచేయుటచే వచ్చినవారు మాత్రము వీరికిఁ బని నిచ్చుచుండిరి. ఇంత మాత్రమున, పని నడచునా! అయినను, సమాజమువారి ప్రాపకము కలదు. అందుచే, వారు దీనిని నిలఁబెట్టుటకు తగిన ప్రయత్నములు, వ్రాత, మాటల మూలమున జేయుచుండిరి, బెంజమినుయొక్క శ్రద్ధాభక్తులను, పనినేర్పును, బుద్ధికుశలతను, నవిస్తరముగ వీరు పొగడుచు వచ్చిరి. చేయవలసినపనిని జాగ

గూకతతో రాత్రింబగళ్లు కష్టపడి, పేరు నిలఁబెట్టుటకు బెంజమిను ప్రయత్నించుచుండెను.

ఇతను మొదటినుండి, వార్తాపత్రికను ముద్రించి ప్రచురము చేయవలెనని కోరుచుండెను. చేయఁబూనినపని నాచరణలోనికి తెచ్చువఱకు దానిని గోప్యముగ నుంచు స్వభావముకలవాఁడైనను, పొరబాటున నొకనితో నీ సంగతిని జెప్పినందున, నతఁడు దానిని కీమరు చెవినివేసెను. ఏపనియు లేనందున, నతఁడు వార్తాపత్రికను ముద్రించుటకు సన్నద్ధుఁడయ్యెను. 'సర్వశాస్త్ర - కార్యబోధిని' యనుపేరుతో నొక పత్రిక నతఁడు ప్రచురముచేసెను. దీని నందఱు శ్లాఘించిరి.

దీనినిచూచి రోషాయత్తచిత్తుఁడై, బెంజమిను వ్యాకులము పొందెను. ధైర్యము తెచ్చుకొని, జంటోసమాజము వారి సహాయమున, నితఁడొక పత్రికను ప్రచురించుట కారంభించెను. 'అధికప్రసంగి' యను పేరుతో నీపత్రిక వెడలెను. ఇది యన్నిటిని పరిహసించి, యెగతాళిచేయుచుండెను. "మేము సత్యమును చెప్పుటచే, మీకందఱికి కిష్టముగ నుండును. మీ తప్పులను దెలిసికొనుటకు కదా, మీరు సంవత్సరమున కెనిమిది రూప్యములను మాకిచ్చుచున్నారు అవును ఇప్పుడు మీతప్పులను జూచి నవ్వువారి సమయముకూడ వచ్చునుగాన, మీరిప్పుడు వారినిజూచి నవ్వవచ్చును" అని 'అధిక ప్రసం

గీలో" వ్రాయఁబడెను. ఇందులో కీమరును యెత్తిపొడిచి బెంజమిను వ్రాయుటయు— 'బోధిని' లో నితని యెత్తి పొడిచి కీమరు వ్రాయుటయు, జరిగెను.

ఋణగ్రస్తుఁడైనందున, కీమరు పత్రికను సాగించలేక పోయెను. తుదకు దానిని బెంజమినుకతఁడమ్మివేసెను. పూర్వపు పేరు తీసివేసి, 'పెన్సిలు వానియాగెజెటు' అను పేరుతో 'బోధిని' ని బెంజమిను ప్రచురించెను. ఇదివఱలోఁ దన చిన్నతనములో, దన యన్నగారికి 'కోరాంటు' పత్రికను ప్రచురించి నందుకు జరిగిన పరాభవమును జ్ఞప్తికిఁ దెచ్చుకొని, బెంజమిని పత్రికను జాగరూకతతోను వివేకముతోను బ్రచురముజేసెను. సత్యమును రూఢిగ వ్రాయుచు, యప్రియమైన సత్యమును మృదువుగ జెప్పుచు, ఇతరుల మనస్సును నొప్పింపక, యందఱికి మేలుకలుగునట్లు, బెంజమిని పత్రికను నడిపించుచుండెను.

ఇప్పటికిని, వీరి ముద్రక వ్యాపారము బహుళముగ నుండ లేదు. వీరు బీదవారుగ నుండిరి. సహాయముచేయుట కొకఁడైనను లేఁడయ్యెను. ఇంచుమించుగ పనియంతయు బెంజమిను చేయుచుండెను. మెరిడిత్తు పని తెలియనివాఁడు, త్రాగుబోతు. ఎల్లప్పుడు, వాఁడు మై మఱచియుండెను.

ఋణమును చేయనేకూడదు. చేసినవెంటనే దానిని తీరుమానము చేయవలెను. లేనియెడల, నొకానొకప్పుడు, మన

కసాధ్యముగ నున్న కాలములో నా తీరుమానముకు తటస్థ మగును. అన్ని వాయిద్యములు వాయించి, నాలుగు వైపుల నుండి ధనమువచ్చు నేమోయని చూచుచు, మునుగుచున్న వ్యాపారమును లేవనెత్తుటకు సమర్థుఁడుగనున్న బెంజమినుకు ఋణము సంగతిని జ్ఞాపకము తెచ్చుటకు, వెర్ను ను మృదువుగ నొక లేఖను వ్రాసిపంపెను. తన తప్పు నొప్పుకొని, కొంచెము కాలము గడువుచేయ మని బెంజమిను ప్రత్యుత్తర మతనికి వ్రాసెను. అట్టుల గడువుచూపించుటచే, నేఁడు సంవత్సరముల నుండి బాధించుచున్న ఋణము ససలువృద్ధులతోఁ దీర్చుటకు కొద్దికాలములో నితని కవకాశము చిక్కెను.

ఇదివఱకు, సర్కారుకు కావలసిన కాగితములను 'బ్రాడు ఫర్డు' ముద్రించుచుండెను. ఇతఁడు కొన్ని లోపములు చేసినందున, వీనిని మాన్పించి, వా రాపనిని బెంజమినుకు చూడ మనిరి. ఇందు మూలమున, 'బెంజమిను మెరిడిత్తు' ల కంతగ లాభము లేకపోయినను, కొంతవఱకు వీరికి పేరువచ్చి, వీరు నిలఁ బడుట కవకాశమయ్యెను.

రెండు సంవత్సరములనుండి కష్టపడుచున్నను, జీవనాధార మస్థిరమై, బెంజమినుకు పని నిలకడతోనుండఁగల దనునమ్మకము లేకపోయెను. వెచ్చను పెట్టిన 200 కాసులలోను సగము సొమ్మును 'తండ్రిమెరిడిత్తు' జాగ్రత్తచేయకలిగెను

ఇంగ్లాండునుండి వస్తుసామగ్రి నంతయు పరపతికి తెచ్చినందున, పరపతినిచ్చినవాఁడు వీరుచేసిన విలంబమునకు భయపడి, న్యాయసభలో వీరి సామానులమీఁద తీరుమానమును బొందెను. జామీనుపైని వీరిరువురిని వదిలిరి. ' ఇట్టి స్థితిలో, నాప్రియస్నేహితు లిరువురు వేర్వేరుగ నాయొద్దకువచ్చి, నేను కోరినసొమ్ము నిచ్చెదమని నాతోఁ జెప్పిరి. మెరిడిత్తుతో వానును బోఁగొట్టుకొని, స్వతంత్రముగ నన్నుండ మనిరి. వారుచేసిన మేలు నాకు మరుపునకు రాదు"అని కృతజ్ఞతాపూర్వకముగ బెంజమిను వ్రాసెను.

ఈ స్నేహితులు, "విల్లియంకోల్మాను, "రాబర్టుగ్రేసు" అనువారు. వీరు "జంటో" సమాజములోనివారు. జీవితకాల మంతయు వీరు బెంజమిను కాపులుగనుండిరి. తండ్రి, కుమార మెరిడిత్తులవలన మేలుపొందినందున, వారిని విడచుటకు కష్టమనియు, పత్రముప్రకారము వారు నడుచుకొనిన పక్షమున, వంతువారితో వదలుకొనుటకు తన కిష్టములేదని స్నేహితులతో నితఁడు జెప్పెను. అంతలో, వంతుదారుఁడైన కుమార మెరిడిత్తును కలిసి, "నీవుచేసిన వ్యవహారము నీతండ్రి కిష్టములేనట్లు కనఁబడుచున్నది. ఇచ్చెద ననిన సొమ్మునతఁడు నీ కిచ్చునేమోగాని, మనకిద్దఱకు నాకుఁ దోఁచదు. ఏమాటయు, నీవునాతో రూఢిగఁ జెప్పిన,సర్వము నీకువదిలి, నాపనినిజూచు

కొనెదను" అని బెంజమినుకు చెప్పెను. అప్పుడు, "నాతండ్రి మోసపోయెను. అతని యొద్ద సొమ్ము లేక మరి నేనతనిని యెందర చేయులేను ఈపని నాకు తగినదికాదు. నేను మొదట వ్యవసాయదారుడను. పట్టణమువచ్చి ముప్పదియేండ్లు వచ్చినపైని, క్రొత్త వ్యాపారములో దిగుట నాబుద్ధి తక్కువ...... నేను తిరుగ దున్నుకొనుటకుం బోయెదను. నీ స్నేహితులు నీకు సహాయము చేసిరి, వారిని జూచుకొనుము. మనము మునుపు చేసిన ఋణములను తీర్చుటకు శక్తినిచ్చుచుండిన యెడల, నాతండ్రికి నీనిమిత్తమిచ్చిన నూరుకాసుల నిచ్చివేయుము, నేను స్వయముగ చేసిన ఋణములను తీర్చివేయుము, నాకు ముప్పదికాసుల నిచ్చిన, నావంతును నీకు విడిచిపెట్టుదును. నీవే సర్వస్వమును బొందవచ్చును" అని కుమారునితో నిక్కచ్చిగా చెప్పెను.

వెంటనే, దీనికి బెంజమిను సమ్మతించి, నూరు కాసులు [illegible] కిచ్చివేసి, స్వయముగ వ్యాపారమును పెట్టి నేర్పు మొదలు విశేషము [illegible], స్వంతముగ వ్యాపారము నడుపుచు నానాటికి [illegible] యుక్తాయుక్త [illegible] చేష్టావిశేషములు. బెంజమినుకు తన స్వంతపనులను [illegible] చుండెను.

తొమ్మిదవ ప్రకరణము

వివాహము

వ్యవహారమును సాగించుటకు మార్గము తిన్నగ నుండుట చేత, స్వస్థచిత్తుఁడై, బెంజమిను వివాహాభిముఖుఁడయ్యెను. "గృహిణిగాడ్ఫ్రి" యొద్ద నితఁడు బస చేయుచున్నందున, నామె, బంధువులయొద్దనున్న 'కన్యకగాడ్ఫ్రి" కితను తగిన వరుఁడని, యోచించెను.

"ఈమె మమ్ములను సమావేశము చేయుచుండెను. ఇంటి వారు నన్ను భోజనమునకు బిలుచుచుండిరి. భోజనానంతర మున, మే మిద్దరము మాటలాడుకొనుట కవకాశ మిచ్చుటకు, వారు సన్నసన్నగ లేచిపోవుచువచ్చిరి. తుదకు, నా యుద్దేశమును చెప్పఁగోరి, గృహిణిగాడ్ఫ్రిద్వారా నామాటను బంపితిని. నా ముద్రాక్షరశాలకు నేను చేసిన ఋణములో, శేషించిన నూరుకాసులను వారిని తీర్చివేయుమని, వారికి మాటను బంపితిని. వారు సొమ్మియ్యలేమని చెప్పినందున, వారి గృహమును, తాకట్టుపెట్టి సొమ్ము నియ్యవలసినదని నే గోరితిని. దీనికి వారు సమ్మతించలేదు. కొన్నిరోజులకు, బ్రాడ్ఫర్డు—కీమరులవలె, నేనుకూడ నచ్చుపనిలో దిగువాఁడుదు నని

యెంచి, కన్యక గాడ్ఫ్రితో నన్ను మాటలాడనీయనందున, నామె నాకగుపడలేదు. నేనుగూడ వెళ్లుట మానివేసితిని. ఈ విధమున నాకామెయం దనురాగమున్నది లేనిది వారు తెలిసికొన గోరిరేమోగాని, నేనుమాత్రము కోపముచేత వెళ్లలేదు. అందుచేత, వారు కలవరపడి, రమ్మనుమని నాకు వర్తమానము బంపినను, నేను వెళ్లలేదు. ఇల్లంతయు నాకువదిలి, వారు లేచి పోయిరి. నేను మరియొకరిని బసలో నింపలే" దని బెంజమిను వ్రాసెను.

కన్యకరీడు, యూరోపునుండి తిరిగినుండి కుంకు [illegible] ను. వాస్తవముగ, కుమ్మరి రోజర్సు చనిపోయెను. అప్పుడప్పుడు, బెంజమిను గృహిణిరీడును జూచుటకు వెళ్లుచుండెను. ఆమెకు సలహా నిచ్చుటకలదు. కన్యక యొక్క దురవస్థకితడు వగచుచుండెను. అందుచేత, మనస్సును కుదురుచేసికొని, యే కష్టములు వచ్చినను భరించుటకు నిశ్చయించి, సం॥ 1730-వ సెప్టెంబరు నెలలో బెంజమిను కన్యకరీడును వివాహమాడెను.

గృహిణి బెంజమినన్ని విధముల ధర్మచారిణియై యుండెను. భర్తకు పనిపాటులలో సహకారియై, గృహకృత్యములను నేర్పుగ నిర్వర్తించుచు, నామె దయాపూర్ణురా లనిపించుకొనెను. ''స్వయముగ కుట్టిన, లినెను, రోమపు దుస్తులను, నేను ధరించుట కామె యిచ్చును. ఈ సంగతి జ్ఞాపకము వచ్చిన

పుడు, నామనస్సు కరఁగును. ఎల్లప్పుడామె సంతోషముగ నుండును. ఇతరుల లోపాలోపములను సవరణచేయు స్వభావము కలది. స్వల్పవిషయములనుకూడ పట్టుదలతోఁ జూచుచుండును. స్వల్పవిషయములలోనే మనుజులు సంతుష్టిచెందవలెను. 18-వ శతాబ్దమున జీవించుటచేత నామె చదువరి కాదు. ఉత్తరముల నామె తెలివితేటలతో వ్రాసినను, వాని వర్ణక్రమము సరియైనది కా''దని పరదేశములో నుండినపుడు బెంజమిను వ్రాసెను. ఆమె చక్కనిది, ఆమె ముఖారవిందము వికసించియుండెను. ఆమె పిల్లలు, మనుమలు చక్కనివారని నూతనసీమలలోఁ బ్రసిద్ధికెక్కిరి.

అతఁడు స్త్రీలోలుఁడు కాకపోయినను, భార్యను మృదువుగను, దయతోను, యుక్తముగను జూచుచుండెను. ఇట్టి భర్తను బొందినందు కామె గర్వించెను. ఇరువు రన్యోన్యానురాగము కలవారలు. "మే మొకరి నొకరు సంతోషింపఁజేయవలయునని కోరుచుంటిమి" అని బెంజమిను వ్రాసెను. "మాయొద్ద, పనికి మించిన సేవకులు లేరు. మేము సంసారపక్షముగ నుంటిమి. లేనిపోని భేషజములు మాకు లేవు. సుమారు పదునెనిమిది రూప్యములు కొని వెండిగరిటెలు నాభార్య నాకు తెలియకుండ కొనెను. నేఁటి మొదలు వెండిసామాను, పింగాణివస్తువులు మాయింటిలోఁ గనఁబడుచుండెను. మేము ధనవంతుల మైనకొలఁది, నీ

సామానులు హెచ్చుచుండె"నని కూడ బెంజమిను వ్రాసెను. వివాహమైన కొన్ని రోజుల కీ ముచ్చట జరిగెను. ఇతని వ్యవహార మైనను బాగుగా లేక, నింపు లేకు, వెల్తి లేను. పనులన్నియు స్వయముగ నతనిచేసి కేయుచుండెను. ఈ సమయములో, సర్వజనోపయోగ్యమైన పుస్తకభాండాగారము స్థాపించుటకు దగిన ప్రయత్నముల నితఁడు జేసెను.

"జంటో" సమాజము స్థాపించినపుడు, స్వంతమాదిర మేదియు దానికి లేదు. సమాజములోనివారు 'రాబర్టు గ్రేసు' కరుణతో నొక గది నిచ్చినందున, దానిలో సమాజమువారు కూడుచుండిరి. వివాదాంశములను విశదీకరించుటను సభ్యులు కొన్ని పుస్తకములను సభకు తీసికొనివచ్చి, పని ముగిసినపైని, వానిని తమ గృహములకుఁ దీసికొనిపోవుచుండిరి. మందిరములో నొక గదిలో ప్రతిసభ్యుఁడు తన పుస్తకములనుంచుటవలన, వానిని ఉపయోగించుకొనవచ్చునని బెంజమిను ముచ్చటించెను. వల్లెయని యందఱంగీకరించిరి. మందిరములో బుస్తకము లుంచఁబడెను. వానిని వారుకొను నేర్పుసమానముగ నుండ లేవు. సరిగా గనక, కొన్ని పుస్తకము లు మాసిపోయినవి. అందుచేత, వీని యజమానులు విసిగికొని, తమపుస్తకములను స్వగృహములకుఁ దీసికొనిపోయిరి. అట్లులుండఁగ చేసిరి. పుస్తకములను గొనుటకు శక్తిలేని సంసారు లితవలకు వీనిని చదువుట

వలన లాభమును బొంది, ప్రస్తుత మవిలేనందున నిండు వ్యసనమును బొందిరి.

చందాతీసి, పుస్తక భాండాగారము నొకటి లేవనెత్తవలెనని బెంజమినుయోచించెను. ప్రతిచందాదారుఁడు ప్రథమమున సంచికలను గొనుటకు రెండుకాసుల నిచ్చి, ప్రతిసంవత్సరము సుమారెనిమిది రూప్యముల నిచ్చుకొనవలసిన దని, బెంజమినేర్పాటుచేసెను. అక్కడ ధనము నిచ్చువారు లేరు. చగుంకొను వారు లేరు. దానియం దాసక్తియున్న వారు లేరు. అందుచేత, చందాతీయుట కష్టమయ్యెను. ఎలుగురిని చూచి, వారికిదాను స్వయముగ చెప్పి, వారిచేత నితరులకు చెప్పించి, యితఁడు కష్టపడెను. అనుకొనిన 5-నెలలకు, సం॥ 1731-నవంబరు వచ్చుసరికి, 50-చందాదారులు గూడిరి. సం॥1732 రమ్ముమార్చి నెలవచ్చుసరికి, చందాసొమ్ము వసూలుకాఁబడెను. ఇంగ్లాండునుండిపుస్తకములను దెప్పించుట కితఁడు వ్రాసెను. 'కాలిన్సు' పుస్తక భాండాగారపు కార్యాధ్యక్షుఁడుగ, ముప్పదిసంవత్సరము లుండెను. స్నేహితులు కృపచే గొన్నిపుస్తకములనుబహుమానతిచేసిరి. అవి వచ్చినతరువాత, ప్రతిదానిని ప్రతిచందాదారుఁడు చదివి ముఖ్యాంశముల నెత్తి, వ్రాయవలసిన దని యొక పద్ధతి నందఱి సమ్మతముపైని బెంజమిను వ్రాసెను.

ఆక్టోబరు నెలలోఁ బుస్తకములు వచ్చెను. సమాజము వారొకనిని భాండాగారపు కార్యదర్శిగ నియమించిరి. వారములో నొకరోజున ప్రతివారపు పుస్తకములను తెచ్చుకొనుచుండెను. రెండవసంవత్సరములో బెంజమిను కార్యదర్శిగ నుండెను. దీని ననుసరించి దేశమందంతటను మఱికొన్ని భాండాగారములు లేచెను. సం॥ 1785-రములో 5487, సం॥ 1807-రములో 14,457, సం॥ 1861-రములో 70,000, పుస్తకము లుండెను. నూటపాతిక సంవత్సరములవఱ కవిచ్ఛిన్నముగ నిది శ్రేయస్సు నిచ్చుచుండెను. ఇదిముందుకూడ నిట్లనే యుండునని తోఁచుచున్నది. మంచికట్టుదిట్టము లేర్పఱచి, వ్యవహారమును బాగుగ జరిపించి, బెంజమిను, వీని స్నేహితులు, దీనిని శ్రద్ధతోఁ జూచినందున, ఇంత యభివృద్ధిలోనికీ భాండాగారము వచ్చెను. “తామస్సు పెన్ను” అను నతఁడు ఫిలడల్ఫియాకు వచ్చినపుడు, వాని దర్శనమునకు వెళ్లి, కార్యవాహకు లొక విన్నపమును జదివిరి. అతఁడు సంతసించి, బహుమానముగ గొన్ని పుస్తకముల నిచ్చెను. “గ్రంథపఠన, నాగరీకమైనపని యని, యొప్పుకొనఁబడెను. పఠనమునుండి వీరిని విడదీయుటకు తగిన వినోదము లాకాలమున లేనందున, వీరు గ్రంథావలోకనము చేయుచు కాలము వ్యయముచేసిరి. ఆకాలమందు దన్యదేశీయుల కంటె, బాగుగ గ్రంథములను జదువువారు వీరే” యని బెంజమిను వ్రాసెను.

చదువరియై, కీర్తిప్రతిష్ఠలను బొందిన బెంజమిను వ్యవహారస్థుఁడుగ నెట్లు లవన్నె కెక్కెనో యనుమీఁద నుచూడవలయును. సం॥ 1728-రము మొదలు సం॥ 1748-రము వఱకు మంచి వ్యవహారస్థుఁడని బెంజమిను పేరొందెను. ముద్రకుఁడు, గ్రంథసవరిణీకుఁడు, కూర్పువాఁడు, ప్రకటించువాఁడుగ, నిలుచుండెను. సిరా, చీటీగుడ్డలు, సబ్బు, బాతురెక్కలు, మొదలగువాని నితఁడమ్ముచుండెను. దేశసమాచారములను దెలిసికొనుట కితని దుకాణమున కిందఱు వచ్చుచుండురు.

'ఫెన్సిలువానియా గెజెటు' అను వార్తాపత్రిక మునుపటికంటె వెల్లడిగ వ్యాపించెను. ఇది నూతన సీమలలో వన్నెకెక్కెను. అక్కడివారికి సోదరభావమును బుట్టించెను, ప్రజలకుపకారబుద్ధిని బోధించెను. శాస్త్ర ప్రకరణములు, వ్యాసములు, సమాచారములు, వర్తకవిశేషములును గలిగి, వీనిని ధారాళముగ వ్రాయుచు, మతిభేదముల నిది బోఁగొట్టుచుండెను.

సం॥ 1732-రము డిశంబరునలో, 'పూరురిచ్చర్డు' అను పేరు పెట్టి, యొక పంచాంగము నితఁడు ప్రకటించెను. ఇది నాలుగు నైపులరు వ్యాపించినది. దీనిలో గంభీరమైన నీతివాక్యములు కలవు. ఇది హాస్యరసము ప్రధానముగ కలిగియుండెను. ఇది సరసమైన పంచాంగము. ఇందు ఉపోద్ఘాతములు, ప్రకటనలు ప్రకృతి విశేషములు, గ్రహణములు, వింతగ వ్రాయఁబడు

చుండెను. సామి తెలు, పద్యములు సగిసమైనవి. సరసములేని, నీరసము కాని విశేషములు లేవు.

'ఇంకులోని సత్యమేమన, నేను కటికదరిద్రుండను. నాభార్య మంచిది, గర్విష్ఠి. నారిగుడ్డలు కట్టుకొని, రాట్నము నొద్దను గూర్చొనుట కామె యిష్టపడదు. పనిలేక, నేను నక్షత్రములను జూచుచుందు నని నామీఁద నామెకు కోపము. నా పుస్తకములను తగులపెట్టుకొనసి, నన్ను భయపెట్టును. అందు చేత, నామె కోరినప్రకారము, లాభకరగు పని యేదైన నేను చేయవలయుడుగి దానితదనుగుణముగ,నీపనినారంభించితిని" అని పూరుర్చిచ్చర్ల పంచాగములో లిఖింపబడెను. మరియొక పర్యాయము, 'ఒక జత చెప్పులు, రెండు నారపంచ లామెకు, నాకొక కోటును కొనినాను. ఇదివఱకు కోటులేనందున, బయటకు పోవుటకు సిగ్గుపడితిని. ఆమె కోపము కొంచెము తగ్గినది. అందు చేత, మునుపటికంటె, నిప్పుడు రాత్రివేళల స్వస్థగ నిద్రించు చుంటిని" అని 'పూరుర్చిచ్చర్ల'లో వ్రాయబడెను. ఇందులో కొన్ని సరసముగ వ్రాయఁబడిన సంగతుల నిందు పొందుపఱచు చున్నారము:-- "కొట్టవలెను, ప్రేమించవలెను." "బంగారమును పరీక్షించునది నిప్పు; స్త్రీని, బంగారము, పురుషుని, స్త్రీ." "నూతనమైన సత్యము, సత్యమే, పురాతనమైన తప్పు, తప్పే," 'ఇరువురు చనిపోయిన, ముగ్వురు రహస్యము నుంచఁ

గలరు." "నీవు దుకాణము నుంచుము—దుకాణము నిన్నుం చును." "వక్తయొక్క మాటలు పూర్ణస్వానము, తెలివి పూర్ణానుస్వారము." "నీవు చెప్పిన సంగతులను విని, యామె నవ్వుచున్నది. ఎందుచేతను? ఆమెకు మంచిదంతములు కలవు." "చుట్టము, చూపులకు వచ్చినవారు, చేఁపలు మూఁడు రోజులలో కంపుగొట్టుదురు." "రోగము కుదుర్చువాఁడు దైవము, కట్నము పుచ్చుకొనువాఁడు వైద్యుఁడు." 'నమ్మకమైన స్నేహితులు ముగ్గురు—ముసలిభార్య, ముసలికుక్క, రొక్కము ధనము" "వివాహమునకు ముందు కండ్లు తెఱచియుండుము; తరువాత, సగము వాసిని మూయుము."

పదిసంవత్సరములకు, స్వగ్రామమునకు బెంజమిను వెళ్లెను. జీవితకాలములో ప్రతి పదిసంవత్సరముల కొకపర్యాయము అతఁడు స్వగ్రామమునకు వెళ్లుచుండెను. తిరుగుదలలో న్యూపోర్టుకు వచ్చి, తనయన్న నితఁడు చూచెను. పూర్వపు మన స్పర్థలు మఱచి, కొంతకాల మన్నదమ్ములు కలసి మెలసి యుండిరి. జేమ్సు ఫ్రాంక్లిను జబ్బుగనున్నందున, నతఁడు తన కుమారుని తమ్మునికప్పగించెను. ఆ ప్రకారమే, వానికి చదువు చెప్పించి, ముద్రకుని వ్యాపారమును బెంజమిను నేర్పెను. ఇంతలో జేమ్సు కాలధర్మము నొందినందున, నతని భార్య

'న్యూహాంప్షైర్'లో నే వ్యాపారము చేయుచుండెను చదువు ముగిసినపైని, కుమారుఁడు తల్లియొద్దకు వెళ్లెను.

బెంజమిను ఫిలడల్ఫియాలో స్వాంతపనులను జూచుకొనుచు, స్వగ్రామస్థులచే మన్ననలను బొందెను. సం॥ 1736-రములో "సామాన్య ప్రజాసభ"కు లేఖకునిగ, బెంజమినును నియోగించిరి. పెన్సిలువానియాలో నితఁడే మతిమంతుఁడు. ఈ యుద్యోగము వలన ధనము దొరకక పోయినను రాష్ట్రము వారి ముద్రక పనులను 'జూచుటచేత, నితనికి లాభము గలిగెను. ఈ పనిలోఁ బదునాలుగు సంవత్సరము లతఁ డుండెను. ఫిలడల్ఫియాలో 'పోస్టుమాస్టరు'గ నియోగింపఁబడినందున, దేశములోని సమాచారములను తెలిసికొనుట కితనికి వీలుపడి, తనవార్తాపత్రికను విశేషముగ విస్తరింపఁజేసెను. నేఁడు మొదలవిచ్ఛిన్నముగ నితఁడు శరీరయాత్రను గడిపెను.

అతఁ డాంతరంగమున జరిపిన జీవితచరిత్రమతియాహ్లాదకరముగ నుండును!

పదియవ ప్రకరణము

స్వయంకృషి.

పుస్తక భాండాగారములోని పుస్తకము లన్నియు బెంజమిను చదివెను. ఇతను మొదట దేశచరిత్రలను, మహాపురుషుల జీవన చరిత్రములను, జదివినటులఁ గనబడుచున్నది "చరిత్రపఠనోద్భాసితాభిప్రాయము" లను నొక వ్యాసము నితఁడు వ్రాసెను. ఏబఁది సంవత్సరము లైరోపాలోని రాజుల దివాణ వ్రాసిన విధమున నీ వ్యాసము వ్రాయఁబడినదిగాని,నూతన సీమలలో స్వానుభవము లేని పఠుచువాఁడు వ్రాసినట్లు కనఁబడదు. ఈ వ్యాసము చాలకాలము ప్రచురము లేక పడియుండెను.

ధర్మాత్ముల నందఱిని సమాళంగాయముచేసి, యొక సంఘమును స్థాపించవలెనని బెంజమిను యత్నించి, తన స్నేహితులతో నీ సంగతిని ముచ్చటించ, వారంను కంగీకరించిరి. "ముక్తులు - స్వాస్థ్యులు సంఘము"అను దీనికిఁ బేరుపెట్టుట కితను తలఁచెను. ముక్తులన, పాపము, ఋణములనుండి ముక్తిని పొంది నవారు. ఈ రెండు బాధలు లేనందున, స్వాస్థ్యులు. ముఖ్యముగ

ధర్మాచరణము నితఁడు పూర్ణత్వమును బొందఁగోరెను. ఏకాల
మందును తప్పించుకొని యుండవలెను. పొరపాటుచేతఁ జేయు
స్నేహితుల ప్రోద్బలముచేతఁ జేయు, తప్పులను ముందుకుఁ జేయు
కుండుటకు నేను ప్రయత్నించితిని. 'ఇది తప్పు, అదియొప్పు'
అని నాకు తెలియును. అట్టి స్థితిలో, తప్పుమాని, యొప్పు
నెందుకు నేను చేయరాదు? ఇదియే కష్టమని తోఁచుచున్నది.
ఒక తప్పును మానివేయుటకు ప్రయత్నించినందున, నకస్మా
త్తుగ మరియొకటి చేయనగుచున్నది. అజాగ్రత్తగ నుండుట
వలన, నేనలవాటు చేత తప్పు మార్గములోనికి వచ్చుచుంటిని.
బుద్ధిలేనందున, నామనస్సు విచ్చలవిడిగ వెళ్లుచున్నది." అని
బెంజమిను వ్రాసెను.

అతఁడాచరణలోనికిఁ దెచ్చిన ధర్మము లివి:— యుక్తా
హారము, మౌనము, క్రమము, శాంతము, దాంతము, నిర్మ
లము, శుచిత్వము, పత్నీవ్రతము, అణఁకువ, శ్రద్ధ, భక్తి,
న్యాయ్యము, క్లుప్తత ఈ పదమూఁడు ధర్మములను వారమున
కొక్కొక్కటి చొప్పున యాచరణఁ జేయుచుఁ బ్రతిధర్మమునకు
సంవత్సరమునకు నాలు గావృత్తుల నితఁ డిచ్చుచుండెను. ఇది
సానుకూలముగ తుదముట్టుట కష్టమని తోఁచెనుగాని, కొన్ని
రోజులకు వీనిలాభము స్పష్టముగ నతనికిఁ గనఁబడెను.

అన్ని ధర్మములలోను, రెండుమాత్ర మితఁడు ప్రవృత్తి లోనికిఁ దెచ్చుటకు వీలులేకపోయెను. అవి, "క్రమము, అణఁకువ." పేరుకు మాత్రముగాని, నిజమైనయణఁకువ తనకు లేదని యతఁడు వ్రాసెను. గర్వము పాపిష్టిది. దానికి బదులు, యణఁకువయుండి, మనుజుఁడందుకు గర్వించిన భాగుగనుండును. క్రమముగఁ బనిచేయుట కొంచె మితనికిఁ దెలియును. అయిన, నేపని నెప్పుడు చేయవలయునో, యేయేవస్తువు నెక్కడ నుంచవలయునో, బెంజమినుకు బాగుగఁ దెలియదు.

అన్ని ధర్మములను సానుకూలముగ నాచరణలోనుంచి, మనుజు లెంతో శ్రమపడిన పక్షమున, నొకధర్మమునందు వారికి స్థిరబుద్ధి కలుగును? ఒక సమయమున మనకొక ధర్మమునందు బుద్ధికలిగినను, మనమాత్మ నిగ్రహము మాత్రముచేయ లేము. అభ్యాసమువలన నిది పొందవలసినదియేకాని, మరియొకటి కాదు. బెంజమి నాచరణచేసిన విధ మతని దేశకాలావస్థల కనుగుణ్యముగ నున్నది. అంతకు మించినది మంచిది నీకు తెలిసిన, నీవు దాని ననుష్ఠించుము. "ముందురాఁబోవువారికి సంగతిని తెలియఁజేయుట మంచిది. ఈ ప్రకారము నడచుటచేత, దైవానుగ్రహమువలన, నేను వృద్ధాప్యములో సుఖజీవనమును బొందితిని. రాఁబోవు కష్టసుఖములు దైవాధీనములు. ఒకవేళ నవి వచ్చినను, గతములో ననుభవించిన వానిని జ్ఞప్తికిఁ దెచ్చు

కొని విరాగముతో వీనిని భరింతును. యుక్తాహారము పుచ్చుకొనుట చేత, నిరోగిగ నుంటిని" అని, సం॥ 79-వములు వయస్సున బెంజమిను వ్రాసెను.

ధర్మాచరణ కష్టసాధ్యమైన పనియని తెలిసి, "ముక్తులయు స్వాస్థ్యులయు సంఘము"లో ప్రవేశించుటకుముందు, ప్రతివాఁడును, పదమూఁడు వారములలో కనీస మొకవారమైన నాత్మ పరిశోధన జేసినగాని యర్హత కలుగ దని బెంజమిను నిబంధన చేసెను. సంఘము మాత్రము సమకూడలేదు. వ్యవహారము దట్టము నునందున, దీని విషయమై శ్రద్ధవహించుట కతనికి వీలులేకపోయెను.

సం॥ 1733-వములో భాషలను చదువుట కితఁ డారంభించి, కొద్దికాలములో, "ఫ్రెంచి, ఇటాలియా, స్పానిషు" భాషలను వ్రాయను చదువను నేర్చెను. ఇతనికి చతురంగము నాడుటయం దత్యిప్రేమ గనుక, కొంతవఱ కితఁడు 'ఇటాలియా' భాషను వేగముగ నేర్చుకొనుటకు వీలుకలిగెను. ఇతనివలె నిటాలియా భాషను నేర్చుకొనుచున్న స్నేహితుఁ డొకఁడు, బెంజమిను చదువును మాని యాటకు వచ్చునటులఁ జేయుచుండెను. ఓడిన వాఁడు మరల యాటకు వచ్చులోపు క్రియాపదములను వర్ణించుటయో లేదా భాషాంతరీకరణము చేయుటయో యీ రెంకు

పనులలో నేదియైన చేయవలయు నని నిర్ణయించుకొని, వారు సరిసమముగ నాడుచు వచ్చిరి. ఈ విధమున, నిటాలియా భాషను వీరు సొంతముగ నేర్చిరి. ఈ భాషలను బూర్ణముగఁ జదివి, 'లాటిను' భాషను జదువనేర్చి, దాని నితఁడు తుద ముట్టనభ్యసించెను.

సంగీతమును విలాసార్థముగ నితఁ డారంభించి, యెక్కు-డుత్సాహముతో దానిని నేర్చుకొనెను. ఇతఁ డన్ని వాయిద్యములు వాయించుట నెఱిఁగి, స్వరజ్ఞానమును బొందెను. ఇతఁడు ప్రకృతిని కన్నులు విప్పి పరీక్షించుచుండెను, దాని సంపద్వైభవములకు సంతసించుచుండెను. ఇతఁడు ప్రకృతిలో మునిఁగి యుండెను

'స్వీడను' దేశపు సర్కారుచే పంపఁబడిన, వృక్షశాస్త్రజ్ఞుఁడు 'కాము' అను నతఁడు, సం॥ 174-రములో బెంజమినును జూచెను. వీరిరువురికి స్నేహము కలిగెను. "తమలోఁ దాము మాటలాడుకొను శక్తిచీమలకు కల దనుటకు నిదర్శనముగ, నొక స్వానుభవ విషయమును బెంజమిను నాతో, జెప్పెను. పంచదారను చీమచూచి, తనకన్నములోనికిపోవును. కొంతసేపటికి, వందలు వేలు చీమలు వచ్చి, పంచదారనుఁ తీసికొనిపోవును. అటులనే, చచ్చిన యీఁగను జూచి

తానొక్కటి దానిని మోసికొని పోలేక పోయిన పక్షమున, వెంటనే చీమ కన్నములోనికిఁ బోవును. క్రమక్రమముగ, చీమలు ప్రాకుచువచ్చి, దానిని తీసికొనిపోవును. ఒక సమయమున చిన్నకుండలో తేనెవేసి, దానిని పదిలముగ బెంజమిను దాఁచెను. దానిలో మెల్లఁగ ప్రవేశించి, కొంత తేనెను చీమలు తినివేసెను. వానిని జూచి దులిపివేసి, యాకుండ నింటి వెన్నుకు త్రాటితో నతఁడు వ్రేలగట్టెను. పొరబాటున నొక చీమ దానిలోనుండి పోయెను. పైకి ప్రాకిపోవుటకు వీలులేక, నటునిటు తిరిగి, త్రాడుమీఁదుగ వెన్నుకుపోయి, తప్పించుకొని క్రిందికి దిగను. ఇది దిగిన పదినిమిషముల కరగంటకు నంద చీమలు గోడమీఁద ప్రాకుచు వెన్నుకెక్కి, త్రాడుమీఁదుగ కుండ లోనికి దిగిపోయి, తేనెను తిను టకారంభించెను. తుదకా తేనే నంతయు నవి తినివేసెను." అని, తనతో బెంజమిను చెప్పి నట్టు, స్వీడనుదేశపు పండితుఁడు వ్రాసెను.

బుద్ధిమంతు లేసంగతిని జూచినను లెస్సగ విచారించుదురు. తుపానుల మార్గమును కనిపెట్టి చెప్పుటకు బెంజమిను కవకాశమయ్యెను. "ఫూరిచ్ఛర్డు" పత్రికలో, నొక నాఁటి రాత్రి 9-గంటలకు చంద్రగ్రహణము పట్టునని, వ్రాయఁబడి యుండెను. దానినిఁ జూచుటకు బెంజమిను సమకట్టెను గ్రహణము పట్టుటకు పూర్వమొకగంట కీశాన్యమూలనుండి, గాలి

వాన ప్రళయముగ లేచి, యా రాత్రియు మరుచటి దినమంతయు గొట్టుచుండెను. సముద్రముమీఁద, దేశమందంతట నది వ్యాపించి, చాలనాశముఁ జేసెను. ఈ సంగతిని నూతన సీమలలోని వార్తాపత్రికలు ముచ్చటించెను. బోస్టను పట్టణములోని వార్తాపత్రికలలో తుపాను సంగతియే కాక, గ్రహణము సంగతి కూడ వ్రాయఁబడియున్నందుకు, బెంజమినాశ్చర్యపడెను. బోస్టనులో నితనియన్నగారికి లేఖను వ్రాయ, గ్రహణము పట్టువదిలిన గంటకు తుపా నారంభమయిన దని వారివలన విని బెంజమినాశ్చర్యపడెను. సకృచ్ఛముగ పిసి సంగతినిఁ దెలిసికొని, యీశాన్యమూలనుండి వచ్చి యట్లాంటికు తీరమందు వీచు తుపానులు వెనుకకు నడచును—అనఁగా, నైఋతిమూలనుండి ఈశాన్యములకుఁబోవుచుఁ గ్రమముగ వీనికి బలము తగ్గును—అను సంగతిని బెంజమిను గనిపెట్టెను. ఈకాలములో, నితనిచే "ఫ్రాంక్లినుస్టవు" చేయఁబడెను. రెండుపురుషాంతరములవారు దీనిని వాడుకొనిరి అటుపైని దీనిని పరులు వృద్ధిచేసిరి. కట్టెలు లేకపోవుటవలన, పొగబాధచేతను, దీని నితఁడు కనిపెట్టుట కుద్యుక్తుఁ డయ్యెను దీనివలన నతఁడు లాభము పొందవలెనని కోరలేదు లాభమును బొందలేదు. "పెన్సిలు వానియా గవర్నరు దీనినిజూచి, సంతోషించి, దీనిమాదిరిని మరికొన్ని తయారుచేయుటకు హక్కు నాకే యుండునటుల

చేయును నని నాఁతో, జెప్పెనుగాని, నేను దానికిసమ్మతించ లేదు. ఇతరులుకని పెట్టిన క్రొత్త సంగతులవలన మనమెటులలాభమును బొందుచుంటిమో, యటులనే మనము కనిపెట్టిన వానివలన నితరులుకూడ సంతసించవలెను. పరోపకారమునకు కదా, మనము కష్టపడుచుంటిమి" అని బెంజమిను వ్రాసెను.

సభవారు వాదముచేయుచున్న కాలమున, నితఁడు లేకరి గనుక, వారివాదములయం దిష్టములేనందున, గోళ్లు మీటుచు కాలయాపనముచేయుట కితనికి కష్టముగ నుండెను. అందుచేత నితని స్నేహితుఁడు 'లోగను' అనువాఁడు ఫ్రెంచిభాషలో వ్రాయఁబడిన 'చమత్కారచతుష్కోణము" అను నాటను నేర్పుపుస్తకము నితని చేతిలోఁ బెట్టెను. ఈ ప్రక్కపుటలో వ్రాసి నదే అట్టి"చమత్కార చతుష్కోణము".

ఈ చౌకములో నిలువుగనున్న యంకెలను కలిపిన, 260 మొత్తము వచ్చును. సగము వరుసకలిపిన, దానిలో సగము మొత్తము వచ్చును. ఆరోహణ, అవరోహణగ, ఐమూాల లంకెలను కలిపిన, 260 మొత్తము వచ్చును. అతఁ డీ చౌకమును చతురముతో గెలుపుచు కాలము పుచ్చుచుండెను

52	61	4	13	20	29	36	45
14	3	62	51	46	35	30	19
53	60	5	12	21	28	37	44
11	6	50	54	43	38	27	22
55	58	7	10	23	26	39	42
9	8	57	56	41	40	25	24
50	63	2	15	18	31	34	47
16	1	64	49	48	33	32	17

చమత్కార చతుష్కోణము

పదునొకండవ ప్రకరణము

దేశోపకారి

సుశీలుని వ్యాపారము సాగిన, నతని సుశీలము వన్నె కెక్కును. అట్లుసాగుటవలన నతనిమనస్సు కరఁగును, నమ్రత వహించును. సంతోషముగనుండును. కర్తృత్వమువలన వచ్చిన సామర్థ్యకు మేలు చేయుననుటసందేహము అసాధారణమైన ధర్మబుద్ధి, వివేకము కలిగియుండినగాని. కీర్తిశ్రేయస్సును పొందుట కష్టము. మానవశరీరము కనుక ధనము దీనికి మాంద్యము కలిగించును. అందుచేత ప్రజలకు వీఁ డుపకారియగుట కు వీలులేదు. ముందు వెనుక లాలోచించి, క్రమముగ వ్యాపారము సాగుటవలన లాభమును బొందువాఁడు, చాలకాల మనుభవించి, తుదకు స్వార్జితము నుసద్వినియోగము చేయును.

బెంజమిను దినదిన ప్రవర్ధమానముగ వృద్ధిపొందుచు వచ్చెను. పరగణాలో నితని 'గెజెటు' వార్తాపత్రిక పేరు కెక్కి, ముఖ్య పత్రిక యయ్యెను. 'పూయర్‌రిచ్చర్డ్స' పత్రిక ప్రచురింపఁబడి, జనులకు సంతోషము కలుగజేయుచుండెను. వీనివలన బెంజమినుకు లాభము వచ్చుచుండెను.

వ్యాపారము సాగినకొలఁది స్వగ్రామస్థులమన్ననల నతఁడు బొందుచు వచ్చెను. పురాతనపద్ధతి నవలంబించి పట్టణమును రాత్రివేళల కాపాడువారిసంఘమును సంస్కరించుట కితఁడు మొదట సమకట్టెను. "ఏపేట తలారు లాపేటను రాత్రివేళ గాపాడుచుండిరి. రాత్రిసంచారములోఁ దనకుఁ దోడుగ నుండుట కింటి యజమానుల కొందఱిని తలారి పిలుచుచుండెను. అట్టుల తోడుగఁ బోవుట కిష్టములేనివారు, తలారికి సంవత్సరమునకు సుమారయిదు రూప్యము లిచ్చుచుండిరి. ఈ ధనమును వేతనముగ నిచ్చి, వీడితరులను దనకు సహాయముగ రాత్రివేళలదీసికొని బోవుటమాని, యాధనమును తానె వాడుకొనుచుండెను. ఇందుచేత హానిపని బాగుగనుండెను. ఒకదిరాము సారాయిని తలారివలనఁ బుచ్చుకొని, యతనివెంట ననేకదుండగీండ్రుపోవుచున్నందున, వారితోఁ గలిసి తలారితోఁ బోవుటకుఁ గొందఱు గృహస్థు లిష్టపడ లేరు. వీరు గస్తీతిరుగుట మానివేసిరి. చాల రాత్రులు వీరు త్రాగ మైకమునఁబడియుండుట కలదని బెంజమిను వ్రాసెను.

'అగ్ని నివారణసైన్యము' నొక టితఁడుస్థాపించెను ఈ దండులోఁ జేరిన ప్రతివాఁడు తోలుసంచులు, బుట్టలు మొదలగువానిని సిద్ధముగ నుంచుకొనవలెను. ఎక్కడనైన, నిప్పు తగులుకొనిన, నా స్థలమునకు వీరందఱు తమవస్తువులతోఁ

బోయి, నిప్పునార్పుచుండిరి. నెలకొకపర్యాయము వీరు కలిసి కొనుట కలదు. అప్పుడు, కాలానుగుణముగ, దండు యొక్క పద్ధతులను మార్చుటయో, లేక నూతనపద్ధతులను జేయుటయో జరుగుచుండెను.

సం॥ 1743-వ మేయి నెలలో, "అమెరికా శాస్త్రపరిశోధన సంఘము"ను స్థాపించుట కితఁడు ప్రయత్నముచేసెను. ఈ సంఘముయొక్క ముఖ్యోద్దేశములను వ్రాసి, యతఁడు స్నేహితులకుఁ బంపెను. మొక్కలు, దుంపలు, వేళ్లు, వీని గుణములు, సుపయోగములు, వీనిని నలుగురికి తెలియజేయు విధము, ఖనులు, లోహములు, వర్తకవిశేషములు; నదులు, వీనియుపనదుల సంగమము, సరస్సులు, పర్వతములు; ఉపయోగమైన జంతువులను వృద్ధిజేయుట, తమదేశములో లేని జంతువులను బరదేశములనుండి తెప్పించి, వానిని పెంచువిధము; మొక్కలు నాటుట, తోఁటలు వేయువిధము, ఈ మొదలగు విశేషాంశములను జర్చించుటకు నీ సంఘమును సమకూర్పవలెనని బెంజమిను కోరెను. "తనకంటె గొప్పవాఁడు సమకూడువఱకు, యోచనాంశములను వ్రాసి పంపినటువంటి బెంజమిను, సంఘమునకు కార్యదర్శిగ నుండుటకు సమ్మతించెను" అని బెంజమిను వ్రాసెను. సంఘము రూపముబొంది కొన్ని సంవత్సరములవఱకు వర్ధిల్లెను. అయినను, దీనివలనఁ గలిగిన మేలు

శాశ్వతమైనదిగాని, యెన్నిక పొందినదిగాని కాలేదు. ఎందు చేతనన, దీనినివృద్ధిచేయుటకుఁ దగినపండితు లాకాలమున విశేషముగ లేరు.

సం॥ 1740-రము మొదలు సం॥ 1748-రము వఱకు, 'ఐరోపా' ఖండము సమరకల్లోలావృతమై యుండెను. 'న్యూ ఇంగ్లాండు' సంస్థానములలోని ప్రజలు తమ తీరములకు సమర భయము కలుగునని యెంచి, రక్షణ దుర్గములుగట్టి, సైన్యము జతపఱచి, యుద్ధనావలను సన్నద్ధముచేసి, సంరక్షణకు యుక్త మైన యితరసన్నాహములను జేసిరి. సం॥ 1744-రము వఱకు, వీరు భయపడుటకు గారణము కనపడలేదు. కాని, నాఁటిమొదలు సం॥ 1748-రములో జరిగిన "ఐక్సులాచపల్"సంధివఱకునూతన సీమలవారు సమరభయ కంపితగాత్రులైనను, "ఆత్మసంయమ శత్రుచ్ఛేదము"లకు తగిన సన్నాహమును వీరు చేయలేదు. బెంజమినుయొక్క ప్రేరణచే, గ్రామస్థులు స్వగ్రామమును రక్షిం చుటకుఁ బూనుకొనిరి.

సమరాద్యంత సంప్రాప్తదుఃఖములను బెంజమినువివరణాత్మ వ్రాసెను. "రణభేరీనాదము వినినతోడనే, నందఱు భీతమానసు లగుదురు. ఒకని కొకఁడు సహాయముచేయునను నమ్మకము లేదు గాన, ప్రతిమనుజుఁడు పరారియగును. తమయొద్దనున్న దానికంటె హెచ్చుధనము నిమ్మని శత్రువులు పీడించుదు రను

భయముచేత, భాగ్యవంతులు ముందుగ పరారు లగుదురు. పెండ్లాము, బిడ్డలు కలవాఁడు, వారిరోదనముఁజూచి వారిని దోడ్కొనిపోవును. ఎక్కడజూచినను రోదనమే..... కొందఱు వెచ్చగనూర్చుచు, మఱికొందఱు ముఖమున దప్పిదేర, పరుగిడుచుందురు భయావహామాహావము" అని బెంజమిను వ్రాసెను. "ఐక్సులాచపల్" సంధివలన వీరు నిర్భయు లయిరి.

బెంజమిను తలిదండ్రులు నేఁటివఱకు సజీవులయి యుండిరి. వయోవృద్ధులు గనుక, వృద్ధాప్యముచేత వారు బాధపడుచుండిరి. వారు శ్రమపడుటకు విచారించి, బెంజమిను వారికి నుత్తరములను వ్రాయుచుండెను. సం॥ 80-రములు జీవించి, సం॥ 1744-రమున నితనితండ్రి, జోషయా ఫ్రాంక్లినుఁ స్వర్గస్థుఁ డయ్యెను.

అనేక సంవత్సరములు విద్యుచ్ఛక్తి విషయమై బెంజమిను పాటుపడెను. పదార్థ విజ్ఞానశాస్త్రజ్ఞుఁ డని పేరొందెను. విద్యుత్సంబంధప్రయోగముల నితఁడు జేయుచుండెను. ఇటులారుసంవత్సరములు గడిచినవి. పిడుగులోని శక్తివిద్యుచ్ఛక్తి యని కనిపెట్టిన మహాశయుఁ డితఁడే.

పండ్రెండవప్రకరణము

మహోపకారములు - ఇతరవ్యాపారములు.

జ్ఞానాభివృద్ధికిఁ బాటుపడిన విధమున, తత్ప్రచారము నకుఁ దగిన సదుపాయములను బెంజమిను చేసెను. న్యూయార్కుపట్టణములోగాని పెన్సిలువానియాపరగణాలోగాని, యీఁడువచ్చిన బాలురు చదువుకొనుటకుఁ దగిన పాఠశాలలేక పోవుటవలన, పదమూఁడుసంవత్సరములు ప్రాయముగల తన కుమారుని విద్యాభ్యాసము నిలిచిపోయెను. పాఠశాల లేమిని బోఁగొట్టుటకై, జంటోసమాజము వారితోఁగూడి, బెంజమిను శ్రమపడి, 5000, కాసులు చందాను ప్రోగుచేసెను. వెంటనే, పాఠశాలస్థాపింపఁబడెను. గుంపులు గుంపులుగ, బాలురు పాఠశాలకుఁ బోవుచుండిరి. ఇదియే, సం॥ 1779-రమున, "పెన్సిలువానియా సర్వకళాశాల" యయ్యెను. నేఁటివఱకీకళాశాల వృద్ధిలోనున్నది.

"డాక్టరు థామస్సుబాండు" అను వాఁడూహించ, బెంజమిను సహాయముచేత నొకవైద్యశాల పెట్టఁబడెను. "నీ సహాయము లేనిది, యేపని జరుగదు. వైద్యశాలను స్థాపించుటకు

సొమ్ము నిమ్మని నే నెవరినడిగిన, వారు నీ సలహా నడిగితినో లేదో యని నన్ను నడుగుచుందురు. నేను నీ సలహా నడుగలేదని చెప్పిన, వారు వెనుకనుండి చందా నిచ్చెద మని చెప్పి వెళ్లుదురు" అని డాక్టరు ఫ్రాంకు బెంజమినుకు వ్రాసెను. క్రైస్తవదేశములలో బాగుగ జరపఁబడుచుండిన వైద్యశాలలలో నిది యొకటియై యున్నది.

బెంజమిను స్వదేశమునందలి ప్రజలకు విరోధియై, పరదేశమువారిచే మెప్పుఁబడసిన మనుజుఁడని జెప్పరాదు. అతనిని దెలిసినవారతనిని లెస్సగఁ బ్రేమించుచుండిరి. ప్రతికూలప్రవర్తనకాగ్రహపడనివారిని మర్యాదచేసి, వారితో నితఁడు మర్యాదగ మాటలాడుచుండెను. తల్లి, సోదరులు, మిత్రులు, చెల్లెం|డ్రు—వీరి కితను వ్రాసిన యుత్తరములు చదువుట కింపుగ నుండును. అతని యుచ్చదశలో, నతని తల్లి, వృద్ధాప్యముచేత నశ్రాంత స్త్రీములనిగి, క్రమముగ జీర్ణించుచుండెను. సం॥ 84-రములువయస్సు కలదైనను, తల్లికుమారునికిఁ బ్రత్యుత్తర మిచ్చుచుండెను. సం॥ 1752-రము మేయినెలలో నామె స్వప్నము లేని నిదుర జెందెను.

తల్లి మరణానంతరమున, నితఁడు తన చెల్లెలు జేనుకు వ్రాసిన యుత్తరములు దయారసపూర్ణములై యున్నవి. తన చెల్లెలికి గూఁతురు పుట్టినదని విని, "నా మేనకోడలిని ముద్దిడినాను. అది

నోటిలో బెట్టుకొని కొఱుకుట కొక కాసుపంపితిని దానిని బుచ్చుకొనుము. ముందుకు నీ కూతురు రీకాసుతో బొక్కలను కొని కొఱుకుటకు పిలుగు"నని చెల్లెలికి బెంజమిను వ్రాసెను. ఆమె పిల్ల చనిపోయినపుడు, "మనము బ్రతికిన కొలంది, మనకిట్టి విపత్తులు సంప్రాప్తమగును. దైవానుగ్రహమువలన నిట్టివి సంప్రాప్తమగునని, దైవవిధికి మనము బద్ధులమని తెలిసినను, మనవలె నిదివఱకెందఱిట్టి కష్టము ననుభవించిరో, ముందు నకెందఱనుభవించెదరో అను జ్ఞానము లేక, మనఃకష్టము భరించుటకు శక్యము కాదని తలంచెదము. ఉపశమనపుమాటలెన్ని చెప్పినను కార్యము లేదు. రక్తస్పర్శగనుక, దుఃఖము కొంతకాలమువఱకు వ్యాపించి, క్రమముగ చల్లారును. ఇది నా స్వానుభవమువలన జెప్పినమాట. కష్టములో నీవు దైవకటాక్షములను మఱచిపో నందుకు నేనెంతయు సంతసించుచున్నాను. దైవకృపచేత, నీకు మిగిలిన పిల్లలు సజీవులుగనుందురుగాక" అని బెంజమిను వ్రాసెను.

ఎన్ని పనులున్న నతఁడు శాస్త్రాభిలాషను బోఁగొట్టుకొనలేదు. ఏకముగ విద్యుచ్ఛక్తి విషయములోనే నీతఁడు పాటుపడుచుండలేదు. ఇతని ప్రోత్సాహమున, వాయువ్యమూలగ నాశియాఖండమునకుఁబోవు మార్గమును గని పెట్టుటకు, ఫిలడల్ఫియాలో వర్తకులందఱు సమావేశమై, యుత్తరధ్రువమున

కొక యోడను బంపుటకు సన్నాహముఁ జేసిరి. ఇతఁ డాహూయము చేసినందున, స్వీడనుదేశపు వృక్షశాస్త్రజ్ఞుఁడు 'కాము' అనువాఁ డమెరికాకు వచ్చెను. బెంజమిను ఆలోచనలను మన్నించువారి నందఱిని, పండితుని దర్శనమున కతఁడు తీసికొని వెళ్లెను. ఊపిరితిత్తులనుండి వెలువడు వాయు వపరిశుద్ధమైన దని కనిపెట్టినవాఁడు బెంజమిను, గృహములలోఁ గాలి వ్యాపకము బాగుగ నుండవలయు నని దృఢముగ సిద్ధాంతముఁ జేసినవాఁ డితఁడే.

ఇతనీ మతవిషయాభిప్రాయములు మార లేదు. మనుజులకు మతము ముఖ్యమైన దను దృఢనమ్మిక మితనికిఁ గలదు. పిచ్చిభ్రమలను ఖండించుటకు బదులు, సత్యమును బ్రకటనముఁ జేసి, వాని నంతరింపఁ జేసిన, మతము పరిశుభ్రముగ నుండునని, ఇతని యభిప్రాయము. క్రీస్తుమతము యొక్క సత్యాధిక్యమును విశేషముగ గుర్తెఱిఁగినవా రితనికంటె మరియెవరును లేరు. గృహములు, వృక్షములు, ప్రదేశములు మొదలగున యచేతనములు పవిత్రము లయినవి యని, యేభయముకలదో, యది మాత్ర మితనికి లేదు. "ఇతరులనిమిత్తము నేను పాటుపడినపుడు, వారిని నే ననుగ్రహించితి నని తలంచక, విధాయక మైనపని జేసితి నని తలంచెదను. నాయాత్రలలో నేమి, నేను స్థిరముగ నుండినపుడేమి, జనులు నన్నుదయతోఁ జూచుచుండిరి. తగిన

ప్రత్యుపకారము వారికి నేనెన్నటికిని జేయలేను. స్వల్పకార్యములవలన దైవము సంతసించి, నాకనంతముగ కటాక్షములను జూపెను. పరమేశ్వరుని కటాక్షములను బొందినందుకు, నా కృతజ్ఞతను జూపుటకు, ఆయనకు పిల్లలు, నాకు సోదరు లగు వారి నిమిత్తము నేను పాటుపడుదును. వందనములును, మన్ననలును చేయుటచేత, మన కొండొరులకుగల బాధ్యతలు తగ్గవు, మనకు దైవమునకుఁ గలబాధ్యత లంతకన్న తగ్గవు. నేనూహించిన సత్కార్యములవలన, నాకును స్వర్గమునకు నెంతదూరమో మీరు చూడుఁడు! శాశ్వతమై, యనంతమైన సుఖస్థితియె స్వర్గము. అట్టిపదవిని బొందుటకు నే నర్హుఁడను. ప్రపంచములో నామకార్థ మొకసత్కార్యమును జేసి, స్వర్గమును బొందవలయు నని కోరిన వానికన్న, దాహశాంతి కొకనికి నీరునిచ్చి, కోటల నియ్యమని దైవమును కోరినవాఁడు నయమని తోఁచును. పరమేశ్వరుని కృపచేత, మన మసంపూర్ణమైన మిశ్రమసుఖముల నీ ప్రపంచములో ననుభవించుచుముగాని, మన కర్తృతకలిగికాదు; దైవకృపవలన కలిగిన స్వర్గ సుఖమెట్టిదిగ నుండును! దానిని పొందుటకర్హుఁడ నని గర్వము, నిరీక్షించుటకు బుద్ధిహీనత, కోరుటకు కోరికయు నాకులేదు. నన్ను పుట్టించి పరిపాలించు ప్రభువును నేను శరణుఁజొచ్చెదను. పుత్రవాత్సల్యముతోఁ గాపాడు ప్రభువు నన్ను దుఃఖసముద్రములో

ముంచఁడు. నేనొక్కొక్కప్పుడు పొందుకష్టములు నామేలున కతఁడు పంపును" అని మతమునుగురించి తనయభిప్రాయమును దెలిపి యున్నాఁడు.

పుస్తకములను చదువుటకును, మననముచేయుటకును, స్నేహితులతో సంభాషించుటకును బెంజమినుకు కాలము దొరక లేదు. ఇతఁడుసర్కారుపనిలో ప్రవేశించినఁజూడవలయు నని కోరినవారికోరిక నిడేర్చుటకుఁ దగిన కాలము సమకూరెను. పెన్సిలువానియా పరగణాను రక్షించుటకు చేసిన సన్నాహము వలన, ప్రజలు,స్వగ్రామస్థులుసంతోషించుటయే కాక, రాజ్యాంగముల వారు కూడ సంతసించిరి. "నేను రిత్తగనుండి నని యెంచి, ప్రజలు తమపనులను నెరవేర్చుకొనుటకు నన్ను పట్టిరి; పట్టణపుపెద్దలు కూడ నన్ను బనిలోనికిలాగిరి" అని యితఁడు వ్రాసెను.

సం॥ 1753-రమున, 'అమెరికా పోస్టుమేస్టరు జనరలు" వృత్తికొంది నందున, బెంజమిను, విల్లియంహంటరు, వీరిరువురి నాపనిలో సర్కారువారు నియోగించిరి. ఎన్నడు నమెరికాలోని తపాలాఫీసులవలన డబ్బువచ్చుటలేదు. వీరు వానిని సంస్కరించి, లాభము వచ్చునటులఁ జేసిన, వీరికి మూఁడువందల కాసులు చొప్పున వేతన మిచ్చుటకు వారునిర్ణయించిరి. అంది టికంటె, దేశసమాచారములు తనకు బాగుగ దెలిసినందున

వానిని సంస్కరించుటకు బెంజమిను సమకట్టెను. సం॥ 1753-రము గ్రీష్మఋతువులో, దేశములోని తపాలాఫీసులను బరీక్షించుటకు బయలు దేరెను; నాలుగు సంవత్సరముల వఱకతఁడు కష్టపడెను. జనుల కుపయుక్త మగు గొన్ని సంస్కారములను బెంజమిను చేసెను. సం॥ 1753-ర వసంత మగునప్పటికి, రాజు, గవర్నరు, పట్టణపుపెద్దలు, వీరిచే బనులలో బెంజమిను నియోగింపఁ బడెను. విద్యుచ్ఛక్తి పరిశోధకుఁడని పేరు వచ్చెను. అమెరికాలో నితని పేరు తెలియని వారు లేరు.

నిరాటంకముగ నెనుబదిసంవత్సరము లభివృద్ధినిఁ జెందిన పెన్సిలువానియా పరగణాకు దుర్దినములు సంఘటిల్లెను. ఈ దినములలో నితనిని సేనా నాయకునిగ నియోగించిరి. ఇతని సేనాధిపత్యములో సైన్యములు బాగుగ నడుపింపఁబడెను. ఈ యాధిపత్యము ననుసరించి, సంధిచేయుట కితఁడింగ్లాండు దేశము వెళ్లెను. అక్కడ మూఁడు సంవత్సరము లుండి, తన సందేశము నతఁడు నిర్వర్తించుకొనెను కార్యనిర్వాహము కేవల మితఁడు గోరిన ప్రకారము జరుగపోయినను, నష్టము మాత్ర మితనికి కలుగలేదు.

ఇంగ్లాండులోనున్న సమయమున బెంజమి నక్కడి పండితుల సహవాసము చేసెను. 'ఆక్సుఫర్డు' సకల కళాశాలాధ్యక్షులు బిరుదులు కొన్నితని కిచ్చిరి. ఇతఁడు 'డాక్టరు' అను బిరు

దును గూడపొందెను. ఈ గౌరవములను బొందిన తరువాత, నమెరికాదేశమునకు వచ్చెను.

సం॥ 15-రముల వఱకు కష్టపడి, సం॥57-రములు వయస్సున శేషించిన జీవితకాలమును సుఖముగ గడుపుటకు డాక్టరు బెంజమిను తలంచెను. సం॥ 1748-రములో, పనులను మాని శాస్త్రపరిశోధనఁ జేయవలె నని యితఁడు కోరెను. గృహ మిరుకటముగను, విరివిగను కట్టి, స్నేహితులతో ముచ్చటించుచు, తన పశ్చిమవయస్సు నంతయు జేయుట కితఁ డుద్దేశించెను. ఈ కోరిక స్వప్నావస్థయయ్యెను సంఘటిల్లిన వ్యవహారములలోఁ బట్టుపడి, వాని ప్రవాహములోఁ గొట్టుకొని పోయినందున, కోరిన కోరికను పొందుట కితని కవకాశము లేకపోయెను. యుద్ధము సన్నద్ధమైనందున, నితఁడు గ్రంథపఠనము మానివేసెను. సం॥ 17ఁ3-రము మొదలు సం॥ 1770-రము వఱకు ఆంగ్లేయులకును ఫ్రెంచి వారికిని యుద్ధము జరుగుచుండెను. సం॥ 1764-రమునఁ వ్యవహార రీతినిపట్టి, బెంజమి నింగ్లాండు వెళ్లెను. అక్కడ లండను పట్టణములో నతఁడు కాపుర ముండెను. కొంత కాలము రాజకీయవ్యవహారములను జూచి, తదనంతరము వానిని వదిలి,రిత్తగ నతఁడుకాలయాపనముఁ జేసెను. సం॥ 1770-రమున నితఁడు లండనులో నుండెను. ఇతని మనుమఁడు "విల్లియం టెంపిలు ఫ్రాంక్లిను" -అను వాఁ డితని యొద్దనుండి, కోరిన

సహాయమును సాంత్వనమును తాతగారి కిచ్చుచుండెను. ఇతని భార్య ఫిలడల్ఫియాలోనుండి పోయెను. ఆమె భర్త రాక మనమున నిరీక్షించుచు, స్వగృహమున జరిగిన వృత్తాంతముల నతనికిఁ దెలియఁజేయుచుండెను. ఇంతకాలమున కితని కూఁతురును వివాహమాడుటకు, ఫిలడల్ఫియాలోనివర్తకుఁడు, 'రిచ్చర్డుబేచి' అనువాఁడు నిశ్చయించి, గృహిణి బెంజమినుతో నీ సంగతిని జెప్పెను భర్తకీ సంగతి నామె తెలియఁజేసెను. కొంతకాలమునకు వారిరువురు వివాహమాడిరి.

బెంజమిను పదిసంవత్సరము లింగ్లాండులో నుండెను. తన స్వదేశాభిమానము, లోకోపకారబుద్ధిని పనులలోఁ జూపించుట కితఁడు కష్టపడుచుండెను. ఒక సమయమున వైద్యశాలను జూచిన, ఫిలడల్ఫియాలోని వైద్యశాల యితనికి జ్ఞప్తికి వచ్చుచుండెను. పట్టుపురుగులను బెంచువిధము, వానినుంచి పట్టును తీయువిధమును గుఱించి తగిన సమాచారమును సంగ్రహించి, పెన్సిలువానియాలోని తన స్నేహితుల కితఁడు పంపుచుండెను. పట్టుపురుగులను బెంచుటకు పెన్సిలు వానియాలోఁ గొందఱు బయలుదేరిరి. ఇంగ్లాండు రాణీగారికి స్వదేశము నుండివచ్చిన పట్టును బహుమానముగ నితఁ డిచ్చెను.

సం॥ 1771-వ ములో కప్తాను 'కుక్కు' భూగోళ యాత్రను సముద్రముమీఁద చేసి, తిరిగి వచ్చెను. ఇతఁడు, 'యార్కు-షి

యరు'లో నొక సేద్యకాని కుమారుఁడు. 'పసిఫిక్కు' మహా సముద్రముమీఁద యాత్రచేసి, దానిలోని వింతల నితఁడు చెప్పెను. 'న్యూజీలాంఁడు' దీవిని మొదట నితఁడు జూచెను. ఈ కాలములో నితని సంగతుల నందఱు ముచ్చటించుచుండిరి. పసిఫిక్కు దీవులలోనున్న వారు ధైర్యశాలు లని, ధాన్యము, పశువులు, కోళ్లులేని వారని యైరోపా వాసులకుఁ దెలిసెను. ఈ వస్తువులను వారికి పంపుటకుఁ బ్రయత్నముచేసి, చందాలు వసూలుచేసిరి. బెంజమిను తనకు తోఁచిన చందా నిచ్చెను. కొన్ని కారణములచేత నీపని సాగలేదు.

ఇతఁడు ప్రయోగము లోనికి దీసికొని రాని స్వల్పవిషయ మేదియు లేదు. ఒకనాఁ డితని భోజనకాలమున, 'వర్జీనియా' దేశమునుండి తేఁబడిన 'మదీరా' మద్యమును సీసాలోనుండి పాత్రలోనికిఁ బోయునపుడు, చచ్చిన మూఁడీఁగలు పడినవి. "చచ్చిన యీఁగలమీఁద సూర్యకిరణములు ప్రసరింపఁజేసినందున, నవి పునర్జీవమును బొందు నని విని, నేను వీనిని యెండలోఁ బెట్టితిని. మూఁడు గంటలలోపున, వీనిలో రెండు చైతన్యమును బొంది, కాళ్లు కదిల్చి, కండ్లనులుపుకొని, రెక్కలను విదిలించి, తామింగ్లాండు దేశమునకు వచ్చిన సంగతిని తెలియక, యెగిరి పోయెను. మిగిలినదానిని, సాయంకాలము వఱకెండలో నుంచి తినిగాని దానికి జీవమురాలే"దని బెంజమిను వ్రాయుచు,

"నీటిలో మునిఁగి, చచ్చిన వారిని బ్రతికించుటకు వారి కళేబరములను తైలద్రోణిలో నుంచు విధమును గనిపెట్టిన బాగుగ నుండునని నేను తలంచెద"నని ముగించెను. ఇతఁడీ కాలములోనే "స్కాట్లండు, ఐర్లండు, ఫ్రాన్సు" దేశములను జూచుటకు వెళ్లెను.

ఇంత కాలమునకు స్వదేశమునకుఁ బోవలెనని బెంజమిను సమకట్టెను. పదిసంవత్సరము లయ్యె, దారాపుత్రాదుల విడనాడి పరదేశమం దితఁడుండెను. ఇతఁడు ప్రయాణసన్నాహముఁ జేయుచుండెను. కొంతకాలము గృహిణి బెంజమిను స్వస్థతలేక బాధపడుచుండెను. కాని, యామె కపాయము గలుగునని స్నేహితులెవ రనుకొనలేదు. ఇంతలో నామెకు పక్షవాతమువచ్చి, నాలుగయిదు రోజులు శ్రమపడి, యామె పంచత్వమును బొందెను. ఈ సమాచారము బెంజమినుకు దెలిసెను. నలుబదినాలుగు సంవత్సరములు వీరు గృహస్థాశ్రమములోనుండి, నిష్కళంకముగ దాంపత్యసుఖము ననుభవించిరి. ఇతఁడు గృహమును విడిచి, పరదేశములోనుండిన కాలమున, భార్యాభర్త లన్యోన్యముగ వ్రాసికొనిన యుత్తర ప్రత్యుత్తరములు చదివిన, వారి యనురాగము వెల్లడి యగును. సమయము వచ్చినపు డెల్ల, నామె సుఖజీవనమునకు తగినవస్తువుల నితఁడు పంపుచుండెను.

ఆమె యుక్తాయుక్త విచక్షణ గలదని తెలిసి, గృహకృత్యము లామె చేతిమీఁద జరుగుట కతఁ డొప్పుకొనెను.

సం॥ 1775-రము మార్చి తే 21 దిని బెంజమి నింగ్లాండు నుండి బయలుదేరి, మేయినెల తే 5 దిని ఫిలడల్ఫియాలో వచ్చి చేరెను.

స్వస్తి.

కొంతకాలము వఱ కితఁడు రాజకీయ వ్యవహారములలో మెలఁగుచుండెను. గృహకృత్యములలో దైన్యము లేక జీవించు చుండెను; సంబంధ భాంధవ్యములలో నెట్టి కలతలు లేక యుండెను. కొన్ని సంవత్సరములకుముందు కట్టుట కారంభము చేసిన గృహనిర్మాణము ముగిసినందున, దానిలో నితఁడు ప్రవేశించెను. దానిలో నొకగదిలో పుస్తకభాండాగార ముంచఁబడెను. "నా పిల్లలు, కూఁతురు, మనుమలాఱుగురు వీరితో కలిసి కాలమును నేను గడుపుచున్నాను. నా పెద్దమనుమఁడు కళాశాలలోఁ జదువు కొనుచున్నాఁడు. కడమవారు మంచిస్వభావముకలవారు వీరు పెద్దవారై, ప్రపంచములోఁ దిగిన తరువాత, నే నడవడిక లవారగు దురో, నేను వానిని జూచుటకు జీవించను; వానిని ముందుకు జూచి చెప్పలేను. కనుక, నీకాలమును వారితో నెమ్మదిగ, నడు

పుదును. ముందుసంగతి దైవమెఱుఁగు"నని బెంజమిన్ వ్రాసెను. తనను జూచుటకువచ్చిన వారి కతఁడు దర్శనమిచ్చుచుండెను. ప్రియస్నేహితుల కుత్తరములు వ్రాయుటకలదు. సం॥ 1788-వ సంవత్సరము అక్టోబరు నెలలో నితఁడు పనులన్నియు మానివేసెను.

వృద్ధాప్యముచేత నితనిశరీరమునకుఁ దఱుచుగ బాధ కలుగుచుండెను. బాధలేనిసమయమున, నతఁడు త్తరములు వ్రాయుటయో, లేక స్నేహితులతో ముచ్చటించుటయో, లేక మనుమలతో నాడుటయో, జరపుచుండెను. ఎన్నఁడును వ్యర్థముగ నితఁడు కాలయాపన చేయలేదు.

సం॥ 1790-రము ఏప్రిలు నెల వఱకితఁ డేవ్యాధియులేక యుండెను. అప్పుడు గుండెలలో నొప్పి, యుష్ణము బెంజమినుకు వచ్చెను. డాక్టరు 'జానుజోన్సు,' అను వైద్యుఁ డితనికి మందు నిచ్చుచుండెను.

"మరణమునకు పదియారు రోజులు ముందుగ బెంజమినుకు నుష్ణమువచ్చెను. తరువాత మూఁడునాలుగు రోజులకు, గుండెల కెడమప్రక్కను నొప్పిగనున్న దని అతఁడు చెప్పెను. ఆనొప్పి యధికమై, దగ్గుపుట్టి, యతనికి శ్వాసారంభమయ్యెను. అతఁడు బాధచేత మూలుగుచు, విశేషము బాధ తనకు లేదని చెప్పు

చుండెను. మొదటనవామధేయుఁడుగనుండి,తుదకు పేరు ప్రతిష్ఠ లను బొందినందు కతఁడు పరమేశ్వరుని కొనియాడి, ప్రపంచము నందు విరక్తిని బొందించుటకై తనకు బాధలుగలిగెనని చెప్పెను. మరి యయిదు రోజులకు మృతినొందు నను సమయమున, శ్వాసతగ్గెను. ఉష్ణముజారెను. అందుచేత నందఱితఁడు జీవించు నని తలంచిరి. ఈలోపున నూపిరి తిత్తులలో కురుపు పుట్టి, బ్రద్ద లయి నందున, నుచ్ఛ్వాసనిశ్వాసములణఁగి, మాంద్యము ప్రవేశించి, క్రమముగ సం॥ 1790-రము ఏప్రిల్ తే 17 ది రాత్రి, పదునొకండు గంటలకు, డాక్టరు బెంజమిను ఫ్రాంక్లిను పరమ పదమును బొందె"నని డాక్టరు జోన్సువ్రాసెను.

ఏప్రిల్ తే 21 దిని, మృతకళేబరమును సమాధి స్థల మునకు దీసికొనివెళ్లినపుడు, 20,000 వేల ప్రజవెనుక నడిచిరి. క్రైస్త్వాలయములలోని గంటలను మెల్లఁగ వాయించిరి. ఓడల మీఁది జండాలు సగము దించివేయఁబడెను. అతని శరీరమును భూస్థాపనచేయు కాలమున, శతఘ్నులు ఘోషించెను. భార్యా భర్తల శరీరము లొకదాని ప్రక్కనొకటి సమాధిచేయఁబడెను. వీరి గోరీల మీఁదనున్న రాతిపలకలమీఁద, వీరి జననమరణ ముల సంవత్సరములు తప్ప మరియేమియు వ్రాయఁబడియుండ లేదు.

బెంజమిను శరీర దార్ఢ్యముకలవాఁడు. ఇతఁడు పెద్దకాలమునకు స్థూలదేహియయ్యెను. అయిదడుగుల తొమ్మిదంగుళము లున్నతముకలవాఁడు. పిల్లికండ్లు, తెల్లని శరీరము కలవాఁడు. నెమ్మదిగ మాటలాడువాఁడు. అతని కనవసర మగు పనులలోనతఁడు జోక్యము కలుగఁజేసికొనలేదు. అందఱితోను గలిసిమెలిసి తిరుగుచు, కలుపుగోలుతనముగ నుండెను. తన ప్రియస్నేహితులతో మనస్సు నిచ్చి మాటలాడుచుండును. పరులతో నంతగ మాటలాడువాఁడుకాదు. జ్ఞానము, లోకజ్ఞానము కలవాఁడు.

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవవా।
తత్తదేవావగచ్ఛత్వం మమ తేజోంశసంభవమ్॥

Vedam & Co., Printers, 13, Oil Monger Street, Madras.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల.

నియమములు

1. దేశాభివృద్ధికి ఆవశ్యకములైన గ్రంథములు ప్రచురించి భాషాభివృద్ధి చేయుటయే యీగ్రంథమాల యొక్క యుద్దేశ్యము. ఇందుసంవత్సరమునకు రమారమి 1600పుటలుగల స్వతంత్రమైన గ్రంథములు ప్రచురింపఁబడును.

2 కొందఱు తలఁచునట్లు ఇది మాసపత్రిక కాదు. ఇందు దేశదేశముల చరిత్రములును, పదార్థవిజ్ఞాన, రసాయన, జీవ, వృక్ష, మొదలగు ప్రకృతిశాస్త్రములును, దేశోపకారులగు కొందఱు మహనీయుల చరిత్రములును, ఇంగ్లీషు నందలి ఉద్గ్రంథముల భాషాంతరీకరణములును మాత్రము ప్రచురింపఁబడును. చరిత్రాను సారములగు కల్పితకథలు (Historical Novels) గూడ ప్రచురింపఁబడును.

3. ఈ గ్రంథమాలలో ఇదివరకు అచ్చువేయఁబడిన గ్రంథముల నన్నిటిని కొనుచు నికముందు ప్రచురింపఁబడు గ్రంథముల నన్నిటినిగొనుటకు నొప్పుకొనువారు శాశ్వతపు చందాదారులు.

4. శాశ్వతపు చందాదారులకు ఈగ్రంథమాలలోని గ్రంథములన్నియు అర్ధ వెలల కియ్యబడును. సంవత్సరము ఒక్కంటికి 1600 పుటలకంటె నెక్కువ పుటలుగల గ్రంథములు మేము ప్రచురించము. చందాదారులకు సంవత్సరమునకు రూ. 4-0-0 కంటె నెక్కుడు కర్చుకానేరదు.

5. శాశ్వతపు చందాదారులు సంవత్సరపు చందా మొదట నీయనక్కరలేదు. ఒక్కొకపుస్తకము అచ్చుపడగానే అది వాల్యూపేయబిల్ ద్వారా పంపబడును. పోస్టేజి చందాదారులే భరింపవలయును.

6. వెనుకటి పుస్తకముల నన్నిటినిఁ గొను చందాదారులు ప్రవేశరుసు మియ్యనక్కరలేదు. వెనుకటి పుస్తకముల నన్నిటిని ఒక్కసారి కొనలేనివారు రు 3-0-0ల వెలగలపుస్తకములు మొట్టమొదట కొనినజాలును. మిగత పుస్తకములు తరువాత తెప్పించుకొనవచ్చును.

7. వెనుకటి పుస్తకములు అక్కరలేనివారు ప్రవేశరుసుముక్రింద రు 1-0-0 చెల్లించవలెను.

8. చందాదారులు మా ప్రచురములలోని గ్రంథములను చందాదారుల వెలకు ఒకటికన్న నెక్కువ పొందలేరు.

9. గ్రంథమాలలోని గ్రంథములన్నియు నునుపైన దళసరికాగితములమీఁద ముద్రింపఁబడు. అనేక చక్కనిపటములతో నొప్పుచుండును. క్యాలికో బైండు చేయఁబడు. సరసమైన వచన శైలినికలిగియుండును. ఇట్లు సర్వాంగసుందరములై చౌక వెలకు దొరకుగ్రంథములు తెలుగుఁభాషలో నరుదు.

కే. వి. లక్ష్మణరావు. ఎం. ఏ.

సంపాదకుఁడు.

ఆ. లక్ష్మీపతి, బి. ఏ., ఎం, బి., సి. ఎం.

మేనేజరు.

మౌంటురోడ్డు, మద్రాసు.

ప్రకటితమైన గ్రంథములు.

1.	అబ్రహాము లింకను (జీవితచరిత్ర)	0	12
2.	హిందూమహాయుగము (దేశచరిత్రము)	1	0
3.	జీవశాస్త్రము* (శాస్త్రగ్రంథము)	1	8
4.	రాణీసంయుక్త* (నవల)	0	12
5.	మహమ్మదీయ మహాయుగము (దేశచరిత్రము)	1	12
6.	పదార్థ విజ్ఞానశాస్త్రము* (శాస్త్రగ్రంథము)	1	8
7.	రసాయనశాస్త్రము (శాస్త్రగ్రంథము)	1	4
8.	ఆంధ్రులచరిత్రము 1 భా.* (దేశచరిత్రము)	1	4
9.	విమలాదేవి (నవల)	1	2
10.	కలరా (శాస్త్రగ్రంథము)	0	6
11.	జంతుశాస్త్రము † (శాస్త్రగ్రంథము)	0	9
12.	వృక్షశాస్త్రము † (గ్రంథశాస్త్ర)	0	7
13.	శారీరశాస్త్రము † (శాస్త్రగ్రంథము)	0	11
14.	భౌతికశాస్త్రప్రథమపారములు† (శాస్త్రగ్రంథము)	0	10
15.	స్వీయచరిత్రము 1. భా* (జీవిచరిత్ర)	1	8
16.	భౌతికశాస్త్రము * (శాస్త్రగ్రంథము)	1	8
17.	ఢిల్లీదర్బారు (దేశచరిత్ర)	1	8
18.	ఆంధ్రులచరిత్రము 2. భా దేశచరిత్ర	1	8
19.	చంద్రగుప్తచక్రవర్తి (జీవితచరిత్ర)	0	12
20.	చలిజ్వరము (శాస్త్రగ్రంథము)	0	7

21.	అర్థశాస్త్రము 1 సం (శాస్త్రగ్రంథము)	1	8
22.	మహాపురుషుల జీవితచరిత్రలు (జీవితచరిత్రము)	1	4
23.	వ్యవసాయశాస్త్రము 1 భా. (శాస్త్రగ్రంథము)	1	4
24.	డిటో (శాస్త్రగ్రంథము) 2-వ భాగము	1	8
25.	రాయచూరుయుద్ధము (నవల)	1	4
26.	అర్థశాస్త్రము 2 సం (శాస్త్రగ్రంథము)	1	4
27.	విజయనగరసామ్రాజ్యము (నవల)	1	4
28.	పాతాళభైరవి (నవల)	1	4
29.	స్వీయచరిత్ర 2-వభా (జీవితచరిత్ర)	1	10
30.	వృక్షశాస్త్రము (మ్యాన్యుయల్)	2	0

*పుస్తకములు ప్రస్తుతము నిలువలో లేవు.

† పుస్తకము నిండువెలకే దొరకును.

చందాదారులుగా చేరగోరువారు

డాక్టరు ఆచంట లక్ష్మీపతి గారు

బి. ఏ., ఎం. బి. సి. ఎం.

మేనేజరు విజ్ఞానచంద్రికామండలి.

మౌంటురోడ్డు, మదరాసు.

అని వ్రాసికొనవలెను.

శ్రీరామానుజాచార్య చరిత్రము	0	2
రామకృష్ణపరమహంస ,,	0	2
బాలగంగాదరతిలకు	0	2
దాదాబాయినౌరోజీ చరిత్రము	0	1
ఆనిబిసెంటు ,,	0	1
స్వామివివేకానంద ,,	0	1
కృష్ణదేవరాయ ,,	0	2
స్వామిరామతీర్థ ,,	0	1
శాలివాహన ,,	0	2
శ్రీబుద్ధిని ,,	0	8
లార్డుక్లైవు జీవితము	0	6
సప్తమఎడ్వర్డు ,,	0	8
పంచమజార్జి చక్రవర్తి ,,	0	1
లార్డుహార్డింజి ప్రభువు ,,	0	12
అలగ్జాండరు ప్రభువు ,,	0	1
డాక్టరులివింగ్‌స్టనుగారి చరిత్రము	0	1
విల్లియం. కేరి.	0	1
జార్జిస్టేవిన్సన్. రైలుమార్గముకనిపెట్టినమహాపురుషుడు	0	1
పీటరుదిగ్రేటు రష్యాచక్రవర్తిచరిత్రము	0	1
శ్రీరామానుజాచార్య కే. వి. లక్ష్మణరావుపంతులుగారు	1	0

విజ్ఞానచంద్రికా బుక్కుడిపో

మౌంటురోడ్డు, మదరాసు

విజ్ఞానచంద్రికాబుక్కుడిపో,
మౌంటురోడు, మదరాసు.

అయ్యా,

తమకు తెలుఁగు భాషలో నే గ్రంథము కావలసినను మేము సప్లై చేయఁగలము. మావద్ద అనేక మహాపురుషుల యొక్కయు స్త్రీరత్నముల యొక్కయు చరిత్రములును, శాస్త్రములు, నవలలు, నాటకములు, పురాణములు, నిఘంటువులు, శతకములు, ప్రబంధములు, పద్యములు, గద్యములు, వేదాంత గ్రంథములు సంస్కృత గ్రంథములు, పాఠశాలలకు కావలసిన అన్ని పుస్తకములు, టెక్స్టు బుక్కులు ఇవియవియనేల ఆంధ్రగ్రంథ ప్రపంచమునంతయు అమ్మకమునకు సాధ్యమైనవాని సమకూర్చియున్నాము. దయచేసి మా క్యాటలాగు తెప్పించి చూడుఁడు. అందులో లేని గ్రంథములు కావలసినవారు తద్గ్రంథకర్త పేరు, వెల, ప్రచారకులు మొదలగు వివరములతో మా. వ్రాసిన వానిని తప్పక సంపాదించి సప్లై చేయఁగలము.

సిద్ధమైనది ! ! రెండవభాగము సిద్ధమైనది !!

అబలా సచ్చరిత్ర రత్న మాల

(గ్రంథకర్త్రి)

బండారు - అచ్చమాంబగారు.

గ్రంథమునందు కాశ్మీరము. పంజాబు రాజపుతానా, గుజరాతు, బంగాళము. మహారాష్ట్రదేశము. ఆంధ్రదేశము మొదలగు హిందూదేశాంతర్గతములగు సకలదేశముల చరిత్రములను శోధించి వ్రాయబడినవి.

క్యాలికోబైండు వెల ౧ ౪-౦ | మొదటిభాగము వెల ౧-౦-౦